జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం 11 నవంబర్ 2026 | సంపుటి: 19 | సంచిక: 255 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

వరాభవ నామ సంవత్సరం , కార్తీక మాసము , తిథి: విదియ - 15:54:55 వరకు నక్షత్రంఅనూరాధ - 11:38:29 వరకు కరణంకౌలవ - 15:54:55 వరకు, తైతిల - 29:00:17 వరకు పక్షంశుక్ల యోగంఅతిగణ్డ - 27:39:50 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com

ఏఐ ఇంజనీరింగ్‌పై 3 నెలల కొత్త కోర్సు

ఐఐటీ హైదరాబాద్ సరికొత్త ప్రోగ్రామ్

హైదరాబాద్, నవంబర్ 10(ప్రజాజ్యోతి): ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో నైపుణ్యాలు పెంచుకోవాలనుకునే వర్కింగ్ ప్రొఫెషనల్స్ కోసం ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)

మిగతా 2లో..

వైస్ చాన్సలర్ మీద చర్యలు తీసుకోవాలి

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు డిమాండ్

హైదరాబాద్, నవంబర్ 10(ప్రజాజ్యోతి): రాజేంద్రనగర్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో మహిళా ప్రొఫెసర్లను వేధించిన కీచక వైస్ ఛాన్సలర్ అల్దాస్ జానయ్యపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే

మిగతా 2లో..

సోనియా గాంధీ ప్రధానమంత్రి పదవిని ఎందుకు చేపట్టలేదు?

పదవిని తిరస్కరించడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటి?

మోదీతో సిద్ధాంత పరంగానే పోరాటం

ఇందిరా గాంధీ కోపం చూసి భయపడ్డా..

బిలాంగింగ్ పుస్తకంలో సోనియా సంచలన విషయాలు వెల్లడి



న్యూఢిల్లీ, నవంబర్ 10(ప్రజాజ్యోతి): 2004లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించినప్పటికీ, సోనియా గాంధీ ప్రధానమంత్రి పదవిని ఎందుకు చేపట్టలేదు? అప్పట్లో దేశవ్యాప్తంగా చర్చకు దారితీసిన ఈ ప్రశ్నకు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ ఇప్పుడు తన ఆత్మకథ ద్వారా సమాధానమిచ్చారు. తన కొత్త పుస్తకం 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్'లో ప్రధానమంత్రి పదవిని తిరస్కరించడం వెనుక ఉన్న వ్యక్తిగత, రాజకీయ కారణాలను వెల్లడించారు. నవంబర్ 10న విడుదల అయిన ఈ పుస్తకంలోని కొన్ని అంశాలు ఇప్పటికే రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీశాయి. 2004 లోక్‌సభ ఎన్నికలకు ముందు తన పిల్లలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాతో ఈ విషయంపై చర్చించినట్లు సోనియా వెల్లడించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తాను ప్రధానమంత్రి పదవి చేపట్టాలా? అని వారిని అడిగినప్పుడు ఇద్దరూ స్పష్టంగా వద్దని చెప్పారని రాశారు. ఇందిరా గాంధీ హత్య, రాజీవ్ గాంధీ హత్యను ప్రత్యక్షంగా చూసిన తమకు, తల్లి కూడా ప్రధానమంత్రి అయితే కుటుంబానికి ముప్పు పెరుగుతుందనే భయం ఉండేదని ఆమె వివరించారు. తాను ప్రధాని కావడం లేదని చెప్పినప్పుడు పిల్లలు ఎంతో ఉపశమనం పొందారని గుర్తుచేసుకున్నారు. 2004 ఎన్నికల ఫలితాల తర్వాత ప్రధానమంత్రి పదవిని స్వీకరించాలా? వద్దా? అనే విషయంలో తాను తీవ్ర మానసిక సంఘర్షణకు గురయ్యానని సోనియా గాంధీ రాశారు. ఒకవైపు కాంగ్రెస్ కార్యకర్తల ఆశలు, ప్రజల నమ్మకం, మరోవైపు తన వ్యక్తిగత భయాలు, కుటుంబ భద్రత వంటి అంశాలు తనను ఆలోచనలో పడేశాయని

మిగతా 2లో..



టీజీపీఎస్సీని ప్రక్షాళన చేస్తాం

యూపీఎస్సీ తరహాలో తీర్చిదిద్దుతాం

- సరికొత్త సవాళ్లకు సిద్ధం కావాలి..
- డీఎస్పీలను విదేశాలకు పంపిస్తాం
- అధికారాన్ని ప్రజాసేవకు వినియోగించాలి
- బాధితుల ఫిర్యాదులను ఓపికగా వినాలి
- బాధితులను కూర్చోబెట్టి సమస్యలు వినండి
- ఏ హోదాకు వెళ్లినా గతాన్ని మర్చిపోవద్దు
- పోలీసుల గౌరవాన్ని సీనియర్లు పెంచారు
- అవగాహన రాహిత్యంతో గతంలో తప్పులు
- సుప్రీం వరకు వెళ్లి పోరాడితే ఉద్యోగాలు
- నూతన డీఎస్పీలతో సీఎం రేవంత్ రెడ్డి
- కొత్త డీఎస్పీలతో ముఖ్యమంత్రి ముఖాముఖి

ఏ హోదాకు వెళ్లినా మన గతాన్ని మరిచిపోవద్దని నూతన డీఎస్పీలను ఉద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మనం వచ్చిన నేపథ్యం మరిచిపోతే మన హోదాకు న్యాయం చేయలేమన్నారు. రాష్ట్ర భవిష్యత్తును రాబోయే 30 ఏళ్లు ఎలా నడిపించాలో నూతన డీఎస్పీల చేతుల్లోనే ఉందన్నారు. అధికారుల నిర్ణయాలే ప్రభుత్వ పనితీరుకు గీటురాయిగా మారతాయని వ్యాఖ్యానించారు. పోలీస్ అకాడమీలో శిక్షణ పూర్తిచేసుకున్న 112 మంది డీఎస్పీలతో ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. డీజీపీ సీవీ ఆనంద్, హోంశాఖ ముఖ్యకార్యదర్శి శిఖా గోయల్, భద్రత సలహాదారు శివధర్ రెడ్డి, పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



హైదరాబాద్, నవంబర్ 10(ప్రజాజ్యోతి): తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తరహాలో పారదర్శకంగా, సమర్థంగా పనిచేసే సంస్థగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. గతంలో టీఎస్‌పీఎస్సీ రాజకీయ పునరావాస కేంద్రంగా మారిందని, కమిషన్ బోర్డులో సరైన అవగాహన, అనుభవం లేని వ్యక్తులను నియమించడం వల్లే నియామక ప్రక్రియలో గందరగోళం ఏర్పడిందని విమర్శించారు. తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత కమిషన్‌ను ప్రక్షాళన చేసి, అనుభవం, చిత్తశుద్ధి కలిగిన వ్యక్తులను బోర్డులో నియమించినట్లు తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో శిక్షణ పూర్తి చేసుకున్న డీఎస్పీలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమానికి సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డీజీపీ సీవీ ఆనంద్, భద్రతా సలహాదారు శివధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రూప్-1 నియామకాలతోపాటు యువ అధికారుల బాధ్యతలు, ప్రజలకు అందించాల్సిన సేవలపై సీఎం మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2011లో గ్రూప్-1 నియామకాలు జరిగాయని, ఆ తర్వాత దాదాపు 13 ఏళ్లపాటు కొత్త నియామకాల ప్రక్రియ ముందుకు సాగలేదని గుర్తుచేశారు. గత ప్రభుత్వ హయాంలో నోటిఫికేషన్లు, పరీక్షల నిర్వహణలో నెలకొన్న గందరగోళం కారణంగా ఎంతోమంది అభ్యర్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. 563 గ్రూప్-1 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయగా. 562 మంది అభ్యర్థులు ఉద్యోగాల్లో చేరారని సీఎం వెల్లడించారు. నియామక ప్రక్రియపై కొందరు ఉద్దేశపూర్వకంగా వివాదాలు సృష్టించి, ప్రభుత్వం చేయని తప్పులను

మిగతా 2లో..

తాత ఆస్తిపై మనవడికి హక్కు లేదు!

ఆస్తి తగాదాలపై సుప్రీం సంచలన తీర్పు

న్యూఢిల్లీ, నవంబర్ 10(ప్రజాజ్యోతి): తాత ముత్తాతల ఆస్తుల పంపిణీ, వారసత్వ హక్కులకు సంబంధించి దేశ అత్యున్నత న్యాయస్థానం ఒక అత్యంత కీలకమైన చారిత్రాత్మక తీర్పును వెలువరించింది. తాత ఆస్తి పంపకాలు ద్వారా తండ్రి చేతికి దక్కిన తర్వాత, ఆ ఆస్తిపై మనవడికి పుట్టుకతో ఎలాంటి హక్కు లేదా వాటా ఉండదని కోర్టు స్పష్టం చేసింది. 1956 హిందూ వారసత్వ చట్టం సెక్షన్ 8 ప్రకారం తండ్రికి దక్కిన వాటా ఆయన

మిగతా 12లో..

వైద్యారోగ్య శాఖలో భారీగా ఉద్యోగాలు

2929 ఖాళీలను భర్తీ చేయాలని నిర్ణయం

త్వరలోనే నోటిఫికేషన్ విడుదలయ్యే ఛాన్స్

హైదరాబాద్, నవంబర్ 10(ప్రజాజ్యోతి): తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు రేవంత్ రెడ్డి సర్కార్ మరో శుభవార్త చెప్పింది. రాష్ట్ర వైద్యారోగ్య శాఖలో భారీ నియామకాలకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న మొత్తం 2,929 పోస్టులను భర్తీ చేసేందుకు అధికారులు కసరత్తు ప్రారంభించారు. ఇందులో ఇప్పటికే 996 పోస్టులకు ఆర్థిక శాఖ ఆమోదం లభించగా.. మరో 1,933 పోస్టులకు అనుమతి రావాల్సి ఉంది. ఆర్థిక శాఖ నుంచి అనుమతులు

మిగతా 2లో..

'డిజిటల్ అరెస్ట్'పై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం

సైబర్ నేరాల కట్టడికి పటిష్ఠమైన చర్యలుండాలి

నేరాల నియంత్రణకు ప్రణాళికలు సమర్పించాలి

డిజిటల్ అరెస్ట్ మోసాలపై కఠిన చర్యలకు ఆదేశం

పలు సంస్థలకు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ

న్యూఢిల్లీ, నవంబర్ 10(ప్రజాజ్యోతి): దేశవ్యాప్తంగా కలకలం రేపుతున్న 'డిజిటల్ అరెస్ట్' సైబర్ మోసాలపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. రోజురోజుకూ పెరిగిపోతున్న ఈ తరహా అత్యాధునిక సైబర్ నేరాలను అరికట్టేందుకు తక్షణమే పటిష్ఠమైన కార్యాచరణ రూపొందించాలని ప్రముఖ మెసేజింగ్ వేదిక వాట్సాప్‌తో పాటు ఇతర టెక్ మీడియేషన్ సంస్థలను అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. ఈ మోసాల నివారణకు తాము తీసుకుంటున్న, భవిష్యత్తులో

మిగతా 12లో..



భారత్ సమ్మిట్‌కు రండి..

రాహుల్ గాంధీకి టీపీసీసీ చీఫ్ ఆహ్వానం

న్యూఢిల్లీ, నవంబర్ 10(ప్రజాజ్యోతి): తెలంగాణ సహా దేశవ్యాప్తంగా వెనుకబడిన తరగతులకు రాజకీయాల్లో


మిగతా 12లో..

శ్రీశైలం, సాగర్ ప్రాజెక్టుల వివరాలివ్వండి

అసలు అనుమతులపై స్పష్టతనివ్వండి

వివరాలనే ప్రామాణికంగా తదుపరి చర్యలు

తెలంగాణ, ఏపీలకు కేఆర్ఎంబీ లేఖ



హైదరాబాద్, నవంబర్ 10(ప్రజాజ్యోతి): శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులకు సంబంధించి అసలు అనుమతుల వివరాలను సమర్పించాలని తెలంగాణ, ఏపీ రాష్ట్రాలకు కృష్ణా నదీ యాజమాన్య బోర్డు స్పష్టం చేసింది. ఈ మేరకు రెండు రాష్ట్రాల నీటిపారుదల శాఖలకు కేఆర్ఎంబీ తాజాగా లేఖలు రాసింది. కేంద్ర జలశక్తి శాఖ సూచనల మేరకు, మొదట ఆమోదించిన ప్రాజెక్టు వివరాలనే ప్రామాణికంగా తీసుకుని తదుపరి మార్పులను పరిశీలించనున్నట్లు బోర్డు పేర్కొంది. ప్రాజెక్టుల అసలు రూపకల్పన, నీటి వినియోగం,

మిగతా 12లో..



ఇరాన్‌తో యుద్ధం ముగిసినట్లే..

ఖతార్ ప్రధానితో భేటీ తర్వాత ట్రంప్ వ్యాఖ్యలు

ప్రస్తుత యథాతథ స్థితిని కొనసాగిస్తామని వెల్లడి

న్యూఢిల్లీ, నవంబర్ 10(ప్రజాజ్యోతి): ఇరాన్‌తో సైనిక ఘర్షణ దాదాపు ముగిసినట్లేనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. అమెరికా, ఇరాన్ మధ్య కీలక మధ్యవర్తిగా వ్యవహరిస్తున్న ఖతార్ ప్రధాని షేక్ మహమ్మద్ బిన్ అబ్దుల్‌రహ్మాన్ అల్ థానీతో సోమవారం వైట్‌హౌస్‌లో భేటీ అయిన అనంతరం ట్రంప్

మిగతా 2లో..

ఏడు షరతులకు సరెండర్ అవ్వండి

అమెరికాకు ఇరాన్ స్ట్రాంగ్ వార్నింగ్

న్యూఢిల్లీ, నవంబర్ 10(ప్రజాజ్యోతి): పశ్చిమాసియాలో సైనిక చర్యలు ముగిసే అవకాశం ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ప్రకటించడంపై ఇరాన్ స్పందించింది. అగ్రరాజ్యానికి టెహ్రాన్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. పశ్చిమాసియాలో సంఘర్షణకు తక్షణ ముగింపు పలకడానికి ఇరాన్ విధించిన ఏడు షరతులకు అమెరికా లోబడాలని (సరెండర్ అవ్వాలని) కోరింది.

మిగతా 2లో..

సంపాదకీయం

డెమొక్రటిక్ పార్టీపై సరికొత్త ఆశలు!?

అమెరికా రాజకీయాల్లో పెను సంచలనం జరిగింది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు అమెరికన్ ఓటర్లు ఊహించని షాక్ ఇచ్చారు. ప్రతిష్ఠాత్మకంగా జరిగిన మధ్యంతర ఎన్నికల్లో ప్రతిపక్ష డెమొక్రాటిక్ పార్టీ ఘనవిజయం సాధించింది. యూఎస్ కాంగ్రెస్‌లోని ఉభయ సభలతో పాటు పలు కీలక రాష్ట్రాల గవర్నర్ పదవులను డెమొక్రాట్లు కైవసం చేసుకున్నారు. రిపబ్లికన్ పార్టీ కంచుకోటలైన టెక్సాస్, జార్జియాలలో సైతం ట్రంప్ పార్టీ ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఇరాన్ యుద్ధం, పెరుగుతున్న నిత్యావసర ధరలపై ప్రజల్లో ఉన్న ఆగ్రహమే ట్రంప్ పార్టీని నిండా ముంచింది. ఈ తరుణంలో అభ్యర్థి ఎవరైనా మీ ఓటు మాత్రం అధ్యక్షుడు ట్రంప్‌కే పడుతుందని ఆయన చెప్పారు. అయితే మధ్యంతర ఎన్నికల ఫలితాలు అధ్యక్షుడికి రాజకీయంగా షాకిచ్చాయి. రిపబ్లికన్ పార్టీ యూఎస్ కాంగ్రెస్‌లోని సెనేట్, హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్‌లో నియంత్రణ కోల్పోయింది. ప్రతిపక్ష డెమొక్రటిక్ పార్టీ రెండు సభల్లోనూ మంచి ఫలితాలు సాధించింది. ఎన్నికల ఫలితాలు అమెరికా అధ్యక్షుడి రాజకీయ అధికారంపై ప్రభావం చూపిస్తాయి. అందుకే ఇవి ప్రపంచవ్యాప్తంగా ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఈ ఫలితాలు ప్రపంచ దౌత్యం, అంతర్జాతీయ వాణిజ్యం, భారత్ వంటి దేశాలతో అమెరికా భాగస్వామ్యాలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది. భారత్‌కు అమెరికా అత్యంత కీలకమైన భాగస్వామి. వాణిజ్యం, సాంకేతికత, ఆర్థికాభివృద్ధి, ప్రాంతీయ భద్రత వంటి అనేక అంశాల్లో ఇరుదేశాలు కలిసి పనిచేస్తున్నాయి. ట్రంప్ ఓటమి అమెరికా రాజకీయ వాతావరణాన్ని మార్చవచ్చు. ప్రస్తుతం ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ట్రంప్‌ను కలిసేందుకు రెండు అవకాశాలు ఉన్నాయి. మొదటిది ఈ నెలలో మనీలాలో జరిగే ఈస్ట్ ఆసియా సదస్సు. రెండోది డిసెంబరులో మయామిలో జరిగే జీ-20 సదస్సు. కొంతకాలంగా ఊగిసలాటలో ఉన్న రెండు దేశాల సంబంధాలకు ఈ భేటీల ద్వారా భారత్ ఒక కొత్త దిశను ఇవ్వవచ్చు. మరి ఈ మారిన అధికార బలాబలాలు వాణిజ్యం, సుంకాలు, అంతర్జాతీయ వివాదాలపై అమెరికా ప్రభుత్వ నిర్ణయాలకు అడ్డంకులు సృష్టిస్తాయా? అమెరికా మిత్రదేశాలు, ప్రత్యర్థులు తమ వ్యూహాలను మార్చుకుంటారా? సొంత దేశ రాజకీయాల్లో ట్రంప్ బలహీనపడటంతో ప్రపంచం పట్ల అమెరికా వైఖరి మారుతుందా? ఈ ప్రశ్నలపై కలెక్టివ్ న్యూస్‌రూమ్ జర్నలిజం డైరెక్టర్ ముకేశ్ శర్మ.. వాషింగ్టన్ కేంద్రంగా పని చేసే జర్నలిస్ట్ ఇరామ్ అబ్బాసి, లండన్‌కు చెందిన జర్నలిస్ట్ జుబేర్ అహ్మద్, అమెరికాలో భారత మాజీ రాయబారి అరుణ్ కుమార్‌లతో చర్చించారు. "ట్రంప్ ప్రభుత్వంలో అవినీతి ఒక ప్రధాన సమస్యగా మారింది" అని వాషింగ్టన్‌కు చెందిన జర్నలిస్ట్ ఇరామ్ అబ్బాసి చెప్పారు. "వివిధ విశ్లేషణలు, అభిప్రాయ సేకరణలు, ఓటర్లతో జరిపిన సంభాషణల్లో అవినీతి అనేది కీలకమైన అంశంగా బయటపడింది" అని ఆమె వివరించారు. ఇజ్రాయెల్‌కు మద్దతివ్వడం కూడా ఎన్నికల్లో పెద్ద చర్చనీయాంశమైంది. ఇజ్రాయెల్‌కు సైనిక, ఆర్థిక సాయం అందించడంపై ఓటర్లలో ఇంతటి తీవ్రమైన భేదాభిప్రాయాలు, చర్చలు అమెరికా రాజకీయ చరిత్రలో చాలా అరుదుగా చూశామని ఆమె చెప్పారు. ఇరాన్ యుద్ధం, ద్రవ్యోల్బణం వల్లే తాము ఓడిపోయామని వైస్ ప్రెసిడెంట్ జె.డి. వాన్స్ కూడా బహిరంగానే ఒప్పుకున్నారు. ప్రస్తుత హౌస్ స్పీకర్ మైక్ జాన్సన్ (ఆయన జనవరి వరకు పదవిలో ఉంటారు) భవిష్యత్తులో హౌస్ రేసుల్లో పోటీ చేయనని ప్రకటించారు. ఎన్నికలకు ముందే చాలామంది రిపబ్లికన్ అభ్యర్థులు వలస విధానం, ఇరాన్ యుద్ధంపై ట్రంప్ తీసుకున్న నిర్ణయాలకు దూరంగా జరిగారు. మనం ఏ మీడియా సంస్థను చూస్తున్నామనే దాన్ని బట్టి ఇది మారుతుందని అబ్బాసి తెలిపారు. ఎన్నికల ఫలితాలు రాగానే ట్రంప్ 'ఫాక్స్ న్యూస్' చానెల్‌పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆ చానెల్ కవరేజ్, తప్పుడు డేటా వల్లే ఫలితాలు తనకు వ్యతిరేకంగా వచ్చాయని ఆరోపించారు. మరోవైపు, అసోసియేటెడ్ ప్రెస్ అధికారికంగా ఫలితాలను ప్రకటించడానికి గంట ముందే డెమొక్రటిక్ పార్టీ రెండు సభలను కైవసం చేసుకుంటోందని 'సీఎన్ఎన్' వెల్లడించింది. లిబరల్ లేదా డెమొక్రటిక్ అనుకూల మీడియా సంస్థల్లో ఈ ఫలితాలపై పండుగ వాతావరణం కనిపిస్తోంది. 'న్యూయార్క్ టైమ్స్' వంటి ప్రధాన వార్తా సంస్థల విశ్లేషణల్లో మరో రకమైన చర్చ నడుస్తోంది. రెండేళ్లుగా అమెరికా అంతటా ట్రంప్ సృష్టించిన రాజకీయ వాతావరణానికి భిన్నంగా, ఇప్పుడు లిబరల్ పత్రికలు సరికొత్త ఆశలను వ్యక్తపరుస్తున్నాయి. అమెరికా తన రాజకీయ వ్యవస్థను సంస్కరించుకోవడానికి, గత తప్పులను సరిదిద్దుకోవడానికి ఈ ఫలితాలు ఒక అవకాశమని విశ్లేషిస్తున్నాయి. ఎన్నికల ఫలితాల వల్ల కాంగ్రెస్‌లో రిపబ్లికన్ పార్టీ మెజారిటీ కోల్పోయింది. దీనివల్ల ప్రెసిడెంట్ ట్రంప్‌కు రాబోయే రెండేళ్లు చాలా కష్టంగా మారతాయని లండన్‌కు చెందిన జర్నలిస్ట్ జుబేర్ అహ్మద్ అభిప్రాయపడ్డారు. "రాజకీయ పరిభాషలో చెప్పాలంటే ట్రంప్ ఇప్పుడొక 'సిట్టింగ్ డక్' (సత్తువ లేని నాయకుడి) స్థితికి చేరుకుంటారు. ఆయన అధికారం, నిర్ణయాలు తీసుకునే శక్తి మునుపటిలా ఉండవు. అయితే ఇది ప్రధానంగా దేశీయ విధానాలకే వర్తిస్తుంది" అని వివరించారు. "విదేశాంగ విధానానికి వస్తే అధ్యక్షుడికి ఇంకా విస్తృతమైన అధికారాలు ఉంటాయి. ఉదాహరణకు సుంకాల విషయానికొస్తే ట్రంప్ ఇప్పటివరకు తన ఇష్టానుసారమే ఇతర దేశాలపై సుంకాలు విధించారు. భారత్‌పైనా అలాగే చేశారు" అని జుబేర్ అహ్మద్ అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో అధ్యక్షుడు ఇరాన్‌పై రేపు యుద్ధం ప్రకటించాలన్నా దాడి చేయాలన్నా కాంగ్రెస్‌కు ఆపే అధికారం లేదు. కానీ అమెరికా రాబోయే రోజుల్లో యుద్ధాన్ని కొనసాగించాలంటే నిధులు కావాలి. ఆ బడ్జెట్ కోసం ప్రభుత్వం కాంగ్రెస్ వైపు చూడాల్సిందే. కాంగ్రెస్‌లో రిపబ్లికన్లకు మెజారిటీ లేనందున ట్రంప్ ప్రభుత్వం బడ్జెట్ ఆమోదం చట్టాల తయారీలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంది. దీనివల్ల ఎక్కువ కాలం యుద్ధాన్ని కొనసాగించడం సవాలుగా మారుతుంది. ఎందుకంటే కొత్తగా ఎన్నికైన ప్రతినిధులు జనవరి 3న ప్రమాణ స్వీకారం చేస్తారు. ఆ తర్వాత కాంగ్రెస్‌లో డెమొక్రాట్ల మెజారిటీ ఉంటుంది. పైగా ఈ ఎన్నికల్లో యుద్ధానికి వ్యతిరేకంగా ఇజ్రాయెల్ పట్ల అమెరికా విధానాలను తప్పుబడుతూ మాట్లాడిన ఏడుగురు పాలస్తీనా అనుకూల నాయకులు సెనేట్, హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్‌కు ఎన్నికయ్యారు. వీరికి ప్రజల మద్దతు లభించింది. ఇప్పుడు వీరు కాంగ్రెస్ ఉభయ సభల్లోనూ "ఇజ్రాయెల్‌కు ఏటా ఇచ్చే 4 బిలియన్ డాలర్ల సైనిక సహాయాన్ని ఎందుకు కొనసాగించాలి? దాన్ని నిలిపివేసి ఇజ్రాయెల్‌ను కట్టడి చేయాలి" అని డిమాండ్ చేయవచ్చు. అయితే ట్రంప్ మొదటి విడత తర్వాత జో బైడెన్ అధ్యక్షుడు అయినప్పుడు ఆయన ఇజ్రాయెల్‌కు మరింత బలంగా మద్దతు ఇచ్చారు. కాబట్టి కాంగ్రెస్‌లో డెమొక్రాట్లు పైచేయి సాధించినప్పటికీ ఇజ్రాయెల్‌విషయంలో పెద్దగా మార్పులు రాకపోవచ్చని జుబేర్ అహ్మద్ భావిస్తున్నారు. దేశంలో పెరిగిన ద్రవ్యోల్బణానికి యుక్రెయిన్ యుద్ధమే కారణమని ట్రంప్ మద్దతుదారులు ఆరోపిస్తున్నట్లు వాషింగ్టన్ జర్నలిస్ట్ ఇరామ్ అబ్బాసి చెబుతున్నారు. యుక్రెయిన్ యుద్ధం కొనసాగడం, అమెరికా దానికి మద్దతు ఇవ్వడం వారికి నచ్చడం లేదు. రష్యాతో రాజీ చేసుకోవాలని అమెరికా యుక్రెయిన్‌పై ఒత్తిడి తెస్తోంది. అయితే యుక్రెయిన్ అందుకు సిద్ధంగా లేదని జుబేర్ అహ్మద్ చెప్పారు. ఈ ఎన్నికల ఫలితాల తర్వాత, యుద్ధాన్ని ముగించి రష్యాతో ఒక ఒప్పందానికి రావాలంటూ యుక్రెయిన్‌పై అమెరికా తెచ్చే ఒత్తిడి మరింత పెరిగే అవకాశం ఉందని ఆయన భావిస్తున్నారు. "దీనివల్ల పెద్దగా మార్పులు వస్తాయని నేను అనుకోవడం లేదు. ఎందుకంటే ట్రంప్ ఇంకా అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. విదేశాంగ విధానానికి సంబంధించిన అంశాలపై స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకునే విస్తృత అధికారాలు అధ్యక్షుడికి ఉంటాయి" అని అమెరికాలో భారత మాజీ రాయబారి అరుణ్ కుమార్ స్పష్టం చేశారు. "ఇలాంటి విషయాల్లో ఆయన కాంగ్రెస్ అభిప్రాయాన్నిగానీ, అనుమతినిగానీ తీసుకోవాల్సిన అవసరం లేదు. కాబట్టి వాణిజ్యం, హెచ్-1బీ వీసాల వంటి అంశాలపై అధ్యక్షుడే నిర్ణయం తీసుకుంటారు. ఈ కోణంలో చూస్తే ప్రస్తుతానికి ఈ ఎన్నికల ఫలితాల వల్ల భారత్‌పై ఎలాంటి ప్రత్యక్ష ప్రభావం ఉండదు" అని ఆయన విశ్లేషించారు. అయితే రిపబ్లికన్ పార్టీ ఓటమిపై అధ్యక్షుడు ట్రంప్ ఎలా స్పందిస్తారనేది చూడాలని ఆయన అన్నారు. ఈ ఓటమి ట్రంప్‌కు వ్యక్తిగత పరాజయం కూడా కావచ్చు. కాబట్టి ఈ ఫలితాల నుంచి ఆయన ఎలాంటి సందేశాన్ని తీసుకుంటారు? తన విధానాలను మార్చుకుంటారా, లేక మరింత ఉదారంగా వ్యవహరిస్తారా? అనేది ఆసక్తికరంగా మారింది. భారత్-అమెరికా సంబంధాల్లో ప్రస్తుతం ఇరుదేశాల మధ్య జరుగుతున్న వాణిజ్య చర్చలు అత్యంత కీలకమైన భాగం. కాంగ్రెస్‌లో డెమొక్రాట్ల ఆధిపత్యం ఉన్నందున, ఇప్పుడు ట్రంప్ వాణిజ్య చర్చల్లో కొంత జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉంటుందా? ఈ ప్రశ్నకు, ఎలాంటి ప్రభావం ఉండదని అరుణ్ కుమార్ సమాధానమిచ్చారు. ఎందుకంటే ప్రస్తుతం చర్చల దశలో ఉన్న వాణిజ్య ఒప్పందంపై అధ్యక్షుడు స్వయంగా నిర్ణయాలు తీసుకోవచ్చు. దీనికి కాంగ్రెస్ ఆమోదం అవసరం లేదు. ఒకవేళ అది పూర్తి స్థాయి అంతర్జాతీయ ఒప్పందం అయితేనే కాంగ్రెస్ ముందుకు వెళ్లాల్సి ఉంటుంది. కానీ ప్రస్తుతం చర్చల్లో ఉన్న వాణిజ్య ఒప్పందానికి అలాంటి ఆమోదాలు అక్కర్లేదు. ఎన్నికల్లో ఎదురుదెబ్బ తగలడంతో విదేశాంగ విధానంలో కొన్ని విజయాలను సాధించి చూపించడానికి ట్రంప్ ప్రయత్నించవచ్చు. "ఇలాంటి పరిస్థితిలో వాళ్లు భారత్‌తో త్వరగా వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకుంటే, దాన్ని తమ విజయాల్లో ఒకటిగా ప్రజల ముందు ప్రదర్శించుకోవచ్చు. కాబట్టి, ప్రస్తుతానికి ఈ ఫలితాల వల్ల వాణిజ్య ఒప్పందంపై ఎలాంటి ప్రతికూల ప్రభావం పడే అవకాశం లేదని భావిస్తున్నా" అని అరుణ్ కుమార్ తెలిపారు. ఏది ఏమైనా ఈ పరిణామాలు చాలా దేశాలపై ప్రభావం చూపే అవకాశాలు కనిపిస్తున్నాయి.



టీజీపీఎస్సీని ప్రక్షాళన చేస్తాం

మొదటిపేజీ తరువాయి..

ఆపాదిస్తూ ఉద్యోగాల భర్తీని అడ్డుకునేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. ఈ పరిణామాలతో అభ్యర్థులు ఆందోళనకు గురయ్యారని తెలిపారు. నియామకాలపై న్యాయస్థానాల్లో ప్రభుత్వం సమర్థంగా వాదనలు వినిపించిందని, సుప్రీంకోర్టు సైతం ప్రక్రియను సమర్థించిందని చెప్పారు. డీఎస్పీలుగా బాధ్యతలు చేపట్టబోతున్న యువ అధికారులు తమ గత నేపథ్యాన్ని, ఈ స్థాయికి చేరుకోవడానికి పడిన కష్టాన్ని మర్చిపోవద్దని సీఎం సూచించారు. ప్రభుత్వ ఉద్యోగం, ముఖ్యంగా పోలీసు అధికారి హోదా ప్రజలకు సేవ చేసే అవకాశంగా భావించాలని అన్నారు. అధికారం ప్రజల సంక్షేమం కోసం వినియోగించినప్పుడే సమాజంలో గౌరవం లభిస్తుందని, వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాలకు ఉపయోగిస్తే ఆ గౌరవం నిలవదని హితవు పలికారు. ప్రజలు తమ సమస్యలతో పోలీస్ స్టేషన్లకు వచ్చినప్పుడు వారి ఫిర్యాదులను ఓపికగా వినాలని, బాధితుల పరిస్థితిని పూర్తిగా అర్థం చేసుకుని న్యాయం జరిగేలా కృషి చేయాలని రేవంత్ రెడ్డి సూచించారు. తెలంగాణ భవిష్యత్తు యువ అధికారుల చేతుల్లోనే ఉందని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలో వారి పాత్ర కీలకమని పేర్కొన్నారు. విధులను నిబద్ధతతో నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో శిక్షణ సమయంలో ప్రతిభ కనబరిచిన ట్రైనీ డీఎస్పీలకు సీఎం మెడల్స్ అందజేసి అభినందించారు. ప్రభుత్వ ఉద్యోగ నియామకాల ప్రక్రియలో గతంలో ఉద్దేశపూర్వకంగా, అవగాహన రాహిత్యంతో తప్పులు చేశారని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. యూపీఎస్సీ తరహాలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను తీర్చిదిద్దాలని నిర్ణయం తీసుకొని అనుభవం, చిత్తశుద్ధి గల వ్యక్తులను బోర్డులో నియమించినట్లు తెలిపారు. 563 గ్రూప్-1 పోస్టులకు నోటిఫికేషన్ ఇస్తే 562 మంది చేరినట్లు ఆయన పేర్కొన్నారు. ఇంత పెద్దస్థాయిలో గ్రూప్-1 పోస్టులు ఎప్పుడు ఇవ్వలేదని, తమ ప్రభుత్వ పారదర్శక నిర్ణయాల వల్లే మీకు అవకాశాలు వచ్చాయని చెప్పారు. 2011 నుంచి 2025 వరకు గ్రూప్ -1 నియామకాల ప్రక్రియ జరిగిందని గతంలో నోటిఫికేషన్, ప్రవేశ పరీక్షల విషయంలో గందరగోళం జరిగినట్లు గుర్తుచేశారు. కొంతమంది పనిగట్టుకొని తెలంగాణలో గ్రూప్-1 నియామకాల పట్ల ఆరోపణలు చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆక్షేపించారు. నియామకాల విషయంలో అవినీతి జరిగిందని ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఈ ఆరోపణలు రాజకీయంగా తమకేం కొత్త కాదని, తెలంగాణను వికాసం వైపు నడిపించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. గ్రూప్-1 నియామకాల వివాదంపై సుప్రీంకోర్టు వరకు వెళ్లి పోరాడితే ఉద్యోగాలు వచ్చాయని తెలిపారు. గడిచిన 30 ఏళ్లతో పోలిస్తే రాబోయే 30 ఏళ్లు పోలీసులకు ఎంతో కీలకమని డీజీపీ సీవీ ఆనంద్ అన్నారు. సైబర్ మోసాలు, ఆహార కల్తీ లాంటి సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కోవాలని యువ డీఎస్పీలకు సూచించారు. యువ అధికారులకు ప్రభుత్వం, పోలీస్ శాఖ పూర్తి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

సోనియా గాంధీ ప్రధానమంత్రి పదవిని ఎందుకు చేపట్టలేదు?



మొదటిపేజీ తరువాయి..

స్వార్జితం కిందకే వస్తుందని, తండ్రి బ్రతికి ఉండగానే ఆ ఆస్తిలో సగం వాటా కావాలంటూ మనవడు కోరేందుకు చట్ట ప్రకారం అర్హత లేదని తేల్చిచెప్పింది. తమిళనాడుకు చెందిన ఒక కేసు విచారణ సందర్భంగా జస్టిస్ ఆగస్టిన్ జార్జ్ మసీహ్, జస్టిస్ సునీతా అగర్వాల్‌లతో కూడిన ధర్మాసనం ఈ సంచలన తీర్పు ఇచ్చింది. చెన్నైకి చెందిన ఒక వ్యక్తి తన తాతగారి ఆస్తి విభజన ద్వారా తన తండ్రికి వచ్చిన భూమిలో సగం వాటా కావాలని 1997లో కోర్టును ఆశ్రయించాడు. తండ్రి ఆ ఆస్తిని ఇతరులకు విక్రయించడాన్ని సవాలు చేస్తూ దాఖలైన ఈ పిటిషన్‌ను గతంలో మద్రాస్ హైకోర్టు కొట్టివేసింది. దీనిపై దాఖలైన అప్పీల్‌ను తీవ్రంగా పరిశీలించిన సుప్రీం కోర్టు, హైకోర్టు ఇచ్చిన తీర్పునే సమర్థిస్తూ పిటిషన్‌ను పూర్తిగా డిస్మిస్ చేసింది. కేసు వివరాలను పరిశీలిస్తే.. తాత మరణించిన అనంతరం 1956 హిందూ వారసత్వ చట్టంలోని సెక్షన్ 8 ప్రకారం ఆస్తి క్లాస్-1 చట్టబద్ధ వారసులకు సంక్రమిస్తుంది. అలా పంపకాలు జరిగి తండ్రికి వచ్చిన వాటాపై ఆయనకు మాత్రమే సర్వహక్కులూ ఉంటాయని ధర్మాసనం వ్యాఖ్యానించింది. క్లాస్-1 వారసుల జాబితాలో మనవడి పేరు నేరుగా ఉండదని, తాత ఆస్తి విభజన పూర్తయ్యాక అది ఉమ్మడి ఆస్తిగా పరిగణించబడదని కోర్టు వివరించింది. ఆ ఆస్తిని అమ్ముకోవడం లేదా మరెవరికైనా ఇవ్వడం అనేది తండ్రి వ్యక్తిగత నిర్ణయంపైనే ఆధారపడి ఉంటుందని పేర్కొంది. మనుషుల వ్యక్తిగత సంప్రదాయాల కంటే 1956 చట్టంలోని నిబంధనలే చెల్లుబాటు అవుతాయని న్యాయమూర్తులు స్పష్టం చేశారు. తండ్రి జీవించి ఉన్న సమయంలో, ఆయన తాత నుంచి పొందిన భాగంపై కొడుకు కానీ, మనవడు కానీ 'తనకు పుట్టుకతోనే హక్కు వచ్చింది' అని క్లెయిమ్ చేయడానికి వీలులేదని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. తండ్రి తీసుకునే ఆస్తి నిర్ణయాలను సవాలు చేసే అధికారం మనవడికి లేదని తేల్చిచెప్పడంతో, దేశవ్యాప్తంగా నడుస్తున్న అనేక ఆస్తి తగాదాలకు, కోర్టు కేసులకు ఈ తీర్పు ఒక మార్గదర్శకంగా నిలవనుంది.

ఇరాన్‌తో యుద్ధం ముగిసినట్లే..

మొదటిపేజీ తరువాయి..

ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యంను సంతరించుకుంది. భేటీ తర్వాత అనూహ్యంగా వైట్‌హౌస్ బ్రీఫింగ్ రూమ్‌లో విలేకరులతో మాట్లాడిన ట్రంప్.. "సైనికంగా ఇరాన్ పని దాదాపు ముగిసింది. మేం ప్రస్తుత యథాతథ స్థితిని కొనసాగిస్తాం" అని స్పష్టం చేశారు. అయితే, ఇరాన్ అణ్వస్త్ర కార్యక్రమాన్ని పూర్తిగా నిలువరించేందుకు దీర్ఘకాలిక పరిష్కారం అవసరమని ఆయన నొక్కిచెప్పారు. ఖతార్, సౌదీ అరేబియా, యూఏఈ వంటి గల్ఫ్ దేశాలు కూడా సైనిక ఘర్షణకు బదులుగా.. హర్మూజ్ జలసంధిలో అమెరికా నావికాదళ దిగ్బంధాన్ని కొనసాగించే యథాతథ స్థితికే మొగ్గు చూపుతున్నాయని ట్రంప్ వివరించారు. చర్చలు సఫలమైతే ఇరాన్‌పై భారీ దాడులు జరిగే అవకాశం లేదని ఆయన సంకేతాలిచ్చారు. అయితే, పరిస్థితులు మారితే తాము "లాక్ అండ్ లోడ్"తో సిద్ధంగా ఉంటామని హెచ్చరించారు. గత ఎనిమిది నెలలుగా కొనసాగుతున్న ఈ ఉద్రిక్తతల కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఇంధన ధరలు పెరిగాయి. ఇటీవల జరిగిన అమెరికా మధ్యంతర ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ ఓటమికి కూడా ఇది ఒక కారణంగా నిలిచింది. ఈ నేపథ్యంలో ఉద్రిక్తతలను తగ్గించే దిశగా ట్రంప్ చేసిన తాజా ప్రకటన కీలక పరిణామంగా భావిస్తున్నారు. మరోవైపు రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగింపునకు సమయం ఆసన్నమైందని అమెరికా పేర్కొంది. యుఏఈ రాజధాని అబుదాబి వేదికగా మంగళవారం రష్యా, ఉక్రెయిన్, అమెరికా దేశాల ప్రతినిధులు అత్యున్నత స్థాయి త్రైపాక్షిక దౌత్య చర్చలు జరపనున్నారు. నాలుగేళ్లకు పైగా కొనసాగుతున్న ఈ భీకర పోరాటంలో కాల్పుల విరమణను సాధించి, ఒక కొలిక్కి తీసుకురావడమే ఈ సమావేశాల ప్రాథమిక లక్ష్యమని అమెరికా చెబుతోంది. అయితే దశాబ్దాల నాటి రష్యా అభద్రతాభావాలు, ప్రాంతీయ వివాదాలు, ఇరుపక్షాల మధ్య పెరిగిన పరస్పర దూరం దృష్ట్యా శాంతి ఒప్పందం రాత్రికి రాత్రే సాధ్యం కాకపోవచ్చని, ఓపికగా చర్చల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాల్సి ఉంటుందని యూఎస్ ఉన్నతాధికారులు అంటున్నారు. అమెరికా ప్రతినిధుల వెల్లడించిన వివరాలు ప్రకారం, అబుదాబిలో చర్చలు రెండు దశల్లో జరుగుతాయి. మొదటి దశలో అత్యంత సవాలుతో కూడుకున్న కాల్పుల విరమణ అమలు తీరుతెన్నులపై దృష్టి సారిస్తారు. తాత్కాలికంగా యుద్ధం ఆపిన సమయంలో ఏ వైపు తిరిగి సైనిక బలగాలను మోహరించుకోవడానికి కాని, ఆయుధాలు సమకూర్చుకోకుండా ఒక వ్యవస్థను ఏర్పాటు చేయడం. ఇరు దేశాల మధ్య పరస్పరం ఉన్న అనుమానాలే రెండు దేశాల్లో శాంతికి ప్రధాన అవరోధమని అమెరికా అధికారులు అభిప్రాయపడ్డారు. రెండో దశ చర్చల్లో ప్రధాన అంశం భూభాగం. రష్యా ప్రస్తుతం ఉక్రెయిన్ భూభాగంలో ఉన్న డోనెట్స్క్ ప్రాంతం మొత్తాన్ని తమకే ఇవ్వాలని పట్టుబడుతుండగా, ప్రస్తుత సరిహద్దుల ఆధారంగానే ముందుకు వెళ్లాలని ఉక్రెయిన్ ప్రతిపాదిస్తోంది. అయితే, ఉక్రెయిన్ భవిష్యత్ భద్రతా వ్యవహారం కొలిక్కి వచ్చేవరకు సరిహద్దుల అంశం తేలదని యూఎస్ భావిస్తోంది. ఇదే సమయంలో బ్రిటన్, జర్మనీ, ఫ్రాన్స్, ఇటలీతో పాటు నాటో, ఈయూ ప్రతినిధులతో ఉక్రెయిన్ ప్రత్యేకంగా సమావేశమవుతుంది. రష్యాకు ఐరోపా దేశాల పట్ల విశ్వాసం లేకపోయినా, ఈ బహుపాక్షిక చర్చల్లో రష్యా భాగస్వామ్యాన్ని అమెరికా ప్రతిపాదిస్తోంది. ముఖ్యంగా నాటో 'ఆర్టికల్ 4, 5' ఆధారిత భద్రతా హామీలను ఉక్రెయిన్‌కు ఇచ్చేలా రష్యాను ఒప్పించే ప్రతిపాదనలు తెరపైకి తెచ్చారు. దీనికి తోడు రష్యాపై విధిస్తున్న ఆర్థిక ఆంక్షలను విడతలవారీగా ఎత్తివేయడం, ఒప్పందం ఉల్లంఘిస్తే తిరిగి ఆ ఆంక్షలను అమల్లోకి తేవడం వంటి సున్నితమైన ప్రతిపాదనలు ఇందులో ఉన్నాయి. అబుదాబి సమావేశాలకు కొన్ని రోజుల ముందే దక్షిణ ఉక్రెయిన్‌లోని 'ఒలేష్కీ' నగరం సమీపంలో కాల్పుల విరమణ సాకారమైన విషయం తెలిసిందే. అమెరికా ప్రథమ మహిళ మెలెనియా ట్రంప్ చొరవతో కుదిరిన ఈ తాత్కాలిక ఒప్పందం ఆధారంగా సుమారు 800 మంది సాధారణ పౌరులను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి వీలైంది. ఇరుదేశాల మధ్య శాంతిని నెలకొల్పొచ్చు అనే నమ్మకాన్ని ఈ ఘటన మరింత పెంచినట్టు అయ్యింది.

ఏడు షరతులకు సరెండర్ అవ్వండి

మొదటిపేజీ తరువాయి..

ఈ మేరకు ఇరాన్ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ మేజర్ జనరల్ మొహ్సెన్ రెజాయీ ఓ ప్రకటన విడుదల చేశారు. ఇరాన్‌తో యుద్ధం అమెరికా ప్రభుత్వాన్ని అతలాకుతలం చేసిందని మొహ్సెన్ రెజాయీ ఆరోపించారు. అయినప్పటికీ వాషింగ్టన్ ఒక నిస్సహాయ జూదగాడిలా కొట్టుమిట్టాడుతోందని ఎద్దేవా చేశారు. "అమెరికా ఆటలు సాగనివ్వకండి. ఊహాజనిత చర్చల గురించి తప్పుడు వార్తలను సృష్టించడం ఆపండి. పశ్చిమాసియాలో ఏర్పడిన సరికొత్త వ్యవస్థను తిరస్కరించొద్దు. ఇరాన్ విధించిన ఏడు షరతులకు అమెరికా సరెండర్ అవ్వాల్సిన సమయం ఆసన్నమైంది" అని మొహ్సెన్ రెజాయీ పేర్కొన్నారు. మరోవైపు, అమెరికాతో చర్చలకు ఇరాన్ సిద్ధంగా ఉందని ఆ దేశ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్ సోమవారం వ్యాఖ్యానించారు. అయితే ఎటువంటి ఒత్తిళ్లు, బెదిరింపులకు తలొగ్గబోదని పేర్కొన్నారు. ఎలాంటి చర్చలైనా న్యాయం- సమానత్వం ప్రాతిపదికనే జరగాలని అభిప్రాయపడ్డారు. తాము శాంతియుత మార్గాల ద్వారా హక్కులను సాధించుకోవాలనే భావిస్తున్నామని, అనవసరంగా యుద్ధాల్లోకి దిగాలన్న ఆలోచన తమకు లేదని స్పష్టం చేశారు. అయితే, విదేశీ శక్తుల బలప్రయోగానికి లేదా బెదిరింపులకు ఇరాన్ ఎట్టి పరిస్థితుల్లోనూ లొంగబోదని అన్నారు. గత సెప్టెంబరులో ఐక్యరాజ్యసమితి సాధారణ సభలో కూడా తాను ఇదే విషయాన్ని చెప్పినట్లు వివరించారు. ఇరాన్ ఇండస్ట్రీస్ కంపెనీ (పెగా) 72వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న పెజెష్కియన్ అమెరికా, ఇజ్రాయెల్‌ల ఒత్తిళ్లను ప్రస్తావిస్తూ ఈ మేరకు మాట్లాడారు. ఇదిలా ఉండగా, ప్రస్తుత సంక్షోభాన్ని పరిష్కరించేందుకు టెహ్రాన్ ప్రతిపాదించిన ప్రణాళిక ఇంకా అందుబాటులోనే ఉందని ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘేయి తెలిపారు. అమెరికా తమ డిమాండ్లను అంగీకరిస్తే, వ్యూహాత్మకంగా కీలకమైన 'హర్మూజ్ జలసంధి' ప్రాంతంలో భద్రతను 48 గంటల్లోనే పునరుద్ధరించవచ్చని స్పష్టం చేశారు. ఈ ప్రతిపాదనను అత్యంత సహేతుకమైన ప్రణాళికగా పేర్కొన్నారు. అమెరికా తమ షరతులకు పాజిటివ్‌గా స్పందిస్తే, ఈ ప్రాంతంలో సానుకూల పరిణామాలు చోటుచేసుకునే అవకాశం ఉందని చెప్పారు. చర్చల మధ్యలో ఇరాన్‌పై అమెరికా జరిపిన దాడులు చట్టవిరుద్ధమని ధ్వజమెత్తారు.

వైస్ చాన్సలర్ మీద చర్యలు తీసుకోవాలి

మొదటిపేజీ తరువాయి..

సునీత లక్ష్మారెడ్డి, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ డిమాండ్ చేశారు. లైంగిక వేధింపులకు గురైన బాధిత మహిళా ప్రొఫెసర్లను పరామర్శించి నిరసన తెలుపుతున్న ప్రొఫెసర్లు, విద్యార్థులకు మద్దతు తెలిపారు. మరోవైపు మహిళా ప్రొఫెసర్లను పరామర్శించడానికి వెళ్లిన బీఆర్ఎస్ నేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. మహిళా ప్రొఫెసర్లను వేధించిన వైస్ ఛాన్సలర్ అల్దాస్ జానయ్యపై చర్యలు తీసుకోకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం మద్దతుగా ఉందని కార్తీక్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా, కీచక వైస్ ఛాన్సలర్ అల్దాస్ జానయ్యపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ డిమాండ్ చేశారు. లైంగిక వేధింపులకు గురైన బాధిత మహిళా ప్రొఫెసర్లను పరామర్శించి నిరసన తెలుపుతున్న ప్రొఫెసర్లు, విద్యార్థులకు మద్దతు తెలిపారు.

ఏఐ ఇంజనీరింగ్‌పై 3 నెలల కొత్త కోర్సు

మొదటిపేజీ తరువాయి..

హైదరాబాద్ సరికొత్త ప్రోగ్రామ్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఏఐ వ్యవస్థలను వాస్తవ వ్యాపార రంగంలో సమర్థవంతంగా అమలు చేసేందుకు వీలుగా 'ఫార్వర్డ్ డిప్లాయ్డ్ ఇంజనీరింగ్ (ఎఫ్డీఈ) ప్రాక్టీషనర్ ప్రోగ్రామ్' పేరిట 3 నెలల ఆన్‌లైన్ సర్టిఫికెట్ కోర్సును ప్రారంభించింది. ఇందుకు సంబంధించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రస్తుతం కొనసాగుతోంది. ఈ కోర్సు 2026 డిసెంబర్ 5న ప్రారంభం కానుంది. మొత్తం 13 వారాల పాటు సాగే ఈ ప్రోగ్రామ్‌లో 52 ఆన్‌లైన్ సెషన్లు (156 గంటల లైవ్ క్లాసులు) ఉంటాయి. ఆన్‌లైన్ తరగతులతో పాటు తెలంగాణలోని సంగారెడ్డి జిల్లా కంది వద్ద ఉన్న ఐఐటీ హైదరాబాద్ క్యాంపస్‌లో మూడు ఐచ్ఛిక (ఆప్షనల్) క్యాంపస్ సెషన్లలో పాల్గొనే అవకాశం కూడా కల్పిస్తున్నారు. ఆసక్తి గల అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏఐ ప్రాజెక్టులను కేవలం ప్రయోగాల దశకే పరిమితం చేయకుండా, వాటిని కంపెనీల సాఫ్ట్‌వేర్, డేటాబేస్, వ్యాపార ప్రక్రియలతో ఎలా అనుసంధానించాలో ఈ కోర్సులో సమగ్రంగా నేర్పిస్తారు. ఏజెంటిక్ ఏఐ వ్యవస్థలు, వర్క్‌ఫ్లో ఆటోమేషన్, ఏపీఐల అనుసంధానం వంటి కీలక అంశాలపై ప్రాక్టికల్ ప్రాజెక్టుల ద్వారా శిక్షణ ఇస్తారు. ఐఐటీ హైదరాబాద్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన అధ్యాపకులు డాక్టర్ ప్రవీణ్ తమ్మన, డాక్టర్ ఆశిష్ మిశ్రా, డాక్టర్ అనుపమ్ సంఘీ, డాక్టర్ అభిజిత్ దాస్ ఈ ప్రోగ్రామ్‌కు నేతృత్వం వహిస్తుండగా, ఎన్.వి.ఎస్.ఎస్. కౌండిన్య ఇండస్ట్రీ లీడ్‌గా వ్యవహరిస్తున్నారు. సాఫ్ట్‌వేర్, డేటా ఇంజనీరింగ్ రంగాల్లో 2 నుంచి 3 ఏళ్ల అనుభవం ఉన్న ప్రొఫెషనల్స్‌కు ఈ కోర్సు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని సంస్థ తెలిపింది. విజయవంతంగా కోర్సు పూర్తి చేసిన వారికి ఐఐటీ హైదరాబాద్ ధ్రువపత్రం అందజేస్తుంది.

వైద్యారోగ్య శాఖలో భారీగా ఉద్యోగాలు

మొదటిపేజీ తరువాయి..

వచ్చిన వెంటనే దశలవారీగా నోటిఫికేషన్లు విడుదల చేసేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తోంది. ఈ నియామక ప్రక్రియను తెలంగాణ మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు (ఎంఆర్‌బీ) ద్వారా చేపట్టనున్నారు. అయితే జూనియర్ అసిస్టెంట్ పోస్టులను మాత్రం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ద్వారా భర్తీ చేయనున్నట్లు తెలుస్తోంది. దీంతో వైద్య, ఆరోగ్య రంగంలో ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న అభ్యర్థుల్లో ఆశలు పెరుగుతున్నాయి. వైద్యారోగ్య శాఖలో గుర్తించిన 2,929 ఖాళీల్లో 996 పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ ఇప్పటికే అనుమతి ఇచ్చింది. వీటిలో పలు విభాగాలకు చెందిన ఉద్యోగాలు ఉన్నాయి. ముఖ్యంగా సివిల్ అసిస్టెంట్ సర్జన్, ఆయుష్ ఫార్మసిస్ట్, టెక్నీషియన్ పోస్టులు అధికంగా ఉన్నాయి. ఈ ఉద్యోగాలను తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టీవీవీపీ), ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్, వైద్య విద్య సంచాలకుల కార్యాలయం (డీఎంఈ), ఆయుష్, ఎంఎన్‌జే, ఐపీఎం వంటి విభాగాల్లో భర్తీ చేయనున్నారు. ఆర్థిక శాఖ అనుమతి లభించిన నేపథ్యంలో ఈ పోస్టులకు సంబంధించిన నియామక ప్రక్రియను ప్రారంభించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. మిగిలిన 1,933 పోస్టుల భర్తీకి ఇంకా ఆర్థిక శాఖ ఆమోదం రావాల్సి ఉంది. వీటిలో వైద్యులు, బోధనా సిబ్బంది, నర్సింగ్, ఇతర పరిపాలనా విభాగాలకు సంబంధించిన ఉద్యోగాలు ఉన్నాయి. వీటితో పాటు ప్రజారోగ్య సంచాలకుల పరిధిలో 134, వైద్య విద్య సంచాలకుల పరిధిలో 288 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులను కూడా భర్తీ చేయాలని ప్రతిపాదించారు. ఆర్థిక శాఖ నుంచి అనుమతులు వచ్చిన తర్వాత పోస్టులవారీగా ఖాళీలను ఖరారు చేసి నోటిఫికేషన్లు విడుదల చేయనున్నారు. ఈ నియామకాల్లో ఎక్కువ పోస్టులను మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు భర్తీ చేయనుండగా.. జూనియర్ అసిస్టెంట్ పోస్టుల నియామక బాధ్యతను టీజీపీఎస్సీకి అప్పగించనున్నారు. దీంతో సంబంధిత ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తున్నారు. మరోవైపు.. వైద్యారోగ్య శాఖలో ఇప్పటికే 2,711 పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది. వీటిలో ఆరోగ్య కుటుంబ సంక్షేమ కమిషనర్ పరిధిలోని 1,931 ఎంపీహెచ్‌ఏ (మహిళ) పోస్టుల నియామకాలు దాదాపు పూర్తయ్యాయి. త్వరలోనే తుది ఎంపిక జాబితా విడుదలయ్యే అవకాశం ఉంది. అలాగే ఫార్మసిస్ట్ గ్రేడ్-2కు సంబంధించిన 732 పోస్టుల నియామకాలు కూడా చివరి దశకు చేరుకున్నాయి. సాంకేతిక కారణాలతో ఈ ప్రక్రియలో కొంత జాప్యం జరిగినట్లు తెలుస్తోంది. మరోవైపు 48 డెంటల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల భర్తీకి కూడా ఎంపిక ప్రక్రియ కొనసాగుతోంది.

భైంసాలో ఘనంగా సదర్ ఉత్సవాలు

వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రామారావ్ పటేల్







బాసర నవంబర్ 10 (ప్రజా జ్యోతి) : భైంసా పట్టణంలోని గణేష్ నగర్ లో సోమవారం రాత్రి కిసాన్ సదర్ కమిటీ ఆధ్వర్యంలో సదర్ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ఎమ్మెల్యే రామారావ్ పటేల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులు తమ దున్నపోతులను అందంగాలంకరించి, వాటిచే విన్యాసాలు చేయించడంతో కార్యక్రమం, ఉత్సాహభరితంగా ఆసక్తికరంగా కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామారావ్ పటేల్, మున్సిపల్ చైర్మన్ తుమ్మెల దత్తాత్రి, కౌన్సిలర్లు, ఇద్రిజ్ బేగ్ లు మాట్లాడుతూ సదర్ ఉత్సవాల నిర్వహించడం అభినందనీయమన్నారు. ఉత్సవాలకు వచ్చే సంవత్సరం నుండి మున్సిపల్ పాలకవర్గం తరపున ఏర్పాట్లు చేస్తామని వెల్లడించారు. భైంసాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, మాస్టర్ ప్లాన్ పై అపోహలు నమ్మవద్దని, వారు ఎంఐఎం పార్టీపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కొందరు ఎంఐఎం పార్టీకి తొత్తులుగా మారి అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆ ప్రచారాలను తిప్పికొట్టాల్సిన అవసరమందన్నారు. అనంతరం రైతులను నాయకులను సన్మానించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

లఖంపూర్‌లో దండారి సంబరాలు..

ఆదివాసీలకు ఆర్థిక సహాయ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే!



నెరడిగొండ, నవంబర్ 10 (ప్రజాజ్యోతి) : తెలంగాణలో గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు, కళలను ప్రోత్సహించేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చారని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. మండలంలోని లఖంపూర్ గ్రామంలో దండారి ఉత్సవాల నిర్వహణ నిమిత్తం మంజూరైన ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కులను ఆయన ఐటీడీఏ పీవోతో కలిసి ఆదివాసీలకు అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆదివాసీల ఆచార వ్యవహారాలు, దండారి వంటి ప్రాచీన సంప్రదాయ కళారూపాలను భావితరాలకు అందించాలనే సత్సంకల్పంతో గత ప్రభుత్వం విశేష ప్రోత్సాహక చర్యలు చేపట్టిందని గుర్తుచేశారు. గిరిజనుల సంస్కృతి మన తెలంగాణ సాంస్కృతిక వారసత్వంలో అంతర్భాగమని పేర్కొన్నారు. దండారి ఉత్సవాలు ఆదివాసీల ఐక్యతకు, గొప్ప కళా వైభవానికి ప్రతీకలని కొనియాడారు. గిరిజన సంప్రదాయాల పరిరక్షణకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు, ఆదివాసీ పెద్దలు పాల్గొన్నారు.

ఎండిపోయిన పంటలను పరిశీలించిన జలసాధన సమితి, మానవ హక్కుల వేదిక నాయకులు



జన్నారం, నవంబర్ 10 (ప్రజాజ్యోతి) : కడం నీరందక జన్నారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ఎండిపోయిన పంటలను మంగళవారం రోజున తెలంగాణ జలసాధన సమితి కన్వీనర్ నైనాల గోవర్ధన్, మానవ హక్కుల వేదిక మంచిర్యాల జిల్లా నాయకుడు రెడ్డి మల్ల ప్రకాశం లు గ్రామ రైతులతో కలిసి పరిశీలించారు. ప్రతి ఎకరానికి దాదాపు 35 వేల రూపాయల ఖర్చు వెచ్చించి పంటలు వేశారని కానీ కడెం ప్రాజెక్టు నుండి నీటి విడుదలను ఆపివేయడంతో,నీరందక పంటలు ఎండి రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తంచేశారు. ఎండిపోయిన ప్రతి ఎకరానికి ప్రభుత్వం 40 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా కడం ప్రాజెక్ట్ నుండి నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఎల్‌నినో ప్రభావంతో కరువు పరిస్థితులు.. రైతులను ఆదుకోవాలి

- దేశవ్యాప్తంగా నదుల అనుసంధానం చేపట్టాలి..
- మంచిర్యాల జిల్లాకు ఎల్లంపల్లి నుంచి 20 టీఎంసీల సాగునీరు కేటాయించాలి
- తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును యుద్ధప్రాతిపదికన నిర్మించాలి
- సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్
- మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో భారీ ధర్నా





మంచిర్యాల, 10, నవంబర్ (ప్రజాజ్యోతి) : ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో కరువు పరిస్థితులు ఏర్పడి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వ్యవసాయ రంగాన్ని కాపాడేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే సమగ్ర నీటి విధానాన్ని అమలు చేయాలని సీపీఐ మంచిర్యాల జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ డిమాండ్ చేశారు. మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా నదుల అనుసంధానం చేపట్టి ప్రతి ప్రాంతానికి సాగు, తాగునీరు అందించేలా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని కోరారు. మంచిర్యాల జిల్లాలో వ్యవసాయానికి సాగునీటి కొరత లేకుండా ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి 20 టీఎంసీల సాగునీరు కేటాయించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణాన్ని యుద్ధప్రాతిపదికన చేపట్టి, పెండింగ్‌లో ఉన్న నీటిపారుదల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని కోరారు. వర్షాభావ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావం వంటి ప్రకృతి వైపరీత్యాలను ముందుగానే అంచనా వేసి రైతులను ఆదుకునేలా ప్రభుత్వాలు ముందుచూపుతో వ్యవహరించాలని అన్నారు. నీటి ఎద్దడిని నివారించేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించి, అందుబాటులో ఉన్న సాగునీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. కరువు పరిస్థితులను ఆసరాగా చేసుకొని రైస్ మిల్లర్లు, ట్రేడర్లు బియ్యం ధరలను అధికంగా పెంచుతూ సామాన్య ప్రజలపై అదనపు భారాన్ని మోపుతున్నారని విమర్శించారు. బియ్యం ధరల పెరుగుదలను తక్షణమే నియంత్రించడంతో పాటు కృత్రిమ కొరత సృష్టించే వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు పంట నష్టపరిహారం, సాగునీటి సౌకర్యం, అవసరమైన వ్యవసాయ సహాయం అందించాలని, సామాన్య ప్రజలకు నిత్యావసర సరుకులు అందుబాటు ధరల్లో లభించేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయా సమస్యల పరిష్కారం కోరుతూ అదనపు కలెక్టర్ వడ్డాల రాములుకు సీపీఐ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి మంచిర్యాల జిల్లా రైతుల సాగునీటి సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ధర్నాలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు మేకల దాసు, రేగుంట చంద్రశేఖర్, జోగుల మల్లయ్య, బొల్లం పూర్ణిమ, ఇప్పకాయల లింగయ్య; జిల్లా కార్యవర్గ సభ్యులు కలిందర్ అలీ ఖాన్, కారుకూరి నగేష్, లింగం రవి, దాగం మల్లేష్, మిట్టపల్లి శ్రీనివాస్, రేగుంట చంద్రకళ, చిప్ప నర్సయ్య; మండల కార్యదర్శులు కొండు బానేష్, బొంతల లక్ష్మీనారాయణ, వసం సత్యనారాయణ, మేదరి దేవావరం, అందే పురుషోత్తం, దేవి పోచన్న, కామేర దుర్గరాజ్, తిలక్ అంబేద్కర్ పాల్గొన్నారు. అలాగే సీపీఐ జిల్లా సమితి సభ్యులు మిట్టపల్లి పౌలు, మామిడి గోపి, కొట్టే కిషన్ రావు, మొగిలి లక్ష్మణ్, గుండా చంద్ర మాణిక్యం, మేకల రాజేశం, జాడి పోషం, చాడా మహేందర్ రెడ్డి, కాదండి సాంబయ్య, ఎగుడ మొండి తదితరులు పాల్గొన్నారు.

పత్తి చేనుపై పందుల దాడి.. కాపలా కాస్తున్నా తప్పని నష్టం!

- నేరడిగొండ మండలం నాగమల్య గ్రామంలో అడవి పందుల బీభత్సం
- మూడు ఎకరాల్లో ధ్వంసమైన పంట.. ఆదుకోవాలని ప్రభుత్వానికి వేడుకోలు



నేరడిగొండ నవంబర్ 10 (ప్రజాజ్యోతి) : ఆరుగాలం కష్టపడి, అప్పులు చేసి పండించిన పంట చేతికొచ్చే సమయానికి కళ్లముందే నాశనం కావడంతో ఆ రైతు ఆవేదన అంబంటంటింది. అడవి పందుల దాడికి గురై సర్వం కోల్పోయిన వైనం అందరినీ కలచివేస్తోంది.

నేరడిగొండ మండలం నాగమల్య గ్రామ శివారులో చోటుచేసుకున్న ఈ ఘటన వివరాల్లోకి వెళితే.. గ్రామానికి చెందిన రైతు గోడ్డం అమృత్ తనకున్న 10 ఎకరాల భూమిలో పత్తి సాగు చేశారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు మరియు కూలీల ఖర్చుల నిమిత్తం వేలాది రూపాయలు అప్పులు చేసి పెట్టుబడి పెట్టారు. పంట బాగా పండడంతో, పత్తి ఏరుకుని అమ్మి అప్పులు తీర్చుకోవచ్చని ఎన్నో కలలు కన్నారు. అయితే, పత్తి కాయలు పగిలి ఏరుకునే దశకు చేరుకున్న తరుణంలో రాత్రి సమయంలో అడవి పందుల గుంపు ఒక్కసారిగా పొలంలోకి చొరబడింది. సుమారు మూడు ఎకరాల విస్తీర్ణంలో పత్తి మొక్కలను తొక్కివేయడంతో పాటు, కొమ్మలను విరిచి పంటను పూర్తిగా నేలపాలు చేశాయి. తెల్లవారేసరికి పొలానికి వెళ్లి చూసిన రైతు అమృత్.. తన కష్టమంతా బూడిదైన తీరును చూసి కన్నీరుమున్నీరయ్యారు.

పరిహారమిచ్చి ఆదుకోవాలి.. : "పెట్టుబడి కోసం తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలో అర్థం కావడం లేదు. ఎంతో ఆశతో సాగు చేసిన పంట ఒక్క రాత్రిలో నాశనమైంది. ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి నా పొలాన్ని పరిశీలించి, నష్టపరిహారం అందించి ఆదుకోవాలి" అని బాధితుడు గోడ్డం అమృత్ వాపోయారు.

నాగమల్య గ్రామ శివారులో అడవి పందుల బెదద తీవ్రమైందని, రాత్రింబవళ్లు కాపలా కాస్తున్నప్పటికీ పంటలను కాపాడుకోలేకపోతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పార్కింగ్ సదుపాయం లేకుండా షాపింగ్ మాల్స్ నిర్వహణపై చర్యలు తీసుకోవాలి

బీజేపీ కౌన్సిలర్ల డిమాండ్



నిర్మల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 10, (ప్రజాజ్యోతి) : నిర్మల్ జిల్లా కేంద్రంలో పార్కింగ్ సదుపాయం లేకుండా కొనసాగుతున్న షాపింగ్ మాల్స్‌పై చర్యలు తీసుకోవాలని బీజేపీ కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతు ఇటీవల పట్టణంలో చెన్నై, చందన బ్రదర్స్, మాంగళ్య తదితర భారీ షాపింగ్ మాల్స్ ప్రారంభమయ్యాయని తెలిపారు. అయితే ఆయా మాల్స్‌లో సరైన పార్కింగ్ సదుపాయం లేకపోవడంతో వినియోగదారులు తమ వాహనాలను రహదారులపైనే నిలుపుతున్నారని ఆరోపించారు. దీంతో ప్రధాన రహదారులపై నిత్యం ట్రాఫిక్ అంతరాయం ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.

పార్కింగ్ సదుపాయం కల్పించకుండానే భారీ షాపింగ్ మాల్స్‌కు అనుమతులు ఎలా మంజూరు చేశారని అధికారులను ప్రశ్నించారు. సంబంధిత మాల్స్ యాజమాన్యాలపై విచారణ జరిపి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తక్షణమే పార్కింగ్ ఏర్పాట్లు చేయించాలని విజ్ఞప్తి చేశారు. సమస్య పరిష్కారానికి అధికారులు స్పందించకపోతే బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గంజి రాజు, రావులవారి విట్టల్, జింక సూరి, కూన శశాంక్, శ్రీరామోజు నరేష్, సుభాష్ నాయక్, నాయకులు ధర్మాజీగారి ఈశ్వర్, అయ్యండ్ల సాత్విక్, ఓడిసెల అరుణ్ పాల్గొన్నారు.

అక్రెడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలి

- నిబంధనలు ఉల్లంఘిస్తే కార్డుల రద్దు తప్పదు - జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా





నిర్మల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 10, (ప్రజాజ్యోతి) : నిర్మల్ జిల్లాలో అక్రెడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియను ప్రభుత్వ నిబంధనల ప్రకారం పూర్తి పారదర్శకంగా చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు.

మంగళవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా అక్రెడిటేషన్ కమిటీ మూడో విడత సమావేశాన్ని కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అందిన దరఖాస్తులను పరిశీలించి, అర్హతలు, నిబంధనల అమలుపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య పరిరక్షణతో పాటు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందన్నారు. జర్నలిస్టులు వృత్తి నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతిరోజూ దినపత్రికల ప్రచురణ, హాజరు వివరాలు తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా కార్డులు పొందినట్లు గుర్తిస్తే వాటిని రద్దు చేస్తామని తెలిపారు. అక్రెడిటేషన్ కార్డులను దుర్వినియోగం చేయడం, వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కార్డులను వెనక్కి తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అక్రెడిటేషన్ కన్వీనర్ మెంబర్, డిపిఆర్ఓ.ఇ. విష్ణువర్ధన్, కమిటీ సభ్యులు అల్వాల హనుమంతు, రవీందర్, మహేష్, రాజేశ్వర్, అశోక్, నాగరాజు, వసీం, ప్రేమ్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మంచిర్యాల అభివృద్ధికి రూ.225 కోట్లతో బ్రిడ్జిలు, రహదారుల నిర్మాణం

- ఏడాదిలోపు పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తాం - మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు





మంచిర్యాల, 10, నవంబర్ (ప్రజాజ్యోతి) : మంచిర్యాల నగరంలో నూతన రహదారుల నిర్మాణం, రోడ్ల విస్తరణతో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడంతో పాటు ప్రమాదాల నివారణకు చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు స్పష్టం చేశారు. ఇందులో భాగంగా నగరంలోని రాళ్లపేట సమీపంలో రాళ్లవాగుపై రూ.23 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న బ్రిడ్జి పనులను మంగళవారం మేయర్ దర్ని మధుకర్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మంచిర్యాల నగరంలో సుమారు రూ.225 కోట్లతో బ్రిడ్జిల నిర్మాణం, నూతన రహదారుల విస్తరణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. లక్ష్మీనగర్ నుంచి రంగపేట వరకు, క్వారీ రోడ్డు నుంచి అండాలమ్మ కాలనీ వరకు నాలుగు వరుసల రహదారులను నిర్మించనున్నట్లు వెల్లడించారు. అక్కడి నుంచి పాత మంచిర్యాల వరకు ఆరు వరుసల రహదారి నిర్మాణం చేపట్టనున్నట్లు వివరించారు. నూతన రహదారుల నిర్మాణంతో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి రావడంతో పాటు ట్రాఫిక్ సమస్యలు, రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని పేర్కొన్నారు. ఈ పనులన్నింటినీ ఏడాదిలోపు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తోందని, అందులో భాగంగానే మంచిర్యాల పట్టణంలో సుందరీకరణతో కూడిన రహదారుల విస్తరణ పనులు చేపడుతున్నామని తెలిపారు. ఈ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి ఎమ్మెల్యే హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు చిట్ల సత్యనారాయణ, మంచిర్యాల నగర మేయర్ దర్ని మధుకర్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్, మంచిర్యాల జిల్లా ఐఎన్‌టీయూసీ అధ్యక్షులు పుదారి తిరుపతి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సల్ల మహేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆర్‌అండ్‌బీ, మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రంగపేట ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కరువును జాతీయ విపత్తుగా ప్రకటించాలి

- జిల్లాలోని అన్ని మండలాలను కరువు ప్రాంతాలుగా గుర్తించాలి
- రైతులు, వ్యవసాయ కూలీలను ఆదుకోవాలి: సీపీఐ నేత ఆత్మకూరి చిరంజీవి



ఆసిఫాబాద్, నవంబర్ 10 ప్రజా జ్యోతి : కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని జిల్లాలోని అన్ని మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆత్మకూరి చిరంజీవి డిమాండ్ చేశారు. కరువును జాతీయ విపత్తుగా ప్రకటించి రైతులు, వ్యవసాయ కూలీలను ఆదుకోవాలని కోరుతూ మంగళవారం సీపీఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడిన కరువు పరిస్థితుల వల్ల రైతాంగం, వ్యవసాయ రంగంపై ఆధారపడిన కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి యుద్ధప్రాతిపదికన కరువు సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. రైతులకు, ఉపాధి కోల్పోతున్న వ్యవసాయ కూలీలకు తక్షణ సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాళ్లపెల్లి దివాకర్ గౌడ్, భోగే ఉపేందర్, రఘు తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

- డిసెంబర్ 15 నుంచి నిరవధిక సమ్మెకు సిద్ధం
- ఎమ్మెల్యే కోవ లక్ష్మికి సమ్మె నోటీసు అందజేత



ఆసిఫాబాద్, నవంబర్ 10 ప్రజా జ్యోతి : ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మికి సమ్మె నోటీసు అందజేశారు. ప్రభుత్వం తమ డిమాండ్లపై స్పందించకపోతే డిసెంబర్ 15 నుంచి నిరవధిక సమ్మె చేపడతామని హెచ్చరించారు.

ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాజేందర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నిరంతరం వైద్య సేవలు అందిస్తూ ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల అమలులో ఆశా వర్కర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. అయినప్పటికీ వారికి కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత కల్పించకపోవడం విచారకరమన్నారు.

ఆశా వర్కర్లకు నెలకు రూ.18 వేల వేతనం, రెండో పీఆర్సీలో రూ.30 వేల కనీస వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేశారు. పీఎఫ్, ఈఎస్ఐ, రూ.50 లక్షల జీవిత బీమా, రిటైర్మెంట్ సమయంలో రూ.5 లక్షల ఆర్థిక సాయం, పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. ఆదివారం, పండుగ సెలవులతో పాటు క్యాజువల్, మెడికల్ సెలవులు మంజూరు చేయాలని, ఏఎన్ఎం, జీఎన్ఎం కోర్సులు పూర్తి చేసిన వారికి పదోన్నతులు కల్పించాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రకటించిన రెండు డీఏలను ఆశా వర్కర్లకు వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు.

ఆశా వర్కర్ల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే కోవ లక్ష్మిని కోరారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి నగరం పద్మ, కోశాధికారి లక్ష్మి, నాయకులు యేసుమని, సుమిత్ర, పద్మ, సరోజ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి వెయిట్ లిఫ్టింగ్‌లో ప్రతిభ కనబరిచిన విరాఘవేంద్రలికళాశాల విద్యార్థి



జన్నారం, నవంబర్ 10 (ప్రజాజ్యోతి) : జన్నారం మండల కేంద్రంలోని రాఘవేంద్ర కరిమల జూనియర్ కళాశాలలో ఇంటర్మీ డియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న కొట్టే అభిషేక్ జాతీయస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో ఏడవ స్థానం సాధించాడు. ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో రెండవ బహుమతి గెలుచుకొని జాతీయస్థాయికి ఎంపికై జాతీయస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఏడవ స్థానం సాధించినందుకు గాను రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ ఎర్ర చంద్రశేఖర్, కరస్పాండెంట్ ఎర్ర సంపత్ ఆ విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాఘవేంద్ర విద్యాసంస్థల్లో చదువుకునే విద్యార్థులను చదువు తో పాటు అన్ని రంగాలలో తీర్చిదిద్దడమే మా సంస్థ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మణ్, డీన్ హేమలత షిండే కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

మెరిట్ ఆధారంగా అర్హులైన అభ్యర్థుల ఎంపిక:జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు

వైద్య ఆరోగ్య శాఖలో ఎంపికైన 49 మందికి నియామక పత్రాలు అందజేత

గద్వాల నవంబర్ 10(ప్రజా జ్యోతి ప్రతినిధి): ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నియామకమైన అభ్యర్థులు బాధ్యతాయుతంగా, అంకితభావంతో విధులు నిర్వహించాలని జిల్లా



అదనపు కలెక్టర్ నర్సింగరావు సూచించారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో వివిధ విభాగాల్లో కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేయనున్న 49 పోస్టులకు మెరిట్ ఆధారంగా ఎంపికైన అర్హులైన అభ్యర్థులకు మంగళవారం ఐడీఓ సీలోని తన ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ నియామక పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తోందని తెలిపారు.నియామకాలు పొందిన అభ్యర్థులు తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా,అంకితభావంతో నిర్వహించాలని



సూచించారు.వైద్య ఆరోగ్య శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు.విధుల నిర్వహణలో సమయపాలన,క్రమశిక్షణ, సేవాభావం పాటించాలని సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రులు,ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించి,ప్రభుత్వ వైద్య వ్యవస్థపై ప్రజల్లో నమ్మకాన్ని మరింత పెంపొందించాలని కోరారు.జిల్లాలో మొత్తం 49 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయగా,జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) పరిధిలో 36 పోస్టులు,ఆయుష్ విభాగంలో 8 పోస్టులు,జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం పరిధిలో 5 పోస్టులు ఉన్నాయని అదనపు కలెక్టర్ వివరించారు.నోటిఫికేషన్ ప్రకారం అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించి, నిర్దేశిత అర్హతలు,మెరిట్ ఆధారంగా ఎంపిక ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. అభ్యర్థుల విద్యార్హతలు,ఇతర ధ్రువపత్రాలను పరిశీలించి,నిబంధనల మేరకు అర్హులైన వారిని ఎంపిక చేసి నియామక పత్రాలు అందజేసినట్లు పేర్కొన్నారు.ఈ నియామకాలతో జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ సేవలు మరింత బలోపేతం కావడంతో పాటు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు దోహదపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.నియామక పత్రాలు పొందిన అభ్యర్థులందరికీ అభినందనలు తెలియజేస్తూ,వృత్తిపరమైన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సంధ్య కిరణ్మయి,వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది,ఎంపికైన అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

భూ రీసర్వేలో తప్పులకు తావివ్వొద్దు

రైతుల సమక్షంలోనే భూముల హద్దుల గుర్తింపు
పారదర్శకంగా సర్వే పూర్తి చేయాలి: అదనపు కలెక్టర్ వినోద్ కుమార్

పనపర్తి ప్రతినిధి, నవంబరు 10 (ప్రజాజ్యోతి): భూ రీసర్వే పనులను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, పూర్తి పారదర్శకతతో పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం పెద్దమందడి మండలం వీరాయిపల్లి గ్రామంలో కొనసాగు



తున్న సమగ్ర భూ రీసర్వే పనులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. భూముల కొలతలు, సరిహద్దుల గుర్తింపు ప్రక్రియను పరిశీలించారు. సర్వే నంబర్ల వారీగా కొలతలు చేపట్టి, భూయజమానులు, రైతుల సమక్షంలోనే హద్దులను గుర్తించాలని సూచించారు. భవిష్యత్తులో భూ వివాదాలు తలెత్తకుండా సరిహద్దు రాళ్లను పక్కాగా ఏర్పాటు చేసి, వివరాలను డిజిటల్ విధానంలో నమోదు చేయాలన్నారు. రీసర్వే సమయంలో రైతుల నుంచి వచ్చే అభ్యంతరాలు, ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరించాలని ఆదేశించారు. భూ రికార్డుల్లో కచ్చితత్వం తీసుకురావడం, భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే సమగ్ర రీసర్వే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ ప్రక్రియ విజయవంతానికి రైతులు, ప్రజలు అధికారులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సర్వే, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

శ్రీ శ్రీ శ్రీ తిక్క వీరేశ్వర స్వామి ఆలయ ఆవరణలో అపరిశు భ్రత.. భక్తులు, వాకింగ్ కు ఇబ్బందులు!

మినీ వాటర్ ట్యాంకు పక్కనే మలవిసర్జన.. దుర్వాసనతో ప్రజల అవస్థలు!
ఆలయ పరిసరాల్లో చీకట్లు.. వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ప్రజల డిమాండ్!

ఆలంపూర్ నవంబర్ 10(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గంలోని అయిజ పట్టణంలోని శ్రీశ్రీశ్రీ తిక్క వీరేశ్వర స్వామి ఆలయ ఆవరణలో అపరిశుభ్రత సమస్యలు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. రాత్రి వేళల్లో కొందరు మద్యం సేవించి ఖాళీ సీసాలను పగలగొట్టి వదిలే







స్తుండటంతో ఉదయం వాకింగ్‌కు వచ్చే వారికి ప్రమాదం పొంచి ఉంది. అదేవిధంగా మరోవైపు ఆలయ పరిసరాల్లో, మినీ వాటర్ ట్యాంకు పక్కన బహిరంగ మలవిసర్జనతో దుర్వాసన వ్యాపిస్తోంది. సరైన లైట్లు లేక రాత్రి వేళల్లో చీకట్లు అలుముకుంటున్నాయి. అదేవిధంగాసంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఆలయ ఆవరణను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పగిలిన మద్యం సీసాలను తొలగించి, బహిరంగ మలవిసర్జనను అరికట్టి, విద్యుత్ స్తంభాలకు లైట్లు ఏర్పాటు చేయాలని అయిజ పట్టణ ప్రజలు కోరుతున్నారు.

ఎంపీ డికె. అరుణమ్మ ని, జిల్లా యువ నాయకురాలు డికె స్నిగ్ధారెడ్డిని ఘనంగా సన్మానించిన రెడ్డి సేవా సమితి సభ్యులు

ఆలంపూర్ నవంబర్ 10(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి): గద్వాల పట్టణంలోని డికె. బంగ్లాలో మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మను జిల్లా యువ నాయకురాలు డీకే స్నిగ్ధారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రెడ్డి సేవా సమితి నూతన సభ్యులు ఎంపీ డీకే అరుణమ్మ కి, డికె.స్నిగ్ధా రెడ్డి కి పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా





డికె.అరుణమ్మ నూతనంగా ఎన్నికైన సభ్యులకు అభినందనలు తెలియజేస్తూ, సమాజ సేవలో ముందుండాలని, ఐకమత్యంతో పనిచేస్తూ పేదలకు, నిరుపేదలకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా సమాజ అభివృద్ధికి సేవా సమితులు చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. అలాగే డికె. స్నిగ్ధారెడ్డి కూడా నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలని సూచించారు. అదేవిధంగా సమాజంలో ఐక్యత, సేవాభావం, పరస్పర సహకారం పెంపొందించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నూతన సభ్యులు నడిగడ్డ రెడ్డి సేవా సమితి అధ్యక్షులు పి. సురేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె. పరమేశ్వర్ రెడ్డి, ఉపాధ్యక్షులు హెచ్. మోహన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, కోశాధికారి అశోకుమార్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు మారుతి శ్రీనివాస్ రెడ్డి, సంస్కృతిక కార్యదర్శి నరసింహారెడ్డి.మీడియా ఇంచార్జీ .జగదీశ్వర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శులు దినేష్ రెడ్డి సూర్య ప్రకాష్ రెడ్డి నూతన కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్ రెడ్డి, మీనాకేతన్ రెడ్డి, ఏ శ్రీనివాస్ రెడ్డి, నరేంద్ర రెడ్డి, కె.శ్రీనివాస రెడ్డి, వై.తిరుమల్ రెడ్డి, బి.నర్సింహా రెడ్డి, బహదూర్ రెడ్డి, యశోధర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అనాకులం గోకులం గోశాలలో వైభవంగా గోపూజ,శ్రీ సూక్త హోమం

గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలి:రఘుప్రసన్న భట్

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, నవంబర్ 10 (ప్రజా జ్యోతి): హిందూ సంప్రదాయంలో ఆవును 'గోమాత'గా, సాక్షాత్తు మహాలక్ష్మి స్వరూపంగా భావిస్తూ కార్తీక మాసంలో గోపూజ



చేయడం వల్ల సకల పాపాలు తొలగిపోయి, అష్టైశ్వర్యాలు, సంతాన ప్రాప్తి, లక్ష్మీ కటాక్షం కలుగుతుందని వేద పండితులు యోగేష్ ఆచారి అన్నారు. మంగళవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలం పసుపుల గ్రామ సమీపంలో పచ్చని పంట పొలాల మధ్య ఉన్న అనాకులం గోకులం గోశాలలో కార్తీకమాసం సందర్భంగా గోపూజ గోవర్ధన పూజ,శ్రీ సూక్త హోమం వైభవంగా నిర్వహించారు.

అనాకులం గోకులం గోశాలను ప్రారంభించి 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గోశాల నిర్వాహకులు రఘుప్రసన్న భట్, రాధాకృష్ణ భట్,మోహన్ భట్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో వేద పండితులు యోగేష్ చార్యులచే గోశాలలో గోవర్ధన పూజ,శ్రీ సూక్త హోమ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించడం జరిగింది. అనంతరం నూతన పట్టు వస్త్రాలతో గోమాతలను అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇట్టి గోవర్ధన పూజ కార్యక్రమంలో మాజీ చిట్టెం రాంమోహన్ రెడ్డి పాల్గొని గోమాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శనం చేసుకున్నారు. ఇట్టి గోవర్ధన పూజా కార్యక్రమంలో భక్తులు, శ్రీ సరస్వతి శిశు మంది విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని గోమాతలను దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా వేద పండితులు యోగేష్ చార్యులు మాట్లాడుతూ పరమశివుడికి పవిత్ర మాసమైన ఈ కార్తీక మాసంలో గోమాతను పూజిస్తే 33 కోట్ల దేవతలను పూజించిన పుణ్య ఫలం కలుగుతుందని, ఈ మాసంలో గోపూజ చేయడం వల్ల సకల పాపాలు తొలగిపోయి,అష్టైశ్వర్యాలు,సంతాన ప్రాప్తి, లక్ష్మీ కటాక్షం కలుగుతుంది. మఖ్తల్ ప్రాంతంలో కొడంగల్



రఘుప్రసన్న భట్ కుటుంబ సభ్యులు 180 కి పైగా ఆవులతో గోశాలను నిర్వహిస్తూ ఈ ప్రాంత ప్రజలకు భక్తులకు గోమాతలను పూజించుకునే అవకాశం కల్పించడం అనేది వారి పూర్వజన్మ సుకృతం అని అన్నారు. అనాకులం గోకులం గోశాల నిర్వాహకులు కొడంగల్ రఘుప్రసన్న భట్ మాట్లాడుతూ గోశాలను ఏర్పాటు చేసిన నాటి నుండి గత 10 సంవత్సరాలుగా గోపూజ,శ్రీ సూక్త హోమ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని గోమాతల అనుగ్రహం ఈ ప్రాంత ప్రజలతో పాటు భారతీయులం దరిపై ఉండాలని,ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరడమేమనగా ఆవును జాతీయ జంతువుగా ప్రకటించాలని అలా ప్రకటించినప్పుడే భారతదేశంలో గోవద తగ్గి పూజించడం కొనసాగుతుందన్నారు. ఈ ప్రాంత ప్రజల సహకారంతో ఈ గోశాల దినదినం ప్రవర్ధనమవుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నరసింహ గౌడ్, చిన్న హనుమంతు,మారుతి గౌడ్, బొందలకుంట గ్రామ సర్పంచ్ శ్రావణ్,మారుతి మెగా స్టోర్ & మారుతి ఆప్టికల్స్, అనాకులం గోకులం గోశాల నిర్వాహకులు రఘుప్రసన్న భట్, రాధాకృష్ణ భట్,మోహన్ భట్ భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అదుపుతప్పి రోడ్డు పక్కన ఆగి ఉన్న బైకును ఢీకొట్టిన కారు

రెండు వాహనాలు ధ్వంసం.. తృటిలో తప్పిన పెను ప్రమాదం

ఆలంపూర్ నవంబర్ 10(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి): గద్వాల మండలం, కుర్వపల్లి గ్రామ సమీపంలో కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఆగి ఉన్న బైకును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు, బైకు



రెండూ తీవ్రంగా ధ్వంసమయ్యాయి. అలాగే ప్రమాదం జరిగిన సమయంలో బైక్‌పై ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. అలాగే రోడ్డు పక్కన వాహనాలు నిలిపే సమయంలో వాహనదారులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ఈ ఘటన మరోసారి గుర్తుచేస్తోంది.

తెలంగాణ చౌరస్తాలో క్రైస్తవుల నిరసన గర్జన.!

అరుణజ్యోతికి న్యాయం చేయాలంటూ ఐక్యంగా రోడ్డెక్కిన క్రైస్తవ సంఘాలు
లక్ష్మణ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్
మత స్వేచ్ఛకు భంగం కలిగిస్తే సహించేది లేదని స్పష్టీకరణ

మహబూబ్‌నగర్, నవంబర్ 10 (ప్రజా జ్యోతి బ్యూరో): క్రైస్తవుల మత విశ్వాసాలపై దాడులను సహించేది లేదని, బాధితురాలు అరుణ జ్యోతికి న్యాయం జరిగే వరకు తమ గళం వినిపిస్తామని క్రైస్తవ సంఘాలు స్పష్టం చేశాయి. అరుణజ్యోతిపై లక్ష్మణ్ అనే వ్యక్తి దాడికి పాల్పడినట్లు వచ్చిన



ఆరోపణలను నిరసిస్తూ మంగళవారం మహబూబ్‌నగర్‌లోని తెలంగాణ చౌరస్తాలో క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. వివిధ చర్చిలకు చెందిన పాస్టర్లు, క్రైస్తవ మైనారిటీ నాయకులు, సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాధితురాలికి సంఘీభావం ప్రకటించారు. ఇటీవల నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఈ ఘటనను తీవ్రంగా ఖండించిన మహబూబ్‌నగర్ పాస్టర్స్ ఫెలోషిప్ నాయకులు, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో ఇచ్చిన పిలుపు మేరకు క్రైస్తవ సంఘాలు ఏకమై తెలంగాణ చౌరస్తాలో నిరసన చేపట్టాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన మత స్వేచ్ఛను పరిరక్షించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ఎవరి మత విశ్వాసాలను వారు స్వేచ్ఛగా ఆచరించే హక్కును గౌరవించాలని, ఒకరి విశ్వాసాలను మరొకరు కించపర చడం లేదా దాడులకు పాల్పడటం సమాజంలో అశాంతికి దారితీస్తుందని అన్నారు. అరుణజ్యోతిపై జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న దాడి ఘటనపై పోలీసులు నిష్పక్షపాతంగా సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం తగిన చర్యలు చేపట్టాలని కోరారు. మతం ఏదైనా.. విశ్వాసం ఏదైనా ప్రతి ఒక్కరికీ సమాన గౌరవం, హక్కులు ఉండాలని నాయకులు పేర్కొన్నారు. మత సామరస్యం, సోదరభావం వెల్లివిరిసే సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. తమ హక్కుల పరిరక్షణ కోసం క్రైస్తవ సమాజం ఐక్యంగా, శాంతియుతంగా పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పాస్టర్స్ ఫెలోషిప్ చీఫ్ ప్యాట్రన్ రెవ. డాక్టర్ ఎస్. వరప్రసాద్, వైస్ చైర్మన్ బి.ఐ. జాకబ్, సెక్రటరీ జె.ఐ. దేవిడ్, కోశాధికారి టి.ఎ. స్టీఫెన్, క్రిస్టియన్ మైనారిటీ పట్టణ అధ్యక్షులు దాసరి శామ్యూల్ ప్రభాకర్, క్రిస్టియన్ జేఏసీ అధ్యక్షులు కాశపోగు ప్రసాద్, సుందర్ పాల్, పరంజ్యోతి, చర్చి కౌన్సిల్ సభ్యులు, పలువురు పాస్టర్లు, క్రైస్తవ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

సింగిల్ విండో వ్యవస్థనే చోరీ చేస్తున్న కాంగ్రెస్

డైరెక్టర్లను నామినేట్ చేస్తూ రైతుల ఓటు చోరీకి పాల్పడుతున్న ప్రభుత్వం
కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు వెంకట్రాములు ముదిరాజ్

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 10 (ప్రజా జ్యోతి): చీటికిమాటికి బిజెపి ప్రభుత్వం ఓట్ చోరీకి పాల్పడుతోందని ధర్నాలు చేస్తూ దేశాన్ని అస్థిర పరచాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో రైతుల ఓటు చోరీ చేస్తోందని ప్రజలను మభ్య పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహిస్తే గెలువలేమనే భయంతో అక్రమ మార్గంలో అధికారాన్ని చేజిక్కించుకోవాలని డైరెక్టర్లను నామినేట్ చేస్తూ సింగిల్ విండో చైర్మన్ పదవులను తమ పార్టీ ఖాతాలు వేసుకోవాలని రేవంత్ ప్రభుత్వం చూస్తోందని భారతీయ జనతా పార్టీ నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి జి.బలరామిరెడ్డి,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు వెంకట్రాములు ముదిరాజ్ విలేకరుల సమావేశంలో అన్నారు. మంగళవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ఓటు చోరీకి పాల్పడి అధికారంలోకి వచ్చిందని తప్పుడు ప్రచారం చేస్తూ ఢిల్లీలోనూ కేరళ తదితర ప్రాంతాలలో ధర్నాలు చేపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో చేస్తున్న పని ఏమిటి అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహిస్తే ప్రజలు చీకొడతారని స్పష్టంగా తెలిసిన కాంగ్రెస్ పెద్దలు తెలంగాణలో అక్రమ మార్గం ద్వారా అధికారంలోకి రావాలని అన్ని ప్రయత్నాలు చేస్తోందని విమర్శించారు. రైతుల ఓట్లను చోరీ చేసే అధికారం ఈ ప్రభుత్వానికి ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. వెంటనే ఈ విధానానికి స్వస్తి పలికి ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహించాలని లేనిపక్షంలో కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. రైతుల సభ్యత్వంతో ఏర్పడిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం గెలవలేక నామినేటి పద్ధతిని అనుసరిస్తున్నారని ఇది ఎంత మాత్రం న్యాయ సమ్మతం కాదని అన్నారు. ఈ ప్రభుత్వానికి గెలుస్తామన్న ధైర్యం ఉంటే సహకార సంఘంలో



సభ్యులతో ఎన్నికలు నిర్వహించి గెలవాలని డిమాండ్ చేశారు. దమ్ము లేని ప్రభుత్వం ఓటు చోరీ మార్గం ద్వారా గెలవడానికి ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్లో వ్యవసాయ సహకార సంఘాలకు రైతుల ద్వారా ఎన్నికలు నిర్వహిస్తున్నారని ఒకసారి ఆ రాష్ట్రాన్ని చూసి బుద్ధి తెచ్చుకోవాలని హితవు పలికారు. రైతుల ఓట్లను దొంగిలించి దొంగచాటుగా అధికారాన్ని కైవసం చేసుకోవాలని చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం తమ ధోరణి మార్చుకోవాలని హితవు పలికారు. ప్రజలంతా రేవంత్ ప్రభుత్వం అనుసరిస్తున్న తప్పుడు విధానాలను గమనిస్తున్నారని, సరైన సమయంలో సరైన బుద్ధి చెప్తారని, ఇది ముమ్మాటికి నిజం అని వారు అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కర్నె స్వామి,జిల్లా మైనారిటీ మోర్చా ప్రధాన కార్యదర్శి జావిద్, ఓ బి సి మోర్చా నాయకులు ఆడెం సత్యనారాయణ పాల్గొన్నారు.

జన్నప్పపల్లిలో భూ రీసర్వే పనులపై అదనపు కలెక్టర్ క్షేత్రస్థాయి పరిశీలన!

భూ రికార్డుల్లో తప్పులకు తావివ్వొద్దు.. అధికారులకు హరిప్రియ ఆదేశాలు

మహబూబ్‌నగర్, నవంబర్ 10 (ప్రజా జ్యోతి బ్యూరో): మహబూబ్‌నగర్ రూరల్ మండలం జన్నప్పపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూ రీసర్వే పనులను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె.ఎల్.బి. హరిప్రియ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మండల తహసీల్దార్‌తో కలిసి గ్రామంలో సర్వే పురోగతిని సమీక్షించారు. ఇప్పటివరకు పూర్తయిన సర్వే వివరాలు, ఇంకా చేపట్టాల్సిన పనుల వివరాలను రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రైవేటు వ్యవసాయ భూములు, ప్రభుత్వ భూముల విస్తీర్ణాలు, సరిహద్దులు, యాజమాన్య వివరాలను పరిశీలించారు. భూముల సర్వే నంబర్లు, విస్తీర్ణాలు, యాజమాన్య వివరాలు, భూముల వర్గీకరణ నమోదులో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకూడదని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో గుర్తించిన వివరాలను రెవెన్యూ రికార్డులతో సరిపోల్చి, వ్యత్యాసాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



సర్వే సమయంలో రైతులతో సమన్వయం చేసుకుంటూ వారి సందేహాలు, అభ్యంతరాలను రికార్డుల ఆధారంగా పరిష్కరించాలని తెలిపారు. భూ రీసర్వే ప్రక్రియను పారదర్శకంగా, కచ్చితత్వంతో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఖచ్చితమైన భూ రికార్డుల నిర్వహణతో భూ పరిపాలనలో పారదర్శకత పెరగడంతో పాటు భవిష్యత్తులో భూ సంబంధిత వివాదాలను నివారించవచ్చని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పరిశీలనలో తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, మండల సర్వేయర్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ

- విధులకు గైర్హాజరైన సిబ్బందిపై ఆగ్రహం

- ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరిక





పరకాల, నవంబర్ 10, (ప్రజాజ్యోతి) : పరకాల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయాన్ని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది హాజరు, విధుల నిర్వహణ తీరును పరిశీలించారు. హాజరు పట్టికను తనిఖీ చేయగా విధులకు గైర్హాజరైన అధికారులు, సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు. అధికారులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, కార్యాలయానికి వచ్చే ప్రతి దరఖాస్తును సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.అనంతరం పట్టణంలో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, రహదారుల నిర్వహణ, పట్టణ అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ తనిఖీలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కొత్తూరు గ్రామంలో ఘన వ్యర్థాల నిర్వహణపై వార్డు సభ్యులకు అవగాహన

- కొత్తూరు గ్రామాన్ని పరిశుద్ధరహిత గ్రామంగా తీర్చిదిద్దుతాం

- నాలుగు రకాల చెత్త వేరుచేయడంపై ప్రత్యేక దృష్టి





రాయపర్తి నవంబర్ 10, ప్రజా జ్యోతి : సుప్రీంకోర్టు మార్గదర్శకాలు మరియు ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనల (ఎస్ డబ్ల్యు ఎం–2026) ప్రకారం, వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొత్తూరు గ్రామంలో మంగళవారం ఘన వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని 9వ డ 10వ వార్డులో ఇంటింటికీ తిరిగి ప్రజలకు చెత్త సేకరణ మరియు దాని విభజనపై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమానికి స్వప్న సంతోష్ కందికట్ల ముఖ్య వక్తగా హాజరై, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలకు నాలుగు రకాల చెత్తను (తడి చెత్త, పొడి చెత్త, హానికరమైన/ప్రమాదకరమైన చెత్త మరియు సానిటరీ వ్యర్థాలు) వేర్వేరుగా ఎలా వేరుచేయాలో సవివరంగా వివరించారు. చెత్తను వేరుచేసి అందించడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సొంతం చేసుకోవచ్చని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గ్రామ కార్యదర్శి ఎండి ఆస్మా ఉప సర్పంచ్ చిప్ప శీను 9వ వార్డు సభ్యులు దొమ్మటి లలిత రమేష్ , 2వ వార్డు తాటికాయల నాగరాణి భాస్కర్ , 5వ వార్డు చిర్ర నాగరాజు , మాజీ సర్పంచ్ కందికట్ల స్వామి కారోబార్ కందికట్ల సురేష్ , పంచాయతీ సిబ్బంది తాటికాయల బాబు తాటికాయల భాస్కర్

కందికట్ల లైల గ్రామస్తులందరూ తడి, పొడి చెత్తను వేరుచేసి పంచాయతీ సిబ్బందికి అందించాలని, తద్వారా కొత్తూరు గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు.

కాజీపేటలో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌కు నేడు శంకుస్థాపన..

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేతుల మీదుగా ప్రారంభం..

- ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి..



హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 10 (ప్రజాజ్యోతి) : విద్యా రంగ అభివృద్ధికి మరో ముందడుగుగా కాజీపేటలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ (టీపీఎస్) నూతన భవన నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన జరగనుంది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేయనున్నారు. కాజీపేటలోని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ బాలుర వసతిగృహం ప్రాంగణంలో నిర్మించనున్న ఈ పాఠశాల శంకుస్థాపన కార్యక్రమానికి సంబంధించి హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి మంగళవారం ఏర్పాట్లను పరిశీలించారు. పాఠశాల నిర్మాణానికి ఎంపిక చేసిన స్థలాన్ని అధికారులతో కలిసి సందర్శించి, కార్యక్రమ నిర్వహణపై సమీక్షించారు. శంకుస్థాపన కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రముఖులు హాజరుకానున్న నేపథ్యంలో అవసరమైన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, టీఎస్‌డబ్ల్యూఐడీసీ ఈఈ అరుణ్ కుమార్, హనుమకొండ, కాజీపేట తహసీల్దార్లు రాజు, రవీందర్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

పరిమళించిన మానవత్వం

నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం



నల్లబెల్లి, నవంబర్ 10 (ప్రజాజ్యోతి) : మండలంలోని నాగరాజుపల్లి గ్రామంలో అనారో గ్యంతో మృతి చెందిన నిరుపేద పొడేటి ప్రకాశం కుటుం బానికి దాతలు అండగా నిలిచారు. కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉండి అంత్యక్రియలకు కూడా డబ్బుల్లేని దయనీయ స్థితిని స్థానిక హెచ్ఎం కర్ణకంటి రామ్మూర్తి. గీసుకొండకు చెందిన రిటైర్డ్ ఎస్‌బీఐ మేనేజర్, సామాజిక సేవకులు పెగళ్ళపాటి లక్ష్మినారాయణ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన లక్ష్మినారాయణ రూ. 5 వేల ఆర్థిక సాయం అందించగా. ఉపాధ్యాయులు రామ్మూర్తి, కూనమళ్ల రాజన్‌బాబు ఆ నగదును బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎరుకల రఘు, మద్ది మేడారం జాతర చైర్మన్ పబ్బు రాజేష్ గౌడ్, బైరి అశోక్, రమేష్, ముత్యాల రమేష్ బాబు, ఆకుల సతీష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

క్షేత్ర సందర్శనతో విద్యార్థులకు విజ్ఞాన వికాసం

పశువైద్యశాల, ఆరోగ్య ఉపకేంద్రాన్ని సందర్శించిన విద్యార్థులు





పర్వతగిరి, నవంబర్ 10 (ప్రజాజ్యోతి) : పుస్తకాల్లో చదివిన పాఠాలను ప్రత్యక్షంగా పరిశీలిస్తూ, ఆచరణాత్మక జ్ఞానాన్ని పెంపొందించుకునే లక్ష్యంతో మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ పర్వతగిరి పాఠశాల విద్యార్థులకు క్షేత్ర సందర్శన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులను స్థానిక పశువైద్యశాల, ఆరోగ్య ఉపకేంద్రానికి తీసుకెళ్లి అక్కడ అందించే సేవలను ప్రత్యక్షంగా వివరించారు. ముందుగా పశువైద్యశాలను సందర్శించిన విద్యార్థులకు పశువైద్యాధికారి రాజు ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవల గురించి వివరించారు. పెంపుడు జంతువులకు వచ్చే వివిధ రకాల వ్యాధులు, వాటి లక్షణాలు, నివారణ చర్యలు, అందించే చికిత్స విధానాలను తెలియజేశారు. విద్యార్థులు ఆసక్తిగా పలు ప్రశ్నలు అడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. అనంతరం ఆరోగ్య ఉపకేంద్రాన్ని సందర్శించగా ఆశా కార్యకర్త మమత ప్రజలకు అందిస్తున్న ఆరోగ్య సేవలు, గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య సంరక్షణలో ఆశా కార్యకర్తల పాత్ర, గ్రామస్థాయిలో వైద్య సేవల ప్రాధాన్యతను వివరించారు.

ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఏ.వెంకటరమ ణారెడ్డి మాట్లాడుతూ.. క్షేత్ర సందర్శనలు విద్యార్థుల్లో పరిశీలనా శక్తిని, ప్రశ్నించే తత్వాన్ని, ఆచరణాత్మక పరిజ్ఞానాన్ని పెంపొందిస్తాయని అన్నారు. పాఠ్యపుస్తకాల్లో నేర్చుకున్న విషయాలను నిజ జీవిత పరిస్థితులతో అనుసంధానం చేసుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లలితాదేవి, సుభాషిణి, నవీన్ కుమార్, ప్రసాద్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

కనీస మౌళిక వసతులు లేని వివేకానంద స్కూల్‌పై

చట్టరీత్య చర్యలు తీసుకోవాలి

డిఈఓకు వినతి పత్రం ఇచ్చిన బిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కాడపాక రాజశేఖర్ వర్మ



ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్(ప్రజాజ్యోతి) : ములుగు జిల్లా మల్లంపల్లి మండలంలో ఉన్న వివేకానంద హై స్కూల్‌లో విద్యాహక్కు చట్టాన్ని పాటించకుండా విద్యార్థుల విషయంలో ఇష్టారీతిన వ్యవహరిస్తోందని, విద్యార్థులకు సరిపడా మరుగుదొడ్లు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ (బిఎస్ఎఫ్)జిల్లా అధ్యక్షుడు కాడపాక రాజశేఖర్ వర్మ ఆరోపించారు. ఈ మేరకు వివేకానంద హైస్కూల్‌పై బిఏస్ఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం ములుగు జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వివేకా నంద హైస్కూల్‌లో కనీస మౌళిక వసతులు లేనందున చట్టరీత్య చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు సరిపడ తరగతి గదులు లేవని, వివేకానంద ప్రైవేట్ పాఠశాల ఆవరణలో పరిశుభ్రత లేకుండా పిచ్చి మొక్కలు పెరిగి ఉండడంతో విష సర్పాలు,తేళ్ళు,విష క్రిమి కీటకాలు వచ్చే ప్రమాదం ఉందని అన్నారు.వివేకా నంద స్కూల్ ఏర్పడి కొన్ని సంవత్సరాలు కావస్తున్న ఇప్పటివరకు ఫైర్ సేఫ్టీ కూడా లేదు.దీనివల్ల విద్యార్థుల ప్రాణాలు ప్రమాదంలో పడే అవకాశం ఉందని అన్నారు.విద్యార్థులకు విద్యను బోధించే ఉపాధ్యాయులకు(టెట్) క్వాలిఫై లేకుండానే విద్యార్థులకు విద్యను బోధిస్తున్నారు.విద్యార్థులకు కనీస వసతులు కల్పించలేని వివేకానంద హై స్కూల్ పై విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ (బిఎస్ఓ)జిల్లా అధ్యక్షుడు కాడపాక రాజశేఖర్ వర్మ కోరారు.ములుగు ఎంఈఓ కు పలుమార్లు ఈ విషయాన్ని చెప్పిన కూడా పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని అన్నారు.

విద్యాశాఖ ఉన్నత ధికారుల అండతోనే ఇలాంటి స్కూల్‌లు యథేచ్ఛగా,ఇష్టానుసారంగా నడుస్తున్నాయని అన్నారు. ఇలాంటి స్కూల్‌లపై తగిన చర్యలు తీసుకొని విద్యార్థుల బంగారు భవిష్యత్‌ను కాపాడాలని డిఈఓకు వినతిపత్రం అందజేసినట్లు పేర్కొన్నారు.

చల్లా పార్టీ మారుతున్నారంటూ

తప్పుడు ప్రచారం చేస్తే ఖబడ్దార్!

- **అసత్య వార్తలు సృష్టించి వాట్సాప్ గ్రూపుల్లో ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు..**
- **కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంపై ధర్మారెడ్డికి సంపూర్ణ విశ్వాసం..**
- **దామెర మాజీ వైస్ ఎంపీపీ జాకీర్ ఆలీ..**



హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 10 (ప్రజాజ్యోతి) : పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పార్టీ మారుతున్నారంటూ కొందరు కాంగ్రెస్, ఇతర పార్టీల నాయకులు చేస్తున్న ప్రచారాన్ని దామెర మాజీ వైస్ ఎంపీపీ జాకీర్ ఆలీ తీవ్రంగా ఖండించారు. చల్లా ధర్మారెడ్డిపై పరకాల నియోజకవర్గ ప్రజలకు ఉన్న ఆదరణను చూసి ఓర్వలేకనే కొందరు కావాలనే ఇలాంటి అసత్య ప్రచారాలకు తెరలేపుతున్నారని మండిపడ్డారు. ధర్మారెడ్డి పార్టీ మారుతున్నారంటూ వాట్సాప్ గ్రూపులు, సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని స్పష్టం చేశారు.

పార్టీ మారాల్సిన ఖర్మ ధర్మన్నకు ఏముంది? :

బీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్న చల్లా ధర్మారెడ్డికి పార్టీ మారాల్సిన అవసరం ఏముందని జాకీర్ ఆలీ ప్రశ్నించారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంపై, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై చల్లా ధర్మారెడ్డికి సంపూర్ణ విశ్వాసం ఉందని పేర్కొన్నారు. పార్టీ అధిష్టానం నాయకత్వంపై నమ్మకంతో, పార్టీ బలోపేతానికి కట్టుబడి పనిచేస్తున్న నాయకుడిగా ధర్మారెడ్డి కొనసాగుతున్నారని తెలిపారు. రాజకీయంగా ఎదుర్కోలేకనే కొందరు వ్యక్తులు పార్టీ మార్పు అంశాన్ని తెరపైకి తీసుకువచ్చి ప్రజల్లో అయోమయం సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

రాజకీయ లబ్ధి కోసమే అసత్య ప్రచారాలు :

రాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు సహజమని, అయితే వ్యక్తిగత రాజకీయ ప్రతిష్ఠను దెబ్బతీసే విధంగా నిరాధారమైన వార్తలను సృష్టించి ప్రచారం చేయడం ఎంతమాత్రం సమంజసం కాదని జాకీర్ ఆలీ అన్నారు.

రాజకీయ లబ్ధి కోసం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికారు. చల్లా ధర్మారెడ్డి పార్టీ మారుతున్నా రంటూ వస్తున్న ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని కోరారు.

వాట్సాప్ గ్రూపుల్లో తప్పుడు ప్రచారం చేస్తే చర్యలు తప్పవు :

ఇకనైనా ఇలాంటి అసత్య ప్రచారాలకు స్వస్తి పలకాలని జాకీర్ ఆలీ హెచ్చరించారు. చల్లా ధర్మారెడ్డి పార్టీ మారుతున్నా రంటూ తప్పుడు వార్తలను ఎవరు సృష్టిస్తున్నారు, ఎవరు వాట్సాప్ గ్రూపుల్లో పోస్టులు చేస్తున్నారు, ఎవరు వాటిని ఇతరులకు పంపిస్తూ ప్రచారం చేస్తున్నారనే విషయాలను పరిశీలిస్తామని తెలిపారు. సంబంధిత ఆధారాలతో బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు వెనుకాడబోమని హెచ్చరిం చారు. నిరాధారమైన ప్రచారాలతో రాజకీయ వాతావరణాన్ని కలుషితం చేయ వద్దని, వాస్తవాలు తెలుసుకోకుండా సోషల్ మీడియాలో వచ్చే వార్తలను ఇతరులకు ఫార్వర్డ్ చేయవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. చల్లా ధర్మారెడ్డి పార్టీ మారుతున్నారనే ప్రచారం అవాస్తవమని, కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంపై ఆయనకు పూర్తి విశ్వాసం ఉందని దామెర మాజీ వైస్ ఎంపీపీ జాకీర్ ఆలీ మరోసారి స్పష్టం చేశారు.

పర్వతగిరిలో రేపే మండల

సర్వసభ్య సమావేశం

- **ఎంపిడిఓ శంకర్ నాయక్**
- **30 అంశాలపై సమగ్ర సమీక్ష.. హాజరుకానున్న సర్పంచులు, మండల స్థాయి అధికారులు**



పర్వతగిరి, నవంబర్ 10 (ప్రజాజ్యోతి) : మండలంలోని గ్రామాల అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, వివిధ శాఖల పనితీరుపై సమీక్షించేందుకు రేపు 12 గురువారం ఉదయం 10 గంటలకు పర్వతగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నారు. ఈ మేరకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి మాలోత్ శంకర్ నాయక్ సమావేశ నోటీసులు జారీ చేశారు. మండలంలోని 33 గ్రామాల సర్పంచులు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు సమావేశానికి సకాలంలో హాజరుకావాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రతి 45 రోజులకు ఒకసారి మండల ప్రజా పరిషత్ సమావేశాలు తప్పనిసరిగా నిర్వహించాలనే నిర్ణయంలో భాగంగా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఆదేశాలు, మండల ప్రత్యేక అధికారి ఆమోదంతో సమావేశం నిర్వహించనున్నారు.

30 అంశాలపై చర్చ..: సమావేశ అజెండాలో మొత్తం 30 అంశాలను చేర్చారు. ప్రధానంగా గ్రామీణ తాగునీటి సరఫరా, వికాస్ జి రామ్ జి పథకం కింద గ్రామ పంచాయతీల అభివృద్ధి పనులు, పారిశుధ్యం, స్వచ్ఛ భారత్ మిషన్, ఎస్ డబ్ల్యూ ఎం రూల్స్–2026 అమలు, 16వ ఆర్థిక సంఘం నిధుల వినియోగం, గ్రామ పంచాయతీల సొంత ఆదాయ వనరుల పెంపు వంటి అంశాలపై చర్చించనున్నారు. అలాగే వీధి కుక్కల నియంత్రణ, ఎబిసి కేంద్రాల ఏర్పాటు, కోతుల సమస్య, వీధి దీపాల నిర్వహణ, వ్యవసాయం, విద్య, వైద్యం, మహిళా శిశు సంక్షేమం, పశుసంవర్ధక శాఖ, ఇందిరమ్మ ఇళ్లు, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ, మిషన్ భగీరథ, నీటిపారుదల శాఖల పనితీరుపై సమీక్షించనున్నారు. ఇందిరా క్రాంతి పథకం, సాంఘిక సంక్షేమం, బీసీ, ఎస్సీ, ఎస్టీ హాస్టళ్ల నిర్వహణ, ఎక్సైజ్, ఉద్యానవన, పట్టుపురుగుల పెంపకం, అటవీ, సహకార, మత్స్య శాఖల కార్యక్రమాలు కూడా చర్చకు రానున్నాయి.

పెండింగ్ సమస్యలకు పరిష్కారం దొరికేనా..? : మండలంలోని గ్రామాల్లో నెలకొన్న తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్యుత్, విద్య, వైద్యం తదితర సమస్యలపై సర్పంచులు తమ గ్రామాల తరఫున అధికారుల దృష్టికి తీసుకెళ్లే అవకాశం ఉంది. ప్రభుత్వ నిధుల వినియోగం, అభివృద్ధి పనుల పురోగతి, పెండింగ్ పనులు, సంక్షేమ పథకాల అమలుపై అధికారులు స్పష్టమైన నివేదికలు సమర్పించాలని ప్రజాప్రతినిధులు కోరుతున్నారు. ఈ సమావేశంలో కేవలం సమీక్షలకే పరిమితం కాకుండా సమస్యల పరిష్కారానికి నిర్దిష్ట గడువులు విధించి, గ్రామాల అభివృద్ధికి కార్యాచరణ రూపొందిస్తారా అన్నది ఆసక్తికరంగా మారింది.

కార్తీక మాస అన్నదాన కార్యక్రమం ప్రారంభం

- ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి






పరకాల, నవంబర్ 10, (ప్రజాజ్యోతి): పరకాల పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ భవానీ కుంకుమేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన వితరణ కార్యక్రమాన్ని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీక మాసం పరమ పవిత్రమైనదని, ఈ మాసంలో అన్నదానం చేయడం ఎంతో పుణ్యప్రదమని అన్నారు. భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు.

ఆలయ అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. కార్తీక మాసంలో ప్రతిరోజూ అన్నదాన కార్యక్రమం నిర్వహించేందుకు ముందుకొచ్చిన ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గుంటూరు పల్లె అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికమగ సందర్శించిన సర్పంచ్ కందికట్ల స్వప్న సంతోష్





రాయపర్తి, నవంబర్ 10, ప్రజా జ్యోతి : వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొత్తూరు గ్రామ పరిధిలోని గుంటూరు పల్లె అంగన్వాడీ కేంద్రాన్ని మంగళవారం గ్రామ సర్పంచ్ స్వప్న సంతోష్ కందికట్ల ఆకస్మికంగా సందర్శించారు.

ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్ర నిర్వహణ, పిల్లల హాజరు మరియు పోషకాహార పంపిణీ తీరును సర్పంచ్ పరిశీలిం చారు. అనంతరం సర్పంచ్ స్వప్న సంతోష్ మాట్లాడుతూ – గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, 0 నుండి 3 సంవత్సరాల పిల్లలకు అలాగే 3 నుండి 6 సంవత్సరాల పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని క్రమం తప్పకుండా, నాణ్యతా ప్రమాణాలకు లోబడి అందించాలని సిబ్బందికి సూచించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా లబ్ధిదారులంద రికీ సంపూర్ణ ఆరోగ్య సేవలు అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పెరికిడు సెక్టార్ ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి, గ్రామ కార్యదర్శి ఎండీ అస్మా, అంగన్వాడీ టీచర్ విజయ కుమారి, గ్రామ కారోబార్ కందికట్ల సురేష్, గర్భిణీస్త్రీలకు, బాలింతలకు, చిన్నపిల్లలు గ్రామస్తులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోలీస్ క్రికెట్ పోటీల్లో సత్తా చాటాలి

వరంగల్ పోలీస్ జట్టుకు సీపీ ఎన్.శ్వేత శుభాకాంక్షలు



హన్మకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 10, (ప్రజా జ్యోతి): రాష్ట్రస్థాయి పోలీస్ క్రికెట్ పోటీల్లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ జట్టు ఉత్తమ ప్రతిభ కనబరిచి సత్తా చాటాలని పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత, ఐపీఎస్ ఆకాంక్షించారు. ఈ నెల 17 నుంచి 19వ తేదీ వరకు హైదరాబాద్‌లోని ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న ఐదో రాష్ట్రస్థాయి పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్--2026లో పాల్గొనేందుకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ తరఫున క్రికెట్ జట్టును ఎంపిక చేశారు. ఈ జట్టుకు గీసుగొండ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ డి.విశ్వేశ్వర్ నాయకత్వం వహించనున్నారు.

ఈ సందర్భంగా ఎంపికైన జట్టు సభ్యులను సీపీ ఎన్.శ్వేత అభినందించారు. పోటీల్లో క్రీడాస్ఫూర్తితో ఆడి, అత్యుత్తమ ప్రతిభ కనబరిచి వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. జట్టు సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

మండలంలో నేడు విద్యుత్ అంతరాయం



నల్లబెల్లి, నవంబర్ 10 (ప్రజాజ్యోతి) : మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం విద్యుత్ సరఫరా నిలిచిపోనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ కృష్ణకాంత్ తెలిపారు.విద్యుత్ లైన్ల మరమ్మతు పనుల దృష్ట్యా బుధవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడనుందని ఆయన వెల్లడించారు.ప్రభావిత గ్రామాలు ఇవే.నల్లబెల్లి–లెంకాలపల్లి–రుద్రగూడెం– కొండాయలుపల్లె–నాగరాజుపల్లి–మామిండ్ల వీరయ్యపల్లి కాబట్టిపై గ్రామాల ప్రజలు ఈ విషయాన్ని గమనించి, విద్యుత్ శాఖ అధికారులకు సహకరించాలని ఏఈ కృష్ణకాంత్ కోరారు.

రైతులకు అండగా ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

ధాన్యం ధర క్వింటాల్‌కు రూ.3,500 తగ్గకుండా కొనుగోలుచేయాలంటూ రైస్ మిల్లర్లకు ఎమ్మెల్యే సూచన

అలాగే కొంటామంటూ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రకటన

మిర్యాలగూడ, నవంబర్ 10,(ప్రజాజ్యోతి):
మిర్యాలగూడ నియోజకవర్గంలో ధాన్యం ధరలు తగ్గించి కొనుగోలు చేస్తున్నా రంటూ రైతులు ఆందోళన వ్యక్తం చేయడంతో వెంటనే స్పందించిన మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బి ఎల్ ఆర్)రైతులకు అండగా నిలబడ్డారు మంగళవారం తన



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. రైతులకు నష్టం కలగకుండా ధాన్యం క్వింటాల్‌కు రూ.3,500 తగ్గకుండా కొనుగోలు చేయాలని రైస్ మిల్లర్లను ఎమ్మెల్యే హెచ్చరించారు.రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు, రైతులు ఆర్థికంగా నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.అనంతరం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మీడియా సమావేశం ఏర్పాటు చేసి, మిర్యాలగూడ నియోజకవర్గంలోని ప్రతి రైస్ మిల్లులో ధాన్యం క్వింటాల్‌కు రూ.3,500 తగ్గకుండా కొనుగోలు చేస్తామని స్పష్టం చేశారు.ధాన్యం నాణ్యత బాగుంటే రూ.3,500 కంటే ఎక్కువ ధర కూడా చెల్లిస్తామని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఆ ధర కంటే తగ్గించి కొనుగోలు చేయబోమని రైతులకు హామీ ఇచ్చారు. రైతుల ఆందోళనను వెంటనే గుర్తించి, రైస్ మిల్లర్లతో చర్చించి రైతులకు భరోసా కల్పించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి చొరవపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

చెరువుగట్టు దేవస్థానంలో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ప్రత్యేక పూజలు

నార్కట్ పల్లి, నవంబర్ 10 (ప్రజా జ్యోతి):
పవిత్ర కార్తీక మాసం సందర్భంగా సుప్రసిద్ధ పుణ్య క్షేత్రం శ్రీ పార్వతి జడల రామలిం గేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు



వీరేశం కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నకిరేకల్ నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, రైతులకు పంటలు సమృద్ధిగా పండాలని స్వామివారిని కోరారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే వేముల వీరేశం, మరియు వారి కుటుంబ సభ్యులను ఆశీర్వదించి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వారాల రమేష్, మాజీకాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య, వడ్డే భూపాల్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గాయం శ్యామ్ సుందర్ రెడ్డి, బింగి కొండయ్య, సర్పంచులు నేతకాని కృష్ణయ్య, ప్రజ్ఞాపురం, సత్యనారాయణ అర్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేసిన టూ వీలర్స్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్

భువనగిరి, నవంబర్ 10(ప్రజాజ్యోతి):
భువనగిరి పట్టణంలోని,టూ వీలర్ మెకానిక్ ఉడుత రఘుపతి అకాల మరణం చెందడం జరిగింది.వారి కుటుంబానికి భువనగిరి,మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్



ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి కుటుంబానికి సంఘం నుండి,23 వేల రూ.ఆర్థిక సాయం అందజేయడం జరిగింద.ఇట్టి కార్యక్రమంలో సిరిపంగా సుభాష్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,ఎస్.కె కాశీం రాష్ట్ర సహాయ కార్యదర్శి, కులను సతీష్ రాష్ట్ర సహాయ కార్యదర్శి, దండ బోయిన గణేష్ రాష్ట్ర సహాయ కార్యదర్శి, చాట్ల జనార్దన్ పట్టణ అధ్యక్షులు ముద్దం రాజు యాదవ్ పట్టణ ఉపాధ్యక్షులు మాదాస్ వినోద్,గీస కృష్ణ పశుల మధు,ఎస్కే మునీర్ రేపాక నాగరాజు ఉడుత పాండు,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

నామవరంలో బాధిత కుటుంబాలకు కీసర సంతోష్ రెడ్డి పరామర్శ

మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు

గాయపడిన, అనారోగ్యంతో బాధపడుతున్న నాయకులకు పరామర్శ

మోతె నవంబర్10 (ప్రజాజ్యోతి):
మండల పరిధిలోని నామవరం గ్రామంలో ఇటీవల మృతి చెందిన స్వర్గీయ ఏలేటి వెంకట్ రెడ్డి, స్వర్గీయ బైరి కౌసల్య కుటుంబాలను మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి పరామర్శించారు. వారి చిత్రపటాలకు పూలు సమర్పించి ఘనంగా నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం ఇటీవల ఘర్షణలో గాయపడిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బొక్క చంద్రారెడ్డిని, కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న అదే గ్రామానికి చెందిన తాటికొండ శ్రీనివాస్ రెడ్డిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్,వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



చిన్న వయసులోనే తండ్రికి తలకొరివి పెట్టిన ఆడబిడ్డను చూసి చలించిపోయిన దైద రవీందర్

తాటి వెంకన్న కుటుంబానికి రూ.5 వేల తక్షణ ఆర్థిక సహాయం అందజేత

నల్లగొండ నవంబర్ 10 (ప్రజా జ్యోతి ప్రతినిధి):
కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త తాటి వెంకన్న మృతితో విషాదంలో మునిగిన కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ పరామర్శించారు. కట్టంగూరు మండలం బొల్లెపల్లి గ్రామానికి చెందిన తాటి వెంకన్న భౌతికకాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం తక్షణ ఆర్థిక సహాయంగా రూ.5,000 అందజేశారు. ముఖ్యంగా చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయి, తండ్రికి తలకొరివి పెట్టి అంత్యక్రియలు నిర్వహించిన కుమార్తెను చూసి దైద రవీందర్ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. ఆ కుటుంబం పడుతున్న బాధను చూసి చలించిపోయారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "తాటి వెంకన్న కుటుంబానికి కలిగిన ఈ విషాదం తీరని లోటు. చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయి అంత్యక్రియలు నిర్వహించిన ఆడబిడ్డ పరిస్థితి హృదయాన్ని కలచివేసింది. ఆ కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని



కోరుకుంటున్నాను. ఈ కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ తరఫున, వ్యక్తిగతంగా ఆ కుటుంబానికి అండగా ఉంటాను" అని భరోసా ఇచ్చారు. కష్టకాలంలో బాధిత కుటుంబానికి అండగా నిలిచి తక్షణ ఆర్థిక సహాయం అందజేయడం ద్వారా దైద రవీందర్ మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గార్లపాటి రవీందర్ రెడ్డి, బొల్లెపల్లి సర్పంచ్ వల్లపు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ జంజిరాల



వెంకన్న, మాజీ ఎంపీటీసీ శీను, రవీందర్ రెడ్డి, వార్డు నెంబర్ ముసం యాదగిరి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతు పండించిన ధాన్యం కొనలేని కాంగ్రెస్ ప్రభుత్వం.. రైతులకు ఏం భరోసా ఇస్తుంది!

15 రోజులుగా కొనుగోలు కేంద్రాల వద్దే రైతుల పడిగాపులు

ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

యాసంగి సాగుపై స్పష్టమైన విధానం ప్రకటించాలి

రైతులను అప్పుల ఊబిలోకి నెట్టొద్దు.. తాటికొండ సీతయ్య డిమాండ్

తుంగతుర్తి, నవంబర్ 10 (ప్రజా జ్యోతి):
రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య తీవ్రస్థాయిలో విమర్శించారు. మంగళవారం మండల



కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ...ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి, రైతుల నుంచి ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండలంలోని పలు గ్రామాల్లో రైతులు తమ కష్టార్జితమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి కుప్పలుగా పోసి దాదాపు 15 రోజులుగా కొనుగోళ్ల కోసం ఎదురుచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోజులు గడుస్తున్నా కొనుగోలు కేంద్రాలు పూర్తిస్థాయిలో ప్రారంభించకపోవడం, అధికారులు కొనుగోళ్లపై స్పష్టత ఇవ్వకపోవడం రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందన్నారు. అకాల వర్షాలు, ప్రకృతి వైపరీత్యాల భయంతో రైతులు నిత్యం ధాన్యం కుప్పల వద్దే పడిగాపులు కాస్తున్నారని పేర్కొన్నారు.

మూడేళ్ల పాలనలో రైతులకు మిగిలింది అనిశ్చితి మాత్రమేనా?

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతాంగానికి ఇచ్చిన హామీలకు, క్షేత్రస్థాయిలో అమలవుతున్న విధానాలకు పొంతన లేదని సీతయ్య విమర్శించారు. ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలతో ఇప్పటికే ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు, ఇప్పుడు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందో లేదోనన్న అనుమానంతో ఆందోళన చెందుతున్నారని అన్నారు. రైతులకు భరోసా కల్పించాల్సిన ప్రభుత్వం వారిని కొనుగోలు కేంద్రాల వద్ద నిరీక్షించే పరిస్థితికి తీసుకురావడం దురదృష్టకరమన్నారు.

యాసంగి పంటపై స్పష్టత ఏది? రైతులకు ప్రత్యామ్నాయం చూపాలి!

యాసంగిలో వరి పంట సాగు చేయవద్దని సూచిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు, మరి రైతులు ఏ పంట సాగు చేయాలో, దానికి మార్కెట్ సౌకర్యం ఏమిటో స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. కేవలం వరి సాగు చేయవద్దని చెప్పడం ప్రభుత్వ బాధ్యత కాదని, రైతులకు లాభసాటి ప్రత్యామ్నాయ పంటలను సూచించి, వాటికి గిట్టుబాటు ధర కల్పించే బాధ్యత కూడా ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.చెరువులు నిండిన ప్రాంతాలు, నీటి వసతి లేని ప్రాంతాలను ఒకే విధంగా పరిగణించకుండా ప్రాంతాలవారీగా వ్యవసాయ విధానాన్ని రూపొందించాలని సూచించారు. సాగునీరు అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో రైతులకు ఎన్ని గంటల విద్యుత్ సరఫరా చేస్తారో ముందుగానే స్పష్టంగా ప్రకటించాలని కోరారు. రైతు తన కుటుంబ అవసరాలకు సరిపడా ఆహార ధాన్యాలను కూడా పండించుకునే పరిస్థితి ఉండాలని, ఆ దిశగా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ముందస్తు ప్రణాళిక లేకుండా వ్యవసాయ విధానాలను అమలు చేస్తే ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రైతాంగం మరింత అప్పుల ఊబిలో కూరుకుపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. విత్తనాల ఎంపిక నుంచి పంట సాగు, విద్యుత్ సరఫరా, సాగునీరు, ధాన్యం కొనుగోలు వరకు ప్రతి అంశంలో రైతులకు భరోసా కల్పించే విధంగా ప్రాంతాలవారీగా రైతు అనుకూల వ్యవసాయ విధానాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి తుంగతుర్తి మండలంలోని అన్ని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి, రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా కొనుగోలు చేయాలని తాటికొండ సీతయ్య కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, మండల నాయకులు తునికి సాయిలు గౌడ్, మట్టిపెల్లి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

సంఘ సమస్యలపై అవిశ్రాంత పోరాటం చేస్తాం

నగదు రహిత వైద్య సేవలపై అపోహలు వద్దు

విశ్రాంత ఉద్యోగుల హక్కులకై పోరాడతాం

విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ రెడ్డి

కోదాడ టౌన్ ,నవంబర్ 10 (ప్రజా జ్యోతి):
విశ్రాంత ఉద్యోగుల సమస్యలపై రాష్ట్ర నాయకత్వం రాజీలేని



పోరాటం అవిశ్రాంతంగా చేస్తుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని ఫంక్షన్ హాల్ లో విశ్రాంత ఉద్యోగుల సంఘం సూర్యాపేట జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నగదు రహిత వైద్య సేవలపై ఎవరు కూడా అపోహలు పెట్టుకోవద్దని పూర్తిస్థాయిలో అందరికీ వైద్య సేవలు అందించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో తమ సంఘం రెండున్నర లక్షల సభ్యత్వం కలిగి ఉందన్నారు. పి ఆర్ సి, రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే అమలు చేస్తే జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రభుత్వానికి సహకరిస్తామన్నారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య మాట్లాడుతూ సంఘ సభ్యులందరూ ఐక్యంగా ఉంటేనే సమస్యలను పరిష్కరించుకోగలమని అన్ని జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు సంఘ సమస్యలపై జరిగే ఐక్య ఉద్యమాలకు తరలిరావాలని పిలుపునిచ్చారు. సూర్యాపేట జిల్లాలోని అన్ని మండలాల వారిగా పలు సమస్యలపై విస్తృతంగా చర్చించారు. విశ్రాంత ఉద్యోగుల మేధోశక్తి ఈ రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కీలకమన్నారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు తో పాటు వివిధ జిల్లాల నుంచి వచ్చిన సంఘ సభ్యులను శాలువా, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోదాడ అసోసియేషన్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, జిల్లా ఇన్చార్జ్ అధ్యక్షులు కే రవీందర్ రెడ్డి, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు దామోదర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉస్మాన్ పాషా, ప్రసాదరావు, శ్రీనివాసరెడ్డి, విద్యాసాగర్,పొట్ట జగన్మోహన్, రఘువర ప్రసాద్ అన్ని మండలాల అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి

హాలియా,నవంబర్ 10 (ప్రజా జ్యోతి): ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో రోగులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి సూచించారు. హాలియా ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆయన సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలు,అందుబాటులో ఉన్న సౌకర్యాలు,పారిశుద్ధ్య నిర్వహణ తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, వైద్య సేవల్లో నాణ్యతను పెంపొందిస్తూ ప్రజలకు మెరుగైన చికిత్స అందించాలని సూచించారు.అదేవిధంగా ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు రోగులకు అవసరమైన సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ప్రజారోగ్య పరిరక్షణే లక్ష్యంగా



వైద్య సేవలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని రాజారమేష్ యాదవ్,కౌన్సిలర్లు చిట్టిపోలు కరుణసాగర్,ఎం.డి. మజహర్,చెరుపల్లి ముత్యాలు, యడవెల్లి రంజిత్,కో-ఆప్షన్ సభ్యులు వర్కాల శేఖర్ రెడ్డి, ఎం.డి. రషీద్,ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులకు ఆర్థిక సాయం ప్రకటించాలంటూ ఆర్డివో కార్యాలయం ఎదుట సిపిఐ ధర్నా

మిర్యాలగూడ, నవంబర్ 10,(ప్రజాజ్యోతి):
ఎల్ నినో ప్రభావంతో ఏర్పడిన కరువును రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిన కరువు మండలాలకు తక్షణ ఆర్థిక సాయం తో పాటు నిత్యవసరాలు అందించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపు



మేరకు మంగళవారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మిర్యాలగూడ ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ప్రభుత్వం కరువు మండలాలకు తక్షణ ఆర్థిక సాయం ప్రకటించి రైతులు రుణాలకు రీ షెడ్యూల్ చేసి మాఫీ చేయాలని, నిత్యవసరాల ధరలను తగ్గించి రేషన్ ద్వారా నిత్యవసరాలు అందించాలని సిపిఐ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డీవో కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ దామరచర్ల మండల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్, మిర్యాలగూడ మండల కార్యదర్శి అంజనపల్లి రామలింగం, నియోజకవర్గ మహిళా సమైక్య నాయకురాలు దుర్గమ్మ ,శాంత, గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు డి.లింగ నాయక్ , సీనియర్ నాయకులు తిరుపతయ్య, జమ్ముల కోటయ్య,రాములు తదితరులు ఉన్నారు.

ముచ్చటగా మూడోసారి జిల్లా మహిళా కాంగ్రెస్ పగ్గాలు!

అనురాధ కిషన్ రావుకు మరోసారి అధ్యక్ష బాధ్యతలు

మహిళా కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యం..

మహిళలను రాజకీయ చైతన్యవంతులుగా తీర్చిదిద్దుతా: అనురాధ కిషన్ రావు

తుంగతుర్తి, నవంబర్ 10:
సూర్యాపేట జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ తిరుమలప్రగడ అనురాధ కిషన్ రావు ముచ్చటగా మూడోసారి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. వరుసగా మూడోసారి జిల్లా అధ్యక్ష బాధ్యతలు చేపట్టే అవకాశం దక్కడం పట్ల కాంగ్రెస్ శ్రేణుల్లో హర్షం వ్యక్తమవుతోంది.ఈ సందర్భంగా అనురాధ కిషన్ రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. జిల్లాలో మహిళా కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయడంతో పాటు, గ్రామస్థాయి నుంచి మహిళలను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వాములను చేస్తానని పేర్కొన్నారు. మహిళలు రాజకీయంగా చైతన్యవంతులై ప్రజా సమస్యల పరిష్కారంలో క్రియాశీలక పాత్ర పోషించేలా అహర్నిశలు కృషి చేస్తానని స్పష్టం చేశారు.తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి నరసయ్య, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలుకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



చింతాబాబు మాదిగకు 'డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్' జాతీయ పురస్కారం

సామాజిక, బహుజన సేవలకు లభించిన అత్యుత్తమ గుర్తింపు



కోదాడ టౌన్, నవంబర్ 10 (ప్రజా జ్యోతి):
బహుజన హక్కుల పోరాట యోధుడు, ఎమ్మార్పీఎస్ కీలక నేత చింతాబాబు మాదిగను డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జాతీయ అవార్డు వరించింది. బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ ఈ పురస్కారాన్ని ప్రకటించగా, ఈ నెల 15న ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో అవార్డును అందుకోనున్నట్లు చింతాబాబు మంగళవారం వెల్లడించారు.గత మూడు దశాబ్దాలుగా సామాజిక రంగంలో చింతాబాబు సేవలు అందిస్తున్నారు. 1990లలో మార్గదర్శి యూత్, స్ఫూర్తి యూత్ సంస్థల ద్వారా యువతను చైతన్య పరుస్తూ, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ కన్వీనర్‌గా ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. గతంలో ఫ్రెండ్‌షిప్ సొసైటీ అవార్డులు, 'దళిత రత్న' పురస్కారం పొందడంతో పాటు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా 'మాదిగ బంధు' బిరుదును అందుకున్నారు. జాతీయ స్థాయిలో అంబేద్కర్ అవార్డు ప్రకటనపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.

పాఠశాల స్థాయిలో ఘనంగా 'హక్కులు

● బాధ్యతలు, రాజ్యాంగ విలువలు' అవగాహన సదస్సు

మోర్తాడ్, నవంబర్10 (ప్రజాజ్యోతి): రాజ్యాంగాన్ని గౌరవిస్తూ, బాధ్యతలతో కూడిన క్రమశిక్షణతోనే ఉజ్వల భవిష్యత్తు: సర్పంచ్ పుప్పాల నరేష్ పిలుపు. విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదిగి గ్రామానికి, దేశానికి మంచి పేరు తేవాలి: సర్పంచ్ పుప్పాల నరేష్ మంగళవారం రోజు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో "హక్కులు – బాధ్యతలు మరియు రాజ్యాంగ విలువలు – పౌరుల సమానత్వం" అనే అంశంపై ప్రత్యేక అవగాహన సదస్సును ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సదస్సును ఉద్దేశించి సర్పంచ్ (న్యాయవాది) పుప్పాల నరేష్ మాట్లాడుతూ.. మనకు రాజ్యాంగం కల్పించిన హక్కులతో పాటు బాధ్యతలు కూడా ఎంతో ముఖ్యమైనవని, ఎట్టి పరిస్థితుల్లోనూ బాధ్యతలను విస్మరించకూడదని స్పష్టం చేశారు. రాజ్యాంగానికి కచ్చితంగా గౌరవం ఇస్తూ, దానికనుగుణంగా రాజ్యాంగానికి లోబడి జీవించాలని పిలుపునిచ్చారు. నేటి బాలబాలికలే రేపటి భావి భారత పౌరులుగా చక్కగా తయారవ్వాలంటే కేవలం రాజ్యాంగాన్ని అనుసరిస్తూ, క్రమశిక్షణతో మెదులుకోవాలని హితవు పన్నారు. మంచి నడవడికతో ఉన్నత చదువులు చదివి, భవిష్యత్తులో గొప్ప వ్యక్తులుగా తయారై తమకూ, తమ తల్లిదండ్రులకు మంచి



పేరు సంపాదించుకోవాలని ఆకాంక్షించారు. అంతేకాకుండా, మన గ్రామానికి మంచి పేరు తెచ్చి, దేశంలోనే మన గ్రామం ఆదర్శంగా నిలిచేలా మీ వంతు కీర్తిని తీసుకురావాలని విద్యార్థులను ఉత్సాహపరిచారు. విద్యార్థులు రాజ్యాంగ విలువలను అలవర్చుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమం విద్యార్థులలో దేశభక్తిని, సామాజిక స్పృహను పెంపొందించడంలో ఎంతగానో దోహదపడుతుందని తెలియజేస్తూ సదస్సును ముగించారు. సర్పంచ్ పుప్పాల నరేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో హెచ్ఎం, ఎంఈఓ సమ్మిరెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి బాస నరేందర్, ఉపసర్పంచ్ సదానంద్, పాలకవర్గ సభ్యులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన గ్రామ సర్పంచ్

ఇందల్వాయి (ప్రజా జ్యోతి) నవంబర్. 10 ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామంలో కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభించడం జరిగింది. జల జీవన్ ఉమెన్ ఎంపవర్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన గ్రామ సర్పంచ్ లోకాని గంగమణి గంగారం మరియు ఉప సర్పంచ్ మోత్కూరి శ్రీనివాస్ గౌడ్ వార్డ్ మెంబర్ జోగు ప్రవంతి ఆధ్వర్యంలో గ్రామంలో కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో కుట్టు శిక్షణ కార్యక్రమం ఉద్దేశిస్తూ గ్రామ సర్పంచ్ గారు మాట్లాడుతూ గ్రామంలో ప్రతి మహిళ కుటుంబ శిక్షణ తీసుకోవాలని ఈ శిక్షణ ద్వారా మహిళ అభివృద్ధి పెంపొంది విధంలో తోడ్పడుతుంది కావున ప్రతి ఒక్క మహిళ ఈ శిక్షణ ద్వారా వాళ్ళ జీవన అభివృద్ధి పెంపొందించుకునే విధంగా సహాయపడుతుందని గ్రామంలో ప్రతి ఒక్క మహిళ ఈ కుట్టు శిక్షణ కేంద్రం లో శిక్షణ తీసుకోవాలని మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో జలజీవన్ మరియు ఉమెన్ ఎంపవర్మెంట్ సొసైటీ జిల్లా కోఆర్డినేటర్ వెంకటలక్ష్మి ట్రైనర్ జోగు కవిత మరియు గ్రామ వివో ఏ భాగ్య శైలజ లో గ్రామ మహిళలు పాల్గొన్నారు.



కస్తూర్బా బాలికల విద్యాలయంను తనిఖీ చేసిన కలెక్టర్

నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 10 (ప్రజాజ్యోతి) : మెండోరా మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణ, టాయిలెట్లు, తరగతి గదులను పరిశీలించారు. స్టోర్ రూంలో నిలువ ఉన్న పండ్లు, కూరగాయలు, ఇతర ఆహార పదార్థాల నాణ్యతను గమనించారు. ఎఫ్.ఆర్.ఎస్ యాప్ ద్వారా సిబ్బంది హాజరును తనిఖీ చేశారు. విద్యార్థుల కోసం సిద్ధం చేసిన మధ్యాహ్న భోజనం మెనూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెనూలో పేర్కొన్న క్యారెట్ కర్రీకి బదులుగా ఆలూ కర్రీ వండడాన్ని గమనించిన కలెక్టర్, నిర్వాహకులను నిలదీశారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం శాస్త్రీయ పద్ధతిలో డైట్ మెనూ రూపొందించిందని, దానిని పాటించకుండా ఇష్టారీతిన వ్యవహరిస్తే ప్రయోజనం ఏమిటని మందలించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని ఆదేశించారు. పాఠశాల పరిసరాలు నిశితంగా





పరిశీలించిన కలెక్టర్, నిరుపయోగ వస్తువులు ఉండడాన్ని గమనించారు. పరిశుభ్రత పట్ల ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు. తాను మరోమారు ఆకస్మిక తనిఖీకి వస్తానని, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిని ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. నిర్మాణ దశలో ఉన్న పాఠశాల ప్రహరీ గోడ పనులను నాణ్యతతో వేగంగా పూర్తి చేయించాలని ఆదేశించారు. అనంతరం 6వ తరగతి గదిని కలెక్టర్ సందర్శించి, విద్యార్థినులకు పలు ప్రశ్నలు వేస్తూ వారి అభ్యాసన సామర్థ్యాన్ని అంచనా వేశారు. తన వెంట తెచ్చిన చాక్లెట్లు, బహుమతులను అందించి చిన్నారులను ప్రోత్సహించారు. చక్కగా చదువుకోవాలని, తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తేవాలని హితవు పలికారు. కలెక్టర్ వెంట స్థానిక ఎంపీడీఓ లక్ష్మణ్, ఎం.ఈ.ఓ శ్రీనివాస్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ పద్మ తదితరులు ఉన్నారు.

కోటల్‌పల్లిలో కొత్త విద్యుత్ స్తంభాల ఏర్పాటు

● వేలాడుతున్న విద్యుత్ తీగల సమస్యకు పరిష్కారం

● ప్రజల భద్రతే లక్ష్యంగా పనులు

కామారెడ్డి రూరల్ నవంబర్ 10 (ప్రజాజ్యోతి) కామారెడ్డి మండలం కోటల్‌పల్లి గ్రామంలో ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న విద్యుత్ సమస్య పరిష్కారానికి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారు. గ్రామంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ తీగలు కిందకు వేలాడుతూ ప్రజలకు ప్రమాదకరంగా మారుతున్న నేపథ్యంలో, పాత విద్యుత్ స్తంభాలను తొలగించి వాటి స్థానంలో కొత్తగా పెద్ద విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. విద్యుత్ తీగలు కిందకు వేలాడటం వల్ల గ్రామ





ప్రజలు, ముఖ్యంగా రాకపోకలు సాగించే వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని గుర్తించి ఈ పనులు చేపట్టినట్లు సర్పంచ్ అకుల శ్యామ్ కుమార్ తెలిపారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. గ్రామంలో విద్యుత్ సంబంధిత సమస్యలు లేకుండా అవసరమైన పనులను దశలవారీగా చేపడతామని సర్పంచ్ అకుల శ్యామ్ కుమార్ తెలిపారు.

కాలభైరవ స్వామి ఆలయంలో సింధూర పూజలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 10 (ప్రజా జ్యోతి) రామాడి మండల కేంద్రంలోని ఈసన్నపల్లి రామారెడ్డి గ్రామాలలో కొలువై ఉన్న పవిత్రమైన పుణ్యక్షేత్రం శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో మంగళవారం సందర్భంగా స్వామివారికి సింధూర



పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క పూజలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. తదుపరి మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో ప్రభు రామచంద్రం గుప్తా, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఆలయ పూజారి శ్రీనివాస్ శర్మ, వంశీకృష్ణ, ఆలయ సేవకులు నాగరాజు భరత్, శాంతారావు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉద్యోగ పిలుపు!

● అందోల్‌లో కొలువుల జాతర

● ప్రముఖ ఎలక్ట్రానిక్ తయారీ సంస్థలో ఉద్యోగాలు.. రూ.19 వేల వేతనం!

● యువతకు ఉపాధి కల్పనే లక్ష్యం.. మంత్రి దామోదర్ చొరవ

అందోల్, నవంబర్ 10, (ప్రజా జ్యోతి): చదువు పూర్తిచేసుకొని ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా అందోల్ నియోజకవర్గంలో మరో మంచి అవకాశం అందుబాటులోకి రానుంది. తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీన భారీ జాబ్‌మేళా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. సుల్తాన్‌పూర్‌లోని జేఎన్‌టీయూ కళాశాలలో ఆదివారం ఉదయం 10 గంటలకు ఈ ఉద్యోగ ఎంపిక కార్యక్రమం జరగనుంది.

పదో తరగతి, ఇంటర్ అర్హతతో ఉద్యోగాలు

ప్రముఖ ఎలక్ట్రానిక్ తయారీ సంస్థలో అసెంబ్లీ ఆపరేటర్ ఉద్యోగాల భర్తీకి ఈ జాబ్‌మేళా నిర్వహిస్తున్నారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన 18 సంవత్సరాలు పైబడిన అభ్యర్థులు అర్హులుగా ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపికైన వారికి నెలకు రూ.19,288 వేతనం అందించనున్నట్లు వెల్లడించారు. పీఎఫ్, ఈఎస్ఐ, బీమా సదుపాయాలు కూడా కల్పించనున్నారు. రొటేషనల్ షిఫ్ట్ విధానంలో పని చేయాల్సి ఉండగా, వారానికి ఒకరోజు సెలవు ఉంటుంది. ఉచిత భోజనం, ఉచిత రవాణా సౌకర్యాలు కూడా అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

స్థానిక యువతకు ఉపాధి బాట

ఉద్యోగాల కోసం హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లి అవకాశాలు వెతుక్కుంటున్న గ్రామీణ యువతకు ఇలాంటి జాబ్‌మేళాలు ఎంతో ఉపయోగకరంగా మారనున్నాయి. కనీస విద్యార్హతతోనే ఉద్యోగ అవకాశాలు కల్పించడం ద్వారా నిరుద్యోగ యువతకు ఆర్థిక స్వావలంబన సాధించే అవకాశం లభించనుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని యువత ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉంది.

యువతకు ఉపాధి.. మంత్రి ప్రత్యేక చొరవ

నియోజకవర్గ అభివృద్ధితో పాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంపై మంత్రి దామోదర రాజనర్సింహ ప్రత్యేక దృష్టి సారించడం ప్రాధాన్యం సంతరించుకుంది. పరిశ్రమల ద్వారా ఉద్యోగ అవకాశాలను అందుబాటులోకి తీసుకురావడం నిరుద్యోగ సమస్య పరిష్కారానికి దోహదపడనుంది. ఈ నేపథ్యంలో అర్హులైన యువత పెద్ద సంఖ్యలో జాబ్‌మేళాకు హాజరై ఉద్యోగ అవకాశాలను పొందాలని నిర్వాహకులు సూచిస్తున్నారు. ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న యువతకు ఇది మంచి అవకాశం. అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు అవసరమైన ధ్రువపత్రాలతో సుల్తాన్‌పూర్ జేఎన్‌టీయూ కళాశాలలో జరిగే జాబ్‌మేళాకు హాజరై అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

రూ.500 నోటుకు మంగళం పాడాల్సిందేనా...!

● చంద్రబాబు ప్రతిపాదనతో దేశవ్యాప్తంగా కొత్త చర్చ ● అవినీతికి అడ్డుకట్ట పడుతుందా..? సామాన్యుడి జేబుకు చిల్లు పడుతుందా..?

నవంబర్ 10, ప్రజాజ్యోతి ప్రత్యేక కథనం ఒకప్పుడు పెద్ద నోట్ల రద్దు.. ఇప్పుడు రూ.500 నోటు రద్దు చర్చ! దేశ ఆర్థిక వ్యవస్థలో కీలకంగా మారిన రూ.500 నోటును కూడా చలామణి నుంచి తొలగించాలన్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిపాదన దేశవ్యాప్తంగా ఆసక్తికర చర్చకు తెరలేపింది. ప్రధాని నరేంద్ర మోదీకి ఆయన ఇటీవల చేసిన ఈ సూచనతో మరోసారి నోట్ల రద్దు అంశం తెరపైకి వచ్చింది. అవినీతి, నల్లధనం, ఎన్నికల్లో ధన ప్రవాహానికి అడ్డుకట్ట వేయాలంటే పెద్ద నోట్ల అవసరాన్ని తగ్గించాలన్న వాదన ఒకవైపు వినిపిస్తుండగా.. అదే జరిగితే సామాన్యుడి రోజువారీ ఆర్థిక లావాదేవీల పరిస్థితి ఏమిటన్న ప్రశ్న మరోవైపు వ్యక్తమవుతోంది.

డిజిటల్ విప్లవానికి మరో అడుగా?

దేశంలో డిజిటల్ చెల్లింపులు గణనీయంగా విస్తరించాయి. చిన్న దుకాణం నుంచి పెద్ద వ్యాపార సంస్థల వరకు యూపీఐ చెల్లింపులు అందుబాటులోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో అధిక విలువ కలిగిన కరెన్సీ నోట్లను తగ్గించి డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహిస్తే ఆర్థిక వ్యవస్థలో పారదర్శకత పెరుగుతుందన్న అభిప్రాయం బలపడుతోంది. అయితే డిజిటల్ చెల్లింపులు అందరికీ అందుబాటులోకి వచ్చాయా? గ్రామీణ ప్రాంతాల్లో నగదుకు ప్రత్యామ్నాయం సిద్ధమైందా? అన్నది కీలక ప్రశ్నగా మారింది.

రైతు నుంచి చిరు వ్యాపారి వరకు..

గ్రామీణ భారతంలో ఇప్పటికీ నగదే ప్రధాన ఆర్థిక ఆధారం. వ్యవసాయ కూలీలకు వేతనాలు, రైతుల కొనుగోళ్లు, చిన్న వ్యాపారుల లావాదేవీలు.. ఇలా అనేక అవసరాలకు రూ.500 నోటు కీలకంగా ఉంది. ఈ నోటును రద్దు చేస్తే నగదు మార్పిడి, చిల్లర సమస్యలు, వ్యాపార లావాదేవీలపై ప్రభావం పడే అవకాశం ఉందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

నోట్ల రద్దుతోనే అవినీతి అంతమవుతుందా?

పెద్ద నోట్లను రద్దు చేస్తే అక్రమ నగదు నిల్వలకు అడ్డుకట్ట పడుతుందన్న వాదన ఉన్నప్పటికీ అవినీతి కేవలం నగదు రూపంలోనే కొనసాగడం లేదు. బినామీ ఆస్తులు, బంగారం, భూముల రూపంలోనూ అక్రమ సంపద కూడబెట్టే అవకాశాలున్నాయి. అందువల్ల నోట్ల రద్దుతో పాటు అవినీతి నిరోధక చర్యలు, ఆర్థిక లావాదేవీలపై పర్యవేక్షణ, ఎన్నికల ఖర్చుల్లో పారదర్శకత కూడా అవసరమనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

2016 చేదు అనుభవాలు పునరావృతమవుతాయా?

2016 నవంబర్‌లో పెద్ద నోట్ల రద్దు సమయంలో బ్యాంకులు, ఏటీఎంల వద్ద ప్రజలు పడిన ఇబ్బందులు ఇంకా మరిచిపోలేదు. నగదు కొరతతో చిరు వ్యాపారాలు, సామాన్యుల జీవన విధానంపై ప్రభావం పడింది. ఇప్పుడు మళ్లీ రూ.500 నోటు రద్దు ప్రతిపాదన రావడంతో అలాంటి పరిస్థితులు పునరావృతమవుతాయా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

దేశ ప్రయోజనమా.. ప్రజల ఇబ్బందులా?

దేశ ఆర్థిక వ్యవస్థను పారదర్శకంగా మార్చడం, అవినీతిని నియంత్రించడం ఎంత అవసరమో.. ప్రజల రోజువారీ అవసరాలకు ఇబ్బందులు కలగకుండా చూడటం కూడా అంతే ముఖ్యం. చంద్రబాబు సూచనతో మొదలైన ఈ చర్చలో కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది ఆసక్తికరంగా మారింది. అయితే ఇది ప్రస్తుతానికి ఒక ప్రతిపాదన మాత్రమే. పెద్ద నోట్ల రద్దు నిజంగా ఆర్థిక



సంస్కరణలకు బాటలు వేస్తుందా? లేక సామాన్యుడికి మరోసారి కష్టాలు తెస్తుందా? అన్నది తేలాల్సి ఉంది. అవినీతిపై పోరాటం జరగాలి.. కానీ ఆ పోరాటంలో సామాన్యుడు ఇబ్బందులు పడకూడదు. రూ.500 నోటు భవితవ్యంపై చర్చ కంటే.. దేశ ఆర్థిక వ్యవస్థలో సామాన్యుడి భవిష్యత్తు ఎలా ఉండబోతోందన్నదే ఇప్పుడు అసలు ప్రశ్న!

దైవం దృష్టిలో అందరూ సమానమే

హత్నూర 10 నవంబర్ (ప్రజాజ్యోతి) మండలంలోని నస్తీపూర్ గ్రామంలో మంగళవారం రోజున పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకుని గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామికి చందనోత్సవం నిర్వహించనైనది. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రమీల సాయిలు మాట్లాడుతూ మనుషులను సృష్టించిన దేవుని దృష్టిలో అందరూ సమానమే అన్నారు. కానీ మనుషులే కులాలు మతాలు సృష్టించుకుని ఒకర్ని ఒకరు తారతమ్యాలతో దూరం పెట్టుకోవడం జరుగుతుందన్నారు. దేవాలయాల సందర్శనలతో అందరూ కలిసి ఉండాలని సూచించారు.నస్తీపూర్ లో దళితులు



ఆలయ ప్రదేశాలతో పాటు, భవానీ మాల, అయ్యప్ప స్వామి దీక్షలు తీసుకోవడం శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రమీల సాయిలు, ఉపసర్పంచ్ మహేందర్, కార్యదర్శి యాదయ్య, వేద పండితులు మాణిక్‌శర్మ, భక్తులు పాల్గొన్నారు.

ఆపదలో అండగా సర్పంచ్ సాయి కిరణ్

● పంచాయతీ కార్మికుడి కుటుంబానికి రూ.5 వేల ఆర్థికసహాయం ● మల్లేశం తల్లి మృతి పట్ల సంతాపం

అందోలు నవంబర్ 10, (ప్రజాజ్యోతి): కష్టసుఖాల్లో గ్రామ పంచాయతీ కార్మికుల కుటుంబాలకు అండగా నిలవాలన్న మానవీయ దృక్పథాన్ని సర్పంచ్ ఒగ్గు సాయి కిరణ్ చాటుకున్నారు. గ్రామ పంచాయతీ వర్కర్ పెద్దగొల్ల మల్లేశం తల్లి యాదమ్మ మృతి చెందడంతో స్పందించిన ఆయన, గ్రామ పంచాయతీ తరపున బాధిత కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు.గ్రామ పారిశుధ్యం, అభివృద్ధి పనుల్లో నిరంతరం సేవలందించే పంచాయతీ కార్మికుల కుటుంబాల్లో విషాదం చోటుచేసుకున్నప్పుడు



వారికి అండగా నిలవడం సామాజిక బాధ్యతగా భావించారు. ఈ క్రమంలో మల్లేశం కుటుంబానికి ఆర్థిక చేయూత అందించడంతో పాటు మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కష్టకాలంలో కుటుంబానికి గ్రామ పంచాయతీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఈశ్వర్, వార్డు సభ్యులు బోయిని శంకర్, తుకాపురం పూజిత నవీన్, ఒగ్గు మల్లేశం, ఒగ్గు దేవరాజు, గున్నాల సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ వసతి గృహాలపై

ప్రత్యేక అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- ఎల్‌నీనో ప్రభావం వల్ల సంక్షేమ వసతి గృహాలలో త్రాగునీటి సమస్య రాకుండా చర్యలు చేపట్టాలి
- విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మెరుగైన వసతి, మౌలిక సదుపాయాలు కల్పించాలి
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

నవంబర్ 10 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి : సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో మండల ప్రత్యేక







అధికారులు, జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రత్యేక అధికారులు తమకు కేటాయించిన సంక్షేమ వసతి గృహాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. హాస్టళ్లలో విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత, వసతి సౌకర్యాలు, పారిశుద్ధ్యం, విద్యుత్, మరుగుదొడ్లు తదితర మౌలిక సదుపాయాలను తరచుగా తనిఖీ చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతి గృహాల్లో నిరంతర తాగునీటి సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎక్కడైనా తాగునీటి సమస్య ఉన్నట్లయితే వెంటనే గుర్తించి, సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి బోర్లు వేయాల్సిన అవసరం ఉన్న వసతి గృహాలకు సంబంధించి సంబంధిత అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి వెంటనే పంపించాలని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ అధికారులు తరచుగా హాస్టళ్లను సందర్శించి, సమస్యలను గుర్తించి తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.రేపటి నుంచి ఎల్ నీ నో ను సమర్థవంతఎదుర్కోవడానికి రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహనతో కూడిన గ్రామసభలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డి ఆర్ వో అంబాదాస్ రాజేశ్వర్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ శ్రీనివాసరావు, జిల్లా విద్యాధికారి రాజు,జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రహదారులపై ధాన్యం ఆరబెట్టవద్దు.. ప్రమాదాలకు తావివ్వొద్దు

- రైతులు సురక్షిత ప్రదేశాలను వినియోగించుకోవాలి
- జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు

నవంబర్ 10 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి : రహదారులపై వరి ధాన్యం ఆరబెట్టడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. కొంతమంది రైతులు ధాన్యాన్ని రహదారులపై ఆరబెట్టడం వల్ల వాహనాల రాకపోకలకు అంతరాయం కలగడమే కాకుండా వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు.ధాన్యం చుట్టూ రాళ్లు పెట్టడం, నల్లటి పాలిథిన్ కవర్లతో కప్పడం వల్ల ముఖ్యంగా రాత్రి వేళల్లో వాహనదారులు వాటిని గుర్తించలేక ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయని వెల్లడించారు.రహదారులపై ధాన్యం ఆరబెట్టడం ఇతరుల ప్రాణాలకు ముప్పుగా మారుతుందని స్పష్టం చేశారు. రైతులు రహదారులను వినియోగించకుండా గ్రామ పంచాయతీ ప్రాంగణాలు, ఖాళీ స్థలాలు లేదా రహదారులకు దూరంగా ఉన్న సురక్షిత ప్రదేశాల్లో ధాన్యాన్ని ఆరబెట్టుకోవాలని సూచించారు.చిన్నపాటి నిర్లక్ష్యం పెద్ద ప్రమాదాలకు దారితీస్తుందని, రైతులు



తమ భద్రతతో పాటు ఇతరుల ప్రాణాల భద్రతను కూడాదృష్టిలోఉంచుకోవాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రమాదాల నివారణకు ప్రజలందరూ సహకరించాలని కోరారు.

ట్రిపుల్ ఆర్ భూములు కోల్పోతున్న

రైతులకు న్యాయమైన పరిహారం అందించాలి

- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

నవంబర్ 10 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి : నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాలు, తూప్రాన్ మండలం లో రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణం కోసం భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం నిబంధనల ప్రకారం న్యాయమైన పరిహారం అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.మంగళవారం కలెక్టరేట్ క్యాంప్ ఆఫీస్ కార్యాలయం నుంచి రీజినల్ రింగ్ రోడ్డు అథారిటీ అధికారులతో గూగుల్ మీట్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. భూసేకరణ ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, భూముల వివరాలు, యాజమాన్య హక్కులు, రికార్డులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన భూ యజమానులను గుర్తించాలని తెలిపారు. భూములు కోల్పోతున్న రైతులకు



నష్టపరిహారం చెల్లింపులో జాప్యం జరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని, పారదర్శకంగా భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనల ప్రకారం పరిహారం అందించి, వారి ప్రయోజనాలను కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి గఫర్, సంబంధిత అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

765-డి, 765-డిజి రోడ్ల నిర్మాణంలో భూములు కోల్పోతున్న బాధితులకు పరిహారం అందించాలి

- జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్

నవంబర్ 10 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి : 765 డి765 డిజి రోడ్ల నిర్మాణంలో భూములు కోల్పోతున్న బాధితులకు పరిహారం అందించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ నుంచి జాతీయ రహదారుల అధికారులతో గూగుల్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..రామాయంపేట నుంచి సిద్దిపేట పరిధిలో ఉన్న 765-డి, 765-డిజి రోడ్ల నిర్మాణం కోసం భూములు కోల్పోతున్న రైతులు, భూ యజమానులకు ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనల ప్రకారం తగిన నష్టపరిహారం అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. రోడ్ల నిర్మాణం కోసం చేపడుతున్న భూసేకరణ ప్రక్రియలో బాధితులకు ఎలాంటి నష్టం జరగకుండా చూడాలని, భూముల సర్వే, రికార్డుల పరిశీలనను పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు.భూములు కోల్పోతున్న బాధితుల వివరాలను సేకరించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ నిబంధనల ప్రకారం పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరిహారం చెల్లింపులో ఎలాంటి జాప్యం లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలనిసూచించారు. పజా



ప్రయోజనాల దృష్ట్యా చేపడుతున్న రోడ్ల నిర్మాణ పనులతో పాటు భూములు కోల్పోతున్న రైతులు, బాధితుల ప్రయోజనాలను కూడా పరిరక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ రహదారుల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో పేరు గల్లంతైన అర్హులైన ఓటర్లకు మరో అవకాశం

- అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా చర్యలు
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతిమా సింగ్

నవంబర్ 10 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి : ప్రత్యేక ఓటరు జాబితా సవరణ(ఎస్ఐఆర్)-2026లో భాగంగా గైర్హాజరు వలస వెళ్లిన మరణించిన డూప్లికేట్గా గుర్తించి, ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు చేర్చని అర్హులైన ఓటర్లకు భారత ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. మెదక్ పట్టణంలోని దయారాలో ఎస్ ఐ ఆర్ ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఓటర్లు తమ వివరాలతో కూడిన ఎలక్ట్రోరల్ ఫారాలను తిరిగి పూరించి, సంబంధిత బి ఎల్ ఓకు సమర్పించాలన్నారు. గైర్హాజరు, వలస, మరణం, డూప్లికేట్గా గుర్తించినప్పటికీ ఎలక్ట్రోరల్ ఫారాలు అందని ఓటర్ల బూత్‌వారీ జాబితాలను సంబంధిత పోలింగ్ కేంద్రాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, పట్టణ స్థానిక సంస్థల కార్యాలయాలు, ఇతర ముఖ్యమైన బహిరంగ ప్రదేశాల్లో మరోసారి ప్రదర్శించడం





జరుగుతుందన్నారు. ఓటరు నివాసం మారకుండా అదే ప్రాంతంలో ఉన్నట్లయితే, గతంలో ఎలక్ట్రోరల్ ఫారం సమర్పించకపోవడానికి గల కారణాలను పేర్కొంటూ, నిర్దేశిత అనుబంధం-బి ప్రకటనతో పాటు పూర్తి చేసిన, సంతకం చేసిన ఫారాన్ని సంబంధిత ఈ ఆర్ ఓ/ఏ ఈ ఆర్ ఓ/బి ఎల్ ఓకు స్వయంగా (లేదా) కుటుంబంలోని వయోజన సభ్యుల ద్వారా అందజేయవచ్చన్నారు. అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా చూడడంతో పాటు, డూప్లికేట్ ఓటరు నమోదుకు అవకాశం లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు

రాష్ట్రంలో తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టాలి

- సిద్దిపేటను కరువు జిల్లాగా ప్రకటించి రైతాంగాన్ని ఆదుకోవాలి
- సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్

సిద్దిపేట అర్బన్, నవంబర్10 (ప్రజాజ్యోతి):- రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితుల నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టాలని, పంటలు సాగు చేసి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) డిమాండ్ చేస్తుందని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు. సిద్దిపేట జిల్లాలో నెలకొన్న వ్యవసాయ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి, రైతులకు తగిన నష్టపరిహారం అందించాలని కోరుతూ సిద్దిపేట కలెక్టర్ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. అనంతరం సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంద పవన్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంద పవన్ మాట్లాడుతూ వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న రైతులు ప్రకృతి వైపరీత్యాలు, వర్షాభావ పరిస్థితులు, సాగునీటి సమస్యల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేసిన రైతులు ఆశించిన స్థాయిలో దిగుబడులు రాక ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు సాగు ఖర్చులు పెరుగుతుండగా,



మరోవైపు పంటలకు గిట్టుబాటు ధరలు లభించక రైతాంగం అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని అన్నారు. ప్రభుత్వం క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టాన్ని సమగ్రంగా అంచనా వేయాలని, నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయమైన పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి రైతులకు కరువు సహాయక చర్యలు వర్తింపజేయాలని కోరారు. పంట నష్టపోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారం అందించడంతో పాటు పంట రుణాలను మాఫీ చేయాలని, వ్యవసాయ రుణాల వసూళ్లను తాత్కాలికంగా నిలిపివేయాలని సూచించారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని, సాగునీరు, తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు. పశువులకు పశుగ్రాసం, తాగునీటి సౌకర్యం కల్పించాలని, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనులను విస్తృతంగా చేపట్టి వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతాంగం దేశానికి వెన్నెముక అని చెప్పే పాలకులు కష్టకాలంలో రైతులను ఆదుకోవాల్సిన బాధ్యతను విస్మరించకూడదని అన్నారు. రైతుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే సీపీఐ పార్టీ రైతాంగం పక్షాన నిలబడి వారి హక్కుల సాధన కోసం ప్రజా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తుందని హెచ్చరించారు. రైతులకు తక్షణ ఉపశమనం కలిగించేలా ప్రభుత్వం స్పందించి సమగ్ర కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ రాష్ట్ర నాయకులు దయానంద రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కొమ్ముల భాస్కర్, యెదల వనేశ్, జేరిపోతుల జనార్దన్, పిల్లి రజిని, జిల్లా కౌన్సిల్ సభ్యులు శివలింగు కృష్ణ, పిట్ల మల్లేశం, కర్నాల చంద్రం, మాచర్ల శ్రీనివాస్, సుదర్శన చారి, ముంజ గోపి, పట్టణ కార్యదర్శి బన్సీలాల్, ఎస్.కె. హరిఫ్, బర్మా ఐలయ్య తదితరులు పాల్గొన్నారు..

రైతులు ఆందోళన చెందొద్దు

- ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు పూర్తి

సిద్దిపేట,నవంబర్ 09 ,(ప్రజాజ్యోతి): సిద్దిపేట జిల్లాలో ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2026--27కు సంబంధించి రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసేందుకు ఏర్పాటు చేసిన మొత్తం 418 కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయని జిల్లా అదనపు కలెక్టర్ కె. లక్ష్మీ కిరణ్ తెలిపారు. జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన మౌలిక వసతులు, సదుపాయాలు కల్పించామని తెలిపారు. ధాన్యం కొనుగోలులో ఎలాంటి జాప్యం జరగకుండా, నాణ్యమైన ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం వెంటనే కొనుగోలు చేయాలని కేంద్రాల నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే సంచుల్లో నింపి, కేటాయించిన రైస్ మిల్లులు, గోదాములకు తరలించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు.రైతులు ఎలాంటి ఆందోళనకు



గురికావద్దని, ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేసేందుకు అన్ని కేంద్రాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. రైతులు తమ ధాన్యాన్ని సమీపంలోని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని కోరారు.

కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్య

- మృతురాలి తల్లి భాగ్యలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు
- దుబ్బాక ఎస్సై కీర్తి రాజు వెల్లడి

దుబ్బాక ప్రతినిధి, నవంబర్ 10(ప్రజా జ్యోతి) అత్తగారింట్లో కుటుంబ సభ్యులతో జరుగుతున్న గొడవలు, కలహాల వల్ల జీవితం మీద విరక్తి చెందిన వివాహిత ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన దుబ్బాక పట్టణంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. దుబ్బాక ఎస్సై కీర్తిరాజు తెలిపిన వివరాల ప్రకారం.... కామారెడ్డి జిల్లా దేవునిపల్లి గ్రామానికి చెందిన న్యాంతాబాదు వైష్ణవి (26) కి దుబ్బాక పట్టణానికి చెందిన గజబింకార్ వినయ్ కుమార్ తో 2024 నవంబర్ లో వివాహం జరిగింది.గత కొంతకాలంగా అత్తగారింట్లో వైష్ణవికి, ఆమె భర్త, కుటుంబ సభ్యులతో గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో సోమవారం రాత్రి జీవితం మీద విరక్తి చెందిన వైష్ణవి ఇంట్లోని పడకగదిలో సీలింగ్ ఫ్యాన్ కు చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. జరిగిన విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని, పంచనామా నిర్వహించి, మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం దుబ్బాక వంద పడకల ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి తల్లి భాగ్యలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కీర్తి రాజు తెలిపారు.



పచ్చిరొట్టతో భూమికి బలం.. రైతుకు లాభం..

- దౌలాపూర్ రైతులకు ఖేత్ బచావో అభియాన్‌పై అవగాహన
- ఏవో, సర్పంచ్ వసంతరావు,కృష్ణ

జగదేవ్‌పూర్, నవంబర్ 10 (ప్రజాజ్యోతి): రైతులు భూసారాన్ని పరిరక్షించుకుంటూ పంటల దిగుబడులు పెంచుకోవాలని మండల వ్యవసాయ అధికారి యు. వసంతరావు సూచించారు. మంగళవారం మండలంలోని దౌలాపూర్ గ్రామంలో సర్పంచ్ కుకునూరు కృష్ణ అధ్యక్షతన,వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఖేత్ బచావో అభియాన్ రైతు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో,సర్పంచ్ వసంతరావు,కుకునూరు కృష్ణ మాట్లాడుతూ, భూసార పరీక్షలు,నేల ఆరోగ్య పరిరక్షణ, సమగ్ర పోషక యాజమాన్యం, సమగ్ర సస్యరక్షణ, నీటి సంరక్షణతో పాటు పప్పుధాన్యాలు, నూనెగింజలు, ఉద్యాన పంటల సాగు ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. మండలంలో రైతులు వరి తర్వాత వరి సాగు చేయడం వల్ల నేలలో పోషకాలు తగ్గి, పురుగులు, తెగుళ్ల ఉధృతి పెరిగి పంట దిగుబడులపై ప్రతికూల ప్రభావం పడుతోందని తెలిపారు. ఈ సమస్యను అధిగమించేందుకు జీలుగ, జనుము, పిల్లిపెసర, అలసంద, ఉలవ, పెసర వంటి పచ్చిరొట్ట పంటలను సాగు చేయాలని సూచించారు. ఆయా పంటలు 50 శాతం పూత దశకు చేరుకున్నప్పుడు లేదా పూతకు ముందే భూమిలో కలియదున్నడం ద్వారా నేల సారాన్ని పెంచుకోవచ్చని పేర్కొన్నారు. దీనివల్ల భూమి ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు దీర్ఘకాలికంగా పంటల ఉత్పాదకత పెరిగి, పెట్టుబడి ఖర్చులు కూడా తగ్గుతాయని వివరించారు. జీలుగ,



జనుము విత్తనాలు సకాలంలో అందుబాటులో లేకపోతే వాటి కోసం ఎదురుచూడకుండా పెసర పంటను సాగు చేసుకోవాలని రైతులకు సూచించారు. పెసర సాగు ద్వారా అదనంగా మూడు నుంచి నాలుగు క్వింటాళ్ల వరకు దిగుబడి పొందడంతో పాటు, పంటను పచ్చిరొట్ట ఎరువుగా కూడా ఉపయోగించుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పోకల రామచంద్రం,పంచాయతీ కార్యదర్శి ఐలయ్య, వ్యవసాయ విస్తరణ అధికారి క్రాంతికుమార్, క్షేత్ర సహాయకుడు కృష్ణ, సిరిసిల్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు, రైతులు ఉప్పల్ రెడ్డి, భాగ్యరెడ్డి, నరేందర్ రెడ్డి,పెద్దులు, మహేందర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్ల పరిశీలనకు మరో రెండు రోజుల అవకాశం

వెల్లడించిన ఐసిడిఎస్ కార్యాలయ అధికారులు



తాండూరు నవంబర్ 10 ప్రజా జ్యోతి : జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా తాండూరు ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్లు,గిరిజన తాండల పరిధిలో ఖాళీగా ఉన్న ఆయాల పోస్టుల భర్తీ ప్రక్రియలో భాగంగా దరఖాస్తులు సమర్పించిన అభ్యర్థుల ఒరిజినల్ సర్టిఫికెట్ల పరిశీలన కోసం నేటి నుంచి రెండు రోజుల పాటు అవకాశం కల్పించడం జరిగిందని మహిళా శిశు సంక్షేమ శాఖ తాండూర్ సబ్ డివిజన్ ప్రాజెక్టు కార్యాలయం అధికారులు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

ఇదివరకే ఆన్‌లైన్‌లో ఆయా ప్రాంతాలకు చెందిన అంగన్వాడి టీచర్లు, ఆయాల పోస్టుల కోసం దరఖాస్తులు సమర్పించి, ఇప్పటివరకు వెరిఫికేషన్‌కు హాజరుకాని అభ్యర్థులు అలాగే కార్యాలయానికి హాజరైనప్పటికీ తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను వెరిఫికేషన్ నిమిత్తం చూపించలేకపోయిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.సదరు అభ్యర్థులు బుధవారం 11నవంబర్ 2026, గురువారం 12 నవంబర్ 2026 తేదీలలో తాండూర్ కార్యాలయానికి స్వయంగా హాజరై, తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను తప్పనిసరిగా చూపించి వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలన్నారు.

ఈ రెండు రోజుల గడువు ముగిసిన అనంతరం వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తిగా ముగించడం జరుగుతుందన్నారు. గడువు ముగిసిన తదుపరి ఎవరి ద్వారా వచ్చినా కూడా అనుమతించడం సాధ్యం కాదని చెప్పారు.

సమ్మె బాట పట్టనున్న ఆశా వర్కర్లు

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వినతి



తాండూరు నవంబర్ 10 ప్రజా జ్యోతి : తాండూరు సబ్ డివిజన్ పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ వచ్చే నెల 15 నుండి సీఐటీయూ, ఆశ వర్కర్ల యూనియన్ ఆధ్వర్యంలో సమ్మె బాట పట్టనున్నట్లు ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడు తూ ఆశ వర్కర్లకు కనీస వేతనం రూ.18,000 చెల్లించాలని అలాగే ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ 2026 డిసెంబర్ 15వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్లు నిరవధిక సమ్మెలో పాల్గొననున్నట్లు తెలుపుతూ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో తాండూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో వినతి పత్రం సమర్పించడం జరిగిందన్నారు.

ఆశా వర్కర్లతో ప్రభుత్వం వెట్టిచాకిరీ చేయించుకుంటూ కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత కల్పించడంలో పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. ఆశా వర్కర్లకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగి స్తామని హెచ్చరిం చారు. వచ్చేనెల డిసెంబర్ 15 వరుకు సమస్యలు పరిష్కరించకపోతే నిరవధికంగ సమ్మె చేయను న్నట్లు చెప్పారు. ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం నెలకు రూ.18వేలు, పిఎఫ్, ఈఎస్ఐ కల్పించి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పి అనూష, ఆశ వర్కర్స్ అరుణ,యాదమ్మ, మల్లీశ్వరి,రేణుక, తుల్జమ్మ,విమల, మంజుల,ఇందిరా, పుష్ప ప్రమీల, నాగమణి, నరసమ్మ రాధా తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- సిఐటియు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రుద్రకుమార్

- ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ కు సిఐటియు నాయకులు వినతి



రాజేంద్రనగర్, నవంబర్ 10 (ప్రజా జ్యోతి) : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిఐటియు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రుద్రకుమార్ అన్నారు. ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జాజాల రుద్రకుమార్ అధ్యక్షతన రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ కు మంగళవారం వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా రుద్రకుమార్ మాట్లాడుతూ నవంబర్ 10న తెలంగాణ రాష్ట్రంలోని ఎమ్మెల్యేలందరికీ వినతి పత్రాలు అందజేస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఆశా వర్కర్లందరికీ నెలకు రూ.18 వేల వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలని, రూ.50 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం, రూ.5 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని కోరారు. వారానికి ఒక రోజు సెలవు, సంవత్సరానికి 20 రోజులు క్యాజువల్ సెలవులు, ఆరు నెలల వేతనంతో కూడిన మెడికల్ సెలవులు ఇవ్వాలని, ట్రైనింగ్ ఇచ్చి ప్రమోషన్లు కల్పించాలని, రెండవ పిఆర్సీ లో రూ.30 వేల వేతనం నిర్ణయించి ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రకటించాలని, డిఏ వర్తింపజేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు.

వినతి పత్రాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరగా, ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ సానుకూలంగా స్పందించి అసెంబ్లీలో మాట్లాడుతానని హామీ ఇచ్చారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా నాయకులు భాస్కర్, వెంకటయ్య, కాలే రాజు, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాళ్లు లత, శ్రీదేవి, జ్యోతి, అనిత తదితరులు పాల్గొన్నారు.

కొడంగల్‌కే నిధులా.. పరిగి అభివృద్ధిని ఎందుకు విస్మరిస్తున్నారు?

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగంలో పరనింద, ఆత్మస్తుతి తప్ప ప్రజలకు ఒరిగేదేమీ లేదు: ఉద్యమకారులు, బీజేపీ నాయకులు ముకుంద నాగేశ్వర్



పరిగి, నవంబర్ 10 (ప్రజాజ్యోతి): కొడంగల్ నియోజకవర్గానికి వేల కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తూ, పక్కనే ఉన్న పరిగి నియోజకవర్గ అభివృద్ధికి తగిన నిధులు కేటాయించకపోవడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరిని తెలంగాణ ఉద్యమకారులు, బీజేపీ నాయకులు ముకుంద నాగేశ్వర్ విమర్శించారు. కొడంగల్ సభలో ముఖ్యమంత్రి చేసిన ప్రసంగం పరనింద, ఆత్మస్తుతి తప్ప ప్రజలకు ఉపయోగపడే అంశాలు లేవని ఆయన పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లా నుంచి ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ జిల్లాలోని ఇతర నియోజకవర్గాల అభివృద్ధిపై తగిన శ్రద్ధ చూపడం లేదని ఆరోపించారు. కొడంగల్‌లో సుమారు రూ.10 వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెబుతున్న ముఖ్యమంత్రి, పక్కనే ఉన్న పరిగి నియోజకవర్గానికి కనీసం రూ.వెయ్యి కోట్ల నిధులు కూడా కేటాయించకపోవడం ఏమిటని ప్రశ్నించారు.

పరిగిలో రెండు వేల ఎకరాల్లో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేసి ఉద్యోగాలు కల్పిస్తామని ప్రకటించడం హాస్యాస్పదమన్నారు.

పరిగిలో గతంలో మంజూరైన ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు రూ.5 కోట్లతో భవనం నిర్మించలేదని, ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలు, పాలిటెక్నిక్ కళాశాల వంటి ఉన్నత విద్యాసంస్థలను ఏర్పాటు చేయకుండా పరిశ్రమల్లో యువతకు ఎలాంటి ఉద్యోగాలు కల్పిస్తారని ప్రశ్నించారు. విద్యార్థులు, నిరుద్యోగులను హామీలతో ఇంకా ఎంతకాలం మభ్యపెడతారని నిలదీశారు.

ముచ్చర్లలో గత ప్రభుత్వం ఫార్మాసిటీ కోసం సేకరించిన 19 వేల ఎకరాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోకుండా, ఇప్పుడు పరిగి నియోజకవర్గంలోని పేద రైతుల నుంచి రెండు, మూడు వేల ఎకరాల భూమిని సేకరించి పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని చెప్పడం సరికాదన్నారు. కొడంగల్‌కు నారాయణపేట-కొడంగల్ ప్రాజెక్టు ద్వారా నీటిని తీసుకురావడాన్ని స్వాగతిస్తున్నామని, అయితే ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని పరిగి, తాండూరు, వికారాబాద్ నియోజకవర్గాలకు సాగునీరు అందించే లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టును నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. ఎత్తిపోతల పథకాల ద్వారా నీటి పంపిణీపై ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు.

పరిగి పట్టణంలో రైతుల కోసం 2015లో శంకుస్థాపన చేసిన రైతుబజార్, 2022లో పనులు ప్రారంభించి నిలిపివేసిన సమీకృత కూరగాయల, మాంసాహార మార్కెట్లను ఇప్పటికీ అందుబాటులోకి తీసుకురాకుండా రైతు ప్రభుత్వం అని చెప్పుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిగి నియోజకవర్గంతో పాటు వికారాబాద్ జిల్లా అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలని, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌ను పూర్తి చేసి పరిగి, వికారాబాద్, తాండూరు నియోజకవర్గాల్లోని సుమారు మూడు లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని ముకుంద నాగేశ్వర్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన సమాధానం చెబుతారని ఆయన హెచ్చరించారు.

మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

- **నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ అభివృద్ధి పనులు పూర్తి చేయాలి**
- **రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**
- **రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో అభివృద్ధి పనులకు శ్రీకారం**
- **రూ.2.37 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**





రాజేంద్రనగర్, నవంబర్ 10 (ప్రజాజ్యోతి) : రాజేంద్రనగర్ నియోజక వర్గంలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల జోరు కొనసాగుతోంది, ఇందులో భాగంగా రూ.2 కోట్ల 37 లక్షల నిధులతో రాజేంద్రనగర్ సర్కిల్ బండ్లగూడ వార్డులోని గోల్డెన్ హైట్స్ కాలనీలో నూతన వాటర్ పైప్ లైన్ నిర్మాణం పనులకు,బుద్వేల్ లో సివరేజ్ పైప్ లైన్ నిర్మాణ పనులకు మంగళవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రజలకు మెరుగైన సౌకర్యం కల్పించేందుకు నిర్మిస్తున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ నాన్నతో ప్రమాణాలు పాటిస్తూ అభివృద్ధి పనులు త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఈ మంచినీటి పైప్లైన్ పనులు నిర్మాణం పూర్తయితే ప్రజలకు తాగునీటి సౌకర్యం పూర్తిగా తీరుతుందన్నారు. అంతే కాకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి కావడం వల్ల కాలనీ మరింత అభివృద్ధి చెందింది ఎందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ బోర్డ్ అధికారులు, స్థానిక మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, జిహెచ్ఎంసి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల సామగ్రి భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలి







- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

- రాజేంద్రనగర్‌లోని ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

రాజేంద్రనగర్, నవంబర్ 10 (ప్రజా జ్యోతి) : ఎన్నికల సామగ్రి భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లో ఉన్న ఈవీఎం (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లు) గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, ఐఏఎస్ సందర్శించి తనిఖీ నిర్వహించారు.

సాధారణ నెలవారీ పరిశీలన కార్యక్రమంలో భాగంగా గోడౌన్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్, గోడౌన్‌కు ఏర్పాటు చేసిన సీల్స్‌ను తనిఖీ చేశారు. ఈవీఎంల భద్రత, నిల్వ మరియు పరిరక్షణకు సంబంధించి చేపడుతున్న చర్యలను సమీక్షించారు.

ఈ సందర్భంగా బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీవీప్యాట్ యంత్రాలు మరియు ఇతర ఎన్నికల సామగ్రిని భద్రపరిచిన విధానాన్ని పరిశీలించారు. అలాగే గోడౌన్‌లో ఏర్పాటు చేసిన సీసీటీవీ నిఘా వ్యవస్థ పనితీరును తనిఖీ చేసి, నిరంతర పర్యవేక్షణ ఉండేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు.

అనంతరం ఈవీఎం గోడౌన్ వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తు, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికల సామగ్రి భద్రత విషయంలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని, నిర్దేశించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా పటిష్టమైన భద్రతా చర్యలు కొనసాగించాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఆర్డీఓ శ్రీధర్, తహశీల్దార్, వేర్‌హౌస్ ఇన్‌చార్జి రాములు, ఎన్నికల విభాగం అధికారులు రవీంద్ర గుప్తా, పోలీసు అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల హాస్టల్‌లో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఆకస్మిక తనిఖీ



ఎల్బీనగర్, నవంబరు 10 (ప్రజాజ్యోతి) : గడ్డి అన్నారం డివిజన్‌లోని జెడ్పీ కార్యాలయం వెనుక ఉన్న గురుకుల హాస్టల్‌ను ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కల్పిస్తున్న వసతి, భోజనం, తాగునీరు, పారిశుద్ధ్య సదుపాయాలను పరిశీలించి వారి సమస్య లను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్‌లో తీవ్ర నీటి సమస్య ఉందని, 3, 4 అంతస్తులకు విద్యార్థులే నీటిని తీసుకెళ్లాల్సి వస్తోందని గుర్తించారు. అలాగే 60 మూత్రశాలలకు కేవలం 8 మాత్రమే వినియోగంలో ఉండటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మిగిలిన వాటికి వెంటనే మరమ్మతులు చేపట్టి అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశిం చారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం, స్వచ్ఛమైన తాగునీరు, మెరుగైన వసతులు కల్పించడంలో నిర్ల క్ష్యం వహించరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్‌కుమార్, రమేష్ ముదిరాజ్, బిచినేపల్లి వెంకటేశ్వరరావు, శ్రీశైలం యాదవ్, రమణారెడ్డి, గండి సన్నియాదవ్, కొత్త రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పిజెటిఎసెయూలో కుట్ర రాజకీయాలు

- **వీసీ ప్రొఫెసర్ జానయ్యపై ఆరోపణల వెనుక కుట్ర కోణం**
- **నిజం నిగ్గు తేల్చాలని డిజిపికి ఫిర్యాదు చేసిన వీసీ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య**

రాజేంద్రనగర్, నవంబర్ 10 (ప్రజా జ్యోతి) : ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో సాధారణ పరిపాలనా బదిలీని అడ్డంపెట్టుకుని తనపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని, దీని వెనుక ఉన్న కుట్రదారులపై సమగ్ర విచారణ జరపాలని వీసీ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య రాష్ట్ర డిజిపికి అధికారికంగా ఫిర్యాదు చేశారు.

వీసీ కార్యాలయం నుండి విడుదల చేసిన ప్రకటన ప్రకారం

గత రెండేళ్లుగా యూనివర్సిటీలో జరుగుతున్న వ్యవస్థాగత ప్రక్షాళన, సంస్కరణలను ఓర్వలేని కొన్ని శక్తులు తన ప్రతిష్టను దిగజార్చేందుకు పన్నాగం పన్నాయని ప్రొఫెసర్ జానయ్య ఆరోపించారు.

నిజామాబాద్ జిల్లా రుద్రూర్‌లోని కాలేజ్ ఆఫ్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో 12 ఏళ్లుగా పనిచేస్తున్న మరో వ్యక్తిని హైదరాబాద్‌కు బదిలీ చేస్తూ, సదరు మహిళా అధ్యాపకురాలిని 2026 సెప్టెంబర్ 11న నిబంధనల ప్రకారం సాధారణ గ్రూప్ బదిలీ చేశారని, ఈ బదిలీని జీర్ణించుకోలేకనే ఆమె ఈ ఆరోపణలకు తెరలేపారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

నవంబర్ 7న సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో సదరు అధ్యాపకురాలు చేసిన వ్యాఖ్యలు పూర్తిగా కల్పితమని, 2026 జనవరి నుండి జూన్ మధ్య వేధింపులు జరిగాయని ఆరోపిస్తూ 11 నెలల పాటు ఎలాంటి ఫిర్యాదు చేయకుండా మౌనంగా ఉండి, ఇప్పుడు బదిలీ తర్వాత ఆరోపణలు చేయడం ఆరోపణల డొల్లతనాన్ని తెలియజేస్తోందని వీసీ పేర్కొన్నారు. 35 ఏళ్ల కళంకం లేని వృత్తి జీవితంలో ఏనాడూ మహిళా సహోద్యోగుల పట్ల అనుచితంగా ప్రవర్తించలేదని, 64 ఏళ్ల వయస్సులో తన వ్యక్తిగత నిజాయితీని, వీసీ పదవి గౌరవాన్ని మంటగలిపేందుకు ఈ కుట్ర జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

డిజిపికి వీసీ విజ్ఞప్తి : 1.

తనకు, సదరు అధ్యాపకురాలికి మధ్య జరిగిన వాట్సాప్ చాట్లు, కాల్ హిస్టరీలు సహా అన్ని డిజిటల్ ఆధారాలను క్షుణ్ణంగా పరిశీలించి నిష్పాక్షిక విచారణ జరపాలి.

2. ఈ కుట్ర వెనుక ఉన్న అసలు సూత్రధారుల పాత్రను బయటపెట్టాలి.

సత్యం ఎప్పటికీ జయిస్తుందని, పోలీసులు వెంటనే స్పందించి సమగ్ర దర్యాప్తు జరపాలని ప్రొఫెసర్ జానయ్య తన ఫిర్యాదులో కోరారు.

విద్యా విప్లవానికి బాటలు వేసిన మేధావి

స్వతంత్ర భారత తొలి విద్యామంత్రి అబుల్ కలాం ఆజాద్



పరిగి, నవంబర్ 10 (ప్రజా జ్యోతి) : అబుల్ కలాం ఆజాద్ జన్మదినం నవంబర్ 11 సంద ర్భంగా ఆయనకు నివాళులర్పిస్తూ ప్రత్యేక కవిత అక్షర వెలుగుల సమర యోధుడు అక్షర దీపం వెలిగించిన దాత విద్యారంగానికి దివ్య ప్రధాత సాంకేతిక విద్యకు పునాదివేసి ఐఐటి లో ప్రగతి నిలిపి..... అక్షర తిమిరాన్ని తరిమివేసి విజ్ఞాన తోటను ఉపయోగించిన విద్యావేత్త యు జి సి ఆధ్యుడు బ్రిటిష్ చట్టాలకు నిరసనగా సహాయ నిరాకరణ ఉద్యమం మహాత్మా గాంధీ ఆశలకు ఆదర్శాలకు అనుగుణంగా స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న స్వాతంత్ర సమరాన సమరయోధుడు భారత దేశ మొదటి విద్యా శాఖ మంత్రిగా విద్యా విప్లవానికి బాటలు వేసిన మేధావి అబుల్ కలాం ఆజాద్..... బహు భాషా కోవిదుడు కవి, రచయిత తత్వవేత్త , వక్త అరబిక్, ఉర్దూ ,పారశీకం, హిందీ, ఆంగ్లం, బెంగాలీ తదితర భాషల్లో విశేష ప్రావీణ్యం సంపాదించిన మేధావి కుల మతాల కన్నా దేశమే మిన్న అని చాటిన అఖండ భారత ఐక్యత రూపం సమతా మమతల సందేశమిచ్చిన మహాత్ముడు భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయాలు సాధించడమే ఆయనకు ఘనమైన నివాళి.

రచన...
ఎండి ఉస్మాన్ అలీ
ప్రధానోపాధ్యాయులు
బహుజన రచయితల సాహిత్య అకాడమీ ఏపీజే అబ్దుల్ కలాం నేషనల్ అవార్డు గ్రహీత

గుండెపోటుతో మాజీ సర్పంచ్ మృతి



ధారూర్, నవంబర్ 10 (ప్రజా జ్యోతి): మండల పరిధిలోని గడ్డమీదగంగారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కుర్వ చంద్రయ్య (50) మంగళవారం ఆకస్మికంగా గుండెపోటుతో మృతి చెందారు. రోజువారీ వ్యవసాయ పనుల్లో భాగంగా పొలానికి వెళ్లిన చంద్రయ్య పత్తి సంచులను బైక్‌పై ఇంటికి తీసుకొచ్చారు. అనంతరం ఇంట్లోకి వెళ్లిన ఆయన ఎంతసేపటికీ బయటకు రాకపోవడంతో కుటుంబ సభ్యులకు అనుమానం కలిగింది. దీంతో వారు వెళ్లి చూడగా చంద్రయ్య అప్పటికే మృతిచెంది కనిపించారు. ఆయన ఆకస్మిక మరణంతో కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు.

చంద్రయ్య మరణం పార్టీకి తీరని లోటు : చంద్రయ్య మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. ఆయన అకాల మరణం పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. చంద్రయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకుడు వేణుగోపాల్ రెడ్డి, గ్రామ సర్పంచ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు సంతాపం వ్యక్తం చేశారు.

విద్యార్థుల భవిష్యత్తుకు ఇంటర్మీడియట్ విద్య కీలకం

జేడీ లక్ష్మీనారాయణ

ఎల్బీనగర్ చంపాపేట, నవంబర్ 10 (ప్రజా జ్యోతి) : విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఇంటర్మీడియట్ విద్య ఎంతో కీలకమని మాజీ ఐపీఎస్ అధికారి వి.వి. లక్ష్మీనారాయణ (జేడీ) అన్నారు. చంపాపేటలోని విజయ కన్వెన్షన్‌లో వేదాంత్ ఐఐటీ--నీట్ అకాడమీ, శ్రీ ఆకాశ్ నూతన కళాశాల ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జేడీ లక్ష్మీనారాయణ విద్యార్థులను ఉద్దేశించి పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాలను ఎంతో శ్రద్ధతో, క్రమశిక్షణతో చదవాలని సూచించారు. అయ్యప్ప దీక్షను 41 రోజుల పాటు భక్తిశ్రద్ధలతో ఆచరించినట్లుగానే, విద్యార్థులు కూడా రెండేళ్లపాటు చదువుపై దీక్షతో దృష్టి సారించి ఉన్నత ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఇతరులతో పోటీ పడటం కంటే తమతో తామే పోటీ పడుతూ, ప్రతి రోజూ కొత్త విషయాలు నేర్చుకోవాలని చెప్పారు.

సబ్జెక్టులపై పూర్తి అవగాహన పెంచుకోవడంతో పాటు నిరంతర అభ్యాసం అవసరమని, సెల్‌ఫోన్లకు దూరంగా ఉంటూ లక్ష్యసాధనపై దృష్టి పెట్టాలని సూచించారు. మనం ఎంచుకునే కళాశాల కూడా భవిష్యత్తు రూపుదిద్దుకోవడంలో ముఖ్యపాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. జీవితాంతం విద్యార్థులుగానే ఉంటూ కొత్త విషయాలను తెలుసుకునే ఆసక్తిని ప్రతి ఒక్కరూ పెంపొందించుకోవాలని అన్నారు.

అమ్మాయిలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అద్భుతంగా ఉన్నాయని జేడీ ప్రశంసించారు. దేశ అభివృద్ధి నేటి యువతపై ఆధారపడి ఉందని, విద్యార్థులు ఉన్నతంగా ఎదిగి తల్లిదండ్రులు గర్వపడేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం ప్రతినిధి వై. రాజేందర్ రెడ్డిని జేడీ ప్రత్యేకంగా అభినందించారు. వేదాంత్ ఐఐటీ--నీట్ అకాడమీ ద్వారా విద్యార్థులకు ఐఐటీ, నీట్‌తో పాటు ఫౌండేషన్ కోర్సుల్లో నాణ్యమైన శిక్షణ అందించాలనే లక్ష్యంతో కళాశాలను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, కళాశాల సిబ్బంది, పలువురు విద్యావేత్తలు పాల్గొన్నారు.

లక్ష మందితో కరీంనగర్‌లో బీజేపీ మహా పాదయాత్ర

హాజరుకానున్న బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ : కేంద్ర మంత్రి బండి సంజయ్

కరీంనగర్ బ్యూరో,నవంబర్ 10 (ప్రజాజ్యోతి): కరీంనగర్‌లో త్వరలో లక్ష మందితో బీజేపీ ఆధ్వర్యంలో మహా పాదయాత్ర నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ తొలిసారిగా కరీంనగర్‌కు రానున్న నేపథ్యంలో దేశవ్యాప్తంగా చర్చ జరిగేలా మహా పాదయాత్రను నిర్వహించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఈ పాదయాత్రకు నితిన్ నబిన్‌తో పాటు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.మహా పాదయాత్ర ఏర్పాట్లపై చర్చించేందుకు మంగళవారం కరీంనగర్‌లోని ఎంపీ కార్యాలయంలో పార్లమెంట్ నియోజకవర్గ కోర్ కమిటీ నేతలతో బండి సంజయ్ సమావేశమయ్యారు. గాంధీ సర్కిల్, వైశ్య భవన్ నుంచి టవర్ సర్కిల్ మీదుగా కమాన్ వరకు పాదయాత్ర నిర్వహించేలా ప్రణాళిక రూపొందించారు. ఈ యాత్రకు కనీసం లక్ష మందిని సమీకరించే లక్ష్యంతో పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. 'సర్' పేరిట కాంగ్రెస్, ఇండీ కూటమి విపక్షాలు రాజ్యాంగ సంస్థలపై దుష్ప్రచారం చేస్తూ ప్రజల్లో అపోహలు సృష్టిస్తున్నాయని ఆరోపించారు.



ఎన్నికల సంఘం ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నాలను తిప్పికొట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ అంశాలపై ప్రజలకు వాస్తవాలను వివరించేందుకే నితిన్ నబిన్ కరీంనగర్ పర్యటనకు వస్తున్నారని తెలిపారు.మహా పాదయాత్రలో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు పాల్గొనేలా పోలింగ్ బూత్ స్థాయి నుంచి శక్తి కేంద్రాలు, మండలాల వారీగా సమావేశాలు నిర్వహించాలని నేతలకు సూచించారు. జన సమీకరణపై ప్రత్యేక దృష్టి సారించాలని, మీడియా, సోషల్ మీడియా వేదికగా విస్తృత ప్రచారం చేపట్టాలని కోరారు.ఈ సమావేశంలో కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల బీజేపీ అధ్యక్షులు సాయిని మల్లేశం, రెడ్డబోయిన గోపి, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ, గంగాడి కృష్ణారెడ్డి, సీనియర్ నేతలు కోమల అంజనేయులు, నల్లాల ఓదేలు, మోహన్ రెడ్డి, బోయినిపల్లి ప్రవీణ్ రావు, గుజ్జు శ్రీను, కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, కోహెడ వెంకన్న, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యాదవ భవనానికి ప్రహారీ గోడ మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

రాయికల్, నవంబర్ 10 (ప్రజా జ్యోతి): రాయికల్ మండలం, తాట్లవాయి గ్రామంలోని యాదవ కుల సంఘ భవనానికి ప్రహారీ గోడ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని తాట్లవాయి గ్రామ సర్పంచ్



ఆధ్వర్యంలో యాదవ కుల సంఘ సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను కోరారు. యాదవ భవనానికి ప్రహారీ గోడ నిర్మాణం అవసరాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీ జగిత్యాల జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు లావుడ్యా సురేందర్ నాయక్, యాదవ సంఘ సభ్యులు కంది రంజిత్, కొండవేణి గంగాధర్, కొండవేణి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా లయన్స్ క్లబ్ సేవలు

రాయికల్‌లో ఉచిత మధుమేహం, బీపీ వైద్య శిబిరం

రాయికల్, నవంబర్ 10 (ప్రజా జ్యోతి): రాయికల్ పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో లయన్స్ క్లబ్ రాయికల్ ఆధ్వర్యంలో ఉచిత మధుమేహం, రక్తపోటు (బీపీ) వైద్య పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు, వ్యాధులను ముందస్తుగా గుర్తించాలనే లక్ష్యంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో మొత్తం 45 మందికి ఉచితంగా మధుమేహం, బీపీ పరీక్షలు నిర్వహించారు. ప్రజలు తమ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఈ సందర్భంగా



నిర్వాహకులు సూచించారు. అలాగే వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. సేవే మా లక్ష్యం – ప్రజల ఆరోగ్యమే మా ధ్యేయం అనే నినాదంతో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్, కౌన్సిలర్ రాకేష్ నాయక్, కొత్తపెల్లి రంజిత్, సామల్ల సత్యనారాయణ, సంకోజి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యలపై రెవెన్యూ అధికారులు స్పందించి సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలి

సర్పంచ్ పోతుపెద్ది కవిత కిషన్ రెడ్డి విన్నపం
సమస్యలపై ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తులను స్పందించడం లేదని సర్పంచ్ ఆరోపణ

ముత్తారం నవంబర్,10 (ప్రజా జ్యోతి): మండలంలోని ఓడేడు గ్రామానికి చెందిన భూ సమస్యపై ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తులకు రెవెన్యూ అధికారులు స్పందించడం లేదని ఓడేడు సర్పంచ్ పోతుపెద్ది కవిత కిషన్ రెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కాల్వపల్లి కి వెళ్లే రహదారి కబ్జాబ్ గురవుతుందని సరిహద్దులు ఏర్పాటు చేయాలని , గ్రామ స్మశాన వాటిక భూమిని ఆక్రమించుకుంటున్నారని దాని చుట్టూ సరిహద్దులు ఏర్పాటు చేయాలని అలాగే గ్రామ శివారులో ఉన్న సర్వేనెంబర్ 402 లో 61 ఎకరాల సీలింగ్ భూమి ఉండగా



దాన్ని నిషేధిత జాబితాలో చేర్చి ప్రస్తుత ఉన్న కలెక్టర్ 30 ఎకరాలు నిషేధిత జాబితా నుంచి తొలగించి పట్టా చేసుకుని వెసులుబాటు కల్పించారని అది ఎలా చేశారని ప్రశ్నించారు ఇదే విషయం పై సిలింగ్ భూమిని 61ఎకరాలను నిషేధిత జాబితాలో ఉంచి సర్వే చేసి సరిహద్దులు ఏర్పాటు చేయాలని అట్టి భూమిలో వివో బిల్డింగ్ మరియు అంగన్వాడి బిల్డింగ్ నిర్మాణానికి కేటాయించాలని ఉప సర్పంచ్ దాసరి ప్రశాంత్ మరియు సర్పంచ్ ఎన్నిసార్లు ప్రజావాణిలో దరఖాస్తు చేసినప్పటికి రెవెన్యూ అధికారులు స్పందించడం లేదని ఆమె తెలిపారు ఒక మహిళ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ ప్రజావాణిలో దరఖాస్తు చేస్తే పట్టించుకోని అధికారులు సామాన్యుల సమస్యలు ఎలా పరిష్కరిస్తారని ప్రశ్నించారు.

రాజన్న సిరిసిల్ల జిల్లా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జిల్లా కన్వీనర్ గా అతికం రాజశేఖర్ గౌడ్,జిల్లా కో కన్వీనర్ గా కొడారి శ్రీనివాస్ రెడ్డి నియామకం

కొత్తపల్లి / నవంబర్ 10 ,(ప్రజా జ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జిల్లా కన్వీనర్ గా అతికం రాజశేఖర్ గౌడ్ ను కో కన్వీనర్ గా కొడారి శ్రీనివాస్ రెడ్డిని నియమిస్తూ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ



రాష్ట్ర యాక్టింగ్ ప్రధాన కార్యదర్శి అంబటి జోజి రెడ్డి నియామక పత్రాన్ని వారికి అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంబటి జోజి రెడ్డి మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేయాలని సంస్థ గత కమిటీల నియామకానికి పనిచేయాలని పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా ముందుండి పోరాడాలని తెలిపారు. తమ నియామకానికి సహకరించిన రాష్ట్ర యాక్టింగ్ ప్రధాన కార్యదర్శి అంబటి జోజి రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

గ్రామీణ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్
వీరాపూర్‌లో రూ.10 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభం

రాయికల్, నవంబర్ 10 (ప్రజా జ్యోతి) రాయికల్ మండలం వీరాపూర్ గ్రామంలోని ఎల్లమ్మ ఆలయం సమీపంలో రూ.10 లక్షల నిధులతో నిర్మించిన నూతన సీసీ రోడ్డును జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్



కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు అందించడమే లక్ష్యమని తెలిపారు. రాయికల్ మండలంలో ఇప్పటివరకు 911 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, 732 నిర్మాణ దశలో ఉన్నాయని, వీరాపూర్‌లో ఇప్పటికే 12 ఇళ్లు మంజూరు కాగా, రెండో విడతలో మరో 21 ఇళ్లు మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. వీరాపూర్–రామాజీపేట రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు ఆరుతడి పంటలకు ప్రాధాన్యత నిస్తూ విద్యుత్, నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. జగిత్యాల రైతుల కోసం రైతుబజార్లు, మార్కెట్లను అభివృద్ధి చేసి హోల్‌సేల్ మార్కెట్‌గా తీర్చిదిద్దినట్లు తెలిపారు. అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామస్వామి, జిల్లా ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, ఏఎంసీ చైర్మన్ రవీందర్ రావు, పీఏసీఎస్ చైర్మన్ ధీటీ రాజిరెడ్డి, ఏనుగు మల్లారెడ్డి, ఎంపీడీవో చిరంజీవి, తహసీల్దార్ నాగార్జున, మాజీ సర్పంచ్ మల్లయ్య, ఉపసర్పంచ్ నర్సారెడ్డి, కిషన్ రావు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ స్వామిరెడ్డి, నాయకులు కోల శ్రీనివాస్, బెజ్జంకి మోహన్ ప్రసాద్, మాజీ ఏఎంసీ చైర్మన్ గన్నె రాజరెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు సురేందర్ నాయక్, సర్పంచులు, వార్డు సభ్యులు, రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

గీతా కార్మికుల ప్రాణ రక్షణకు కాటమయ్య కిట్లు

విద్యార్థుల భవిష్యత్తు కోసం రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం
విమర్శలకు అభివృద్ధి పనులతోనే సమాధానం చెబుతాం
జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

రాయికల్, నవంబర్ 10 (ప్రజా జ్యోతి) గీతా కార్మికుల సంక్షేమం, వారి ప్రాణాలకు భద్రత



కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కాటమయ్య రక్షణ కిట్లను అందుబాటులోకి తీసుకువచ్చిందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పలువురు మేధావులతో కలిసి పరిశోధనలు చేయించి రూపొందించిన ఈ రక్షణ కిట్లు గీతా కార్మికులకు శ్రీరామరక్షగా నిలుస్తాయని పేర్కొన్నారు. గీతా కార్మికుల వృత్తి ఎంతో ప్రమాదకరమైనదని, తాటి చెట్లు ఎక్కే సమయంలో ప్రమాదవశాత్తు కిందపడితే ప్రాణాపాయం ఏర్పడటమే కాకుండా తీవ్ర గాయాలపాలయ్యే పరిస్థితులు ఉంటాయని అన్నారు. ఇలాంటి ప్రమాదాలను నివారించి, గీతా కార్మికుల ప్రాణాలకు రక్షణ కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కాటమయ్య రక్షణ కిట్లను అందిస్తోందని తెలిపారు. ప్రతి గీత కార్మికుడు ఈ కిట్లను తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే వివరించారు. జగిత్యాల నియోజకవర్గంలోని తాటిపల్లి–మోరపల్లి శివారులో సుమారు రూ.200 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ పాఠశాల అందుబాటులోకి వస్తే 2,650



మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించబడతాయని పేర్కొన్నారు. విద్యార్థులకు పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరే కొందరు సీనియర్ నాయకులే, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం రూ.200 కోట్లతో చేపడుతున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులకు అడ్డంకులు సృష్టించే ప్రయత్నాలు చేయడం విచారకరమని అన్నారు. అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నాలు సరికాదని, ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఎన్ని విమర్శలు వచ్చినా వాటికి అభివృద్ధి పనులతోనే సమాధానం చెబుతామని స్పష్టం చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అందించనున్న ఆసరా పెన్షన్లలో అర్హులైన గీత కార్మికులకు కూడా పెన్షన్లు అందేలా తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గౌడ కుల సంఘాల అభివృద్ధికి, గీత కార్మికుల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని డాక్టర్ సంజయ్ కుమార్ తెలిపారు.

ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

నేరనియంత్రణపై నిఘా ఉంచుతూ ప్రజలకు మెరుగుయినా సేవలాందించాలి

ఇల్లంతకుంట నవంబర్ 10(ప్రజా జ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్‌ను మంగళవారం జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆకస్మికంగా తనిఖీ



చేసి పోలీస్ స్టేషన్ నిర్వహణ, సిబ్బంది విధులు, కేసుల దర్యాప్తు పురోగతి, ప్రజలకు అందిస్తున్న పోలీస్ సేవలను సమీక్షించారు. ఈసందర్భంగా ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ..నేర నియంత్రణపై నిరంతరం అప్రమత్తంగా ఉంటూ రౌడీషీటర్లు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు.స్టేషన్ పరిధిలో తరచూ ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ నేరాల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించాలని, ఎఫ్ఐఆర్ నమోదు చేయాల్సిన కేసుల్లో ఎలాంటి జాప్యం చేయకుండా కేసులు నమోదు చేసి దర్యాప్తును వేగవంతం చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ రికార్డులు, రిజిస్టర్లను క్రమబద్ధంగా నిర్వహించడంతో పాటు స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, కేసులకు సంబంధించిన వాహనాలను భద్రపరచాలని



ఆదేశించారు. పోలీస్ అధికారులు బ్లూకోల్ట్స్, పెట్రోకార్ సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, గ్రామాల్లో రాత్రి సమయాల్లో గస్తీ ముమ్మరం చేయాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణయే లక్ష్యంగా ప్రతి రోజు స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని ఎస్పీ స్పష్టం చేశారు. ఎస్పీ వెంట డిఎస్పీ నాగేంద్రచారి, సిఐ నాగేశ్వరరావు, ఎస్.ఐ ఉపేంద్ర చారి, లక్ష్మి పోలీస్ , సిబ్బంది పాల్గొన్నారు .

వి.ఓ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

ఎలిగేడు నవంబర్ 10 (ప్రజా జ్యోతి) మండలంలోని ర్యాకల్ దేవ్ పల్లి, రాములపల్లి, నర్సాపూర్ ,బురహాన్ మియాపేట, నారాయణ పల్లి గ్రామాల్లో మహిళా భవనాల నిర్మాణానికి పెద్దపల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు (విజ్జన్న) భూమిపూజ చేసి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలనే గొప్ప ఆలోచనతో, మహిళలకు ప్రత్యేక వేదికలు కల్పించాలనే లక్ష్యంతో ఈ భవనాల నిర్మాణానికి నిధులు కేటాయించి పనులు ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు నేటి సమాజంలో అన్ని రంగాల్లో రాణిస్తూ తమ ప్రతిభను చాటుకోవాలని ఆకాంక్షించారు. మహిళల అభివృద్ధి, ఆర్థిక స్వావలంబన, సామాజిక చైతన్యం కోసం ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. మహిళా భవనాలు అందుబాటులోకి వస్తే మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు, అవగాహన సదస్సులు, ఇతర సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు దుగ్యాల సంతోష్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ పొట్యాల రమేష్, వైస్ చైర్మన్ ఓరుగంటి వెంకటేశ్వరరావు, సర్పంచులు, ఏలేటి వెంకట్రెడ్డి, కప్పల ప్రవీణ్, పల్లెల వెంకటేష్ గౌడ్, మారం కొమురయ్య, రజిత లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

వేములవాడలో కలకలం..

బావిలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం!
మృతుడి వయస్సు 30–35 ఏళ్లు..
కుడిచేతిపై ప్రత్యేకమైన పచ్చబొట్లు
గుర్తింపు కోసం పోలీసుల విజ్ఞప్తి

వేములవాడ,నవంబర్,10:ప్రజాజ్యోతి. వేములవాడ పట్టణంలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం కావడం స్థానికంగా కలకలం రేపింది. పట్టణంలోని జగిత్యాల బస్టాండ్ ప్రాంతంలో ఓ వైన్స్ వెనుక ఉన్న బావిలో గుర్తుతెలియని పురుషుడి మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. ఈ ఘటనకు సంబంధించి మృతుడి వివరాలు తెలుసుకునేందుకు వేములవాడ పట్టణ పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 8వ తేదీన



(08-11-2026) జగిత్యాల బస్టాండ్ సమీపంలోని వైన్స్ వెనుక ఉన్న బావిలో ఓ వ్యక్తి మృతదేహం ఉన్నట్లు గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని వెలికితీసి, తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టారు. అయితే మృతుడి వద్ద ఎలాంటి గుర్తింపు పత్రాలు లభించాయా అనే వివరాలను పోలీసులు వెల్లడించలేదు. ప్రస్తుతం మృతుడి గుర్తింపును నిర్ధారించే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి.

మృతుడి ఆనవాళ్లు ఇవే..

మృతుడి వయస్సు సుమారు 30 నుంచి 35 సంవత్సరాల మధ్య ఉంటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు. అతను టీ-షర్ట్, జీన్స్ ప్యాంట్ ధరించి ఉన్నట్లు తెలిపారు. అయితే మృతుడిని గుర్తించేందుకు వీలుగా అతడి కుడిచేతిపై ఉన్న పచ్చబొట్లు (టాటూలు) కీలక ఆనవాళ్లుగా మారాయి. మృతుడి కుడిచేతిపై “ఊర్మిళ ఐ లవ్ యు” అనే అక్షరాలతో పాటు త్రిశూలం, డమరుకం, ఓంకారం గుర్తులతో కూడిన పచ్చబొట్లు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ప్రత్యేకమైన ఆనవాళ్ల ఆధారంగా మృతుడిని గుర్తించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు.

ఆచూకీ తెలిసిన వారు సమాచారం అందించాలి..

మృతుడిని ఎవరైనా గుర్తించినా, ఆయన కుటుంబ సభ్యులు, బంధువులు లేదా స్నేహితుల వివరాలు తెలిసినా వెంటనే వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు కోరుతున్నారు.

సంప్రదించాల్సిన ఫోన్ నంబర్: 8712656413:

అదేవిధంగా ప్రజలు ఈ సమాచారాన్ని వాట్సాప్, ఫేస్‌బుక్ తదితర సోషల్ మీడియా వేదికలతో పాటు ఇతర మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఈ సమాచారం మృతుడి కుటుంబ సభ్యులకు చేరడం ద్వారా ఆయన గుర్తింపు సాధ్యమవుతుందని ఆశిస్తున్నారు. గుర్తుతెలియని మృతుడికి సంబంధించిన వివరాలు తెలిసిన ప్రతి ఒక్కరూ పోలీసులకు సమాచారం అందించి, మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం చేరవేయడంలో సహకరించాలని వేములవాడ పట్టణ పోలీసులు కోరుతున్నారు.

ఏఎంసీ చైర్మన్‌ను అభినందించిన దోమ, ఐఎన్‌టీయుసీ కోటి



సత్తుపల్లి నవంబర్10 (ప్రజా జ్యోతి) సత్తుపల్లి,వేంసూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన చల్లగుళ్ల నరసింహారావుని మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ, భవిష్యత్తులో రైతుల సంక్షేమం కోసం మరింత సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు, పిల్లి మల్లికార్జున్, మట్టా చెన్నారావు,రమేష్ తన్నీరు శ్రీను, గుంజా వెంకటేశ్వరరావు, బల్లెం చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలతో పాటు

విద్యార్థుల్లో స్ఫూర్తి నింపిన ఎన్నారై యువకుడు

- వీధిలైట్ల వితరణ.. ఎస్ఎస్సి విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం ప్రకటన



చింతకాని నవంబర్ 10ప్రజాజ్యోతి :సేవా కార్యక్రమాలతో గ్రామాభివృద్ధికి తోడ్పడటమే కాకుండా, విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి, లక్ష్యసాధన పట్ల పట్టుదల పెంపొందించేందుకు ఎన్నారై యువకుడు భాగం రాకేష్ ముందడుగు వేశారు. మండల పరిధిలోని గోవిందాపురం (ఏ) గ్రామానికి చెందిన ఆయన, భాగం సేవా ఫౌండేషన్ ద్వారా చేపడుతున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా చింతకాని మండలం చిన్నమండల గ్రామ పంచాయతీకి రూ.15 వేల విలువైన వీధిలైట్లను అందజేశారు.అనంతరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు వెళ్లి పదో తరగతి విద్యార్థులతో మమేకమయ్యారు. ప్రేరణ కలిగే అంశాలను చెబుతూ విద్యార్థులను చైతన్యపరిచారు. క్రమశిక్షణతో చదివి పదో తరగతిలో 500 మార్కులు సాధించిన ప్రతి విద్యార్థికి రూ.5 వేల నగదు బహుమతి అందజేస్తానన్నారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో చదివి ఉన్నత ఫలితాలు సాధించాలని ప్రోత్సహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పర్చ రామచంద్రరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాగం రాకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామానికి అవసరమైన వీధిలైట్లు అందించడంతో పాటు విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించేలా ప్రోత్సాహక బహుమతులు ప్రకటించడం అభినందనీయమన్నారు. యువకుడైనప్పటికీ సామాజిక బాధ్యతతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ తంగిరాల మాధవి, భాగం పాపారావు, గుండ్ల సాలయ్య,తంగిరాల నరసింహారావు గుండ్ల రాంబాబు, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయిలో చింతకాని ఎంఈఓకు అరుదైన గౌరవం

- వేదికపై సలాది రామారావుకు ఘన సన్మానం
- విద్యారంగంలో సేవలకు సముచిత గుర్తింపుమండలానికి గర్వకారణంగా నిలిచిన సత్కారం



చింతకాని నవంబర్ 10 ప్రజాజ్యోతి :ఖమ్మం కలెక్టర్ కార్యాలయంలో సమగ్ర శిక్షా ఖమ్మం ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన ఆల్ రౌండ్ స్కూల్స్ అచీవ్‌మెంట్ కార్యక్రమంలో చింతకాని మండల విద్యాశాఖాధికారి సలాది రామారావుకు ఘన సన్మానం లభించింది. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీమతి వాసంతి చేతుల మీదుగా ఆయన శాలువాతో సత్కరించబడి జ్ఞాపికను అందుకున్నారు. విద్యారంగంలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ పాఠశాలల అభివృద్ధి విద్యార్థుల విద్యా ప్రగతి ప్రభుత్వ విద్యా కార్యక్రమాల అమలులో అందిస్తున్న సేవలను గుర్తించి ఈ గౌరవం కల్పించారు. జిల్లా స్థాయి వేదికపై చింతకాని మండల ఎంఈఓకు లభించిన ఈ గుర్తింపు మండల విద్యాశాఖకు ప్రత్యేక గౌరవంగా నిలిచింది. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపునకు సమష్టి కృషి అవసరమని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీమతి వాసంతి చేతుల మీదుగా సన్మానం అందుకోవడంపై పలువురు అభినందనలు తెలిపారు

పట్టుదల ఉంటే పోలీస్ ఉద్యోగం మీదే

- ఉచిత శిక్షణతో ఉద్యోగాల బాట
- సింగరేణి పోలీస్ సంయుక్తంగా ఉచిత కోచింగ్
- పోలీస్ అభ్యర్థులకు పోలీస్ భరోసా
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్







భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రైమ్ ప్రతినిధి. నవంబర్ 10, (ప్రజాజ్యోతి) : – పోలీస్ ఉద్యోగం సాధించాలన్న లక్ష్యంతో కష్టపడి చదువుతున్న నిరుద్యోగ యువతకు జిల్లా పోలీస్ శాఖ అండగా నిలిస్తుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ అన్నారు.మంగళవారం పోలీస్ శాఖ,సింగరేణి సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాల ఉచిత శిక్షణ తరగతుల్లో పాల్గొన్న అభ్యర్థులకు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు స్వయం గా హాజరై ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ ఉద్యోగం అంటే కేవలం చదువు మాత్రమే కాదు, క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధన అని స్పష్టం చేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ ఉచిత శిక్షణ అవకాశాన్ని ప్రతి ఒక్క అభ్యర్థి పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అధ్యాపకులు చెప్పే సూచనలు పాటిస్తూ, ప్రణాళికాబద్ధంగా చదివితేనే పోటీ పరీక్షల్లో విజయం సాధ్యమవుతుందన్నారు. సమయ పాలన పాటిస్తూ నిరంతరం సాధన చేస్తూ, తమ లక్ష్యాన్ని స్పష్టంగా నిర్దేశించుకొని కష్టపడి చదివి పోలీస్ ఉద్యోగాన్ని సాధించాలని అభ్యర్థులకు పిలుపునిచ్చారు. పోలీస్ శాఖ, సింగరేణి సంయుక్తంగా అందిస్తున్న ఈ శిక్షణ ద్వారా అభ్యర్థులు మంచి ఫలితాలు సాధించి పోలీస్ శాఖలో ఉద్యోగాలు పొందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్బీ ఇన్ స్పెక్టర్ ఇ. శ్రీనివాస్, ఆర్ఐ ఆపరేషన్స్ బి. రవి, ఆర్ఐ వెల్ఫేర్ కృష్ణారావు, అధ్యాపక బృందం, పోలీస్ అధికారులు, శిక్షణ పొందుతున్న అభ్యర్థులు పాల్గొన్నారు.

సత్తుపల్లి నుండి అన్నవరం, పంచారామాలకు ప్రత్యేక డీలక్స్ బస్సులు

- కరపత్రాలు విడుదల చేసిన డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ
- ఒక ఫోన్ కాల్‌తో అన్నవరం, పంచారామాల బస్సులకు రిజర్వేషన్ సౌకర్యం



సత్తుపల్లి నవంబర్10(ప్రజా జ్యోతి) కార్తీక మాసం సందర్భంగా భక్తుల సౌకర్యార్థం సత్తుపల్లి డిపో నుండి అన్నవరం, పంచారామాలకు ప్రత్యేక డీలక్స్ బస్సులు ఏర్పాటు చేసినట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్తీక మాసంలో ఏర్పాటు చేసిన స్పెషల్ బస్సులకు సంబంధించి కరపత్రాలను ఆయన విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సత్తుపల్లి డిపో నుండి ఈనెల 15, 22, 29 తేదీలు, డిసెంబర్ 6 తేదీలలో పంచారామాలకు, అన్నవరం కు ప్రతి ఆదివారం రాత్రి 10 గంటలకు బస్సులు బయలుదేరుతాయి అని అన్నారు. పంచారామాలకు పెద్దలకు చార్జీ రూ..1480 రూపాయలు ,పిల్లలకు చార్జీ రూ.. 780 రూపాయలు గా నిర్ణయించినట్లు ఆయన వివరించారు. అన్నవరం కు చార్జి పెద్దలకు 610 పిల్లలకు 350 రూపాయల గా నిర్ణయించినట్లు డిపో మేనేజర్ తెలిపారు. ప్రయాణికుల సౌకర్యార్థం పంచారామాలకు 95820 సర్వీస్ నెంబర్ తో, అన్నవరంకు 98000 సర్వీస్ నెంబర్ తో ఆన్లైన్ సౌకర్యం కల్పించినట్లు ఆయన తెలిపారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా నవంబర్ 23వ తేదీ సోమవారం రాత్రి ప్రత్యేక డీలక్స్ బస్సు అన్నవరం, పంచారామాలకు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు 9866619189, 7032182456, 9959225962, 9959225990 సంప్రదించవచ్చును అని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ ఎస్ సాహితి, స్టేషన్ మేనేజర్ జాలాది.ఆనందం, టి ఐ 3 జాకబ్, మస్తాన్ బి, హుస్సేన్, శివకోటి తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా ఉన్న రెండు పడక గదుల

ఇళ్లను ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు అందించాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా చేపట్టాలి
- రెండు పడక గదుల ఇళ్ల ను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్



పాలేరు ఆర్‌సీ నవంబర్10 ప్రజాజ్యోతి ఖమ్మం జిల్లాలో వివిధ దశల్లో అసంపూర్తిగా నిలిచిపోయిన రెండు పడక గదుల ఇళ్ల ను యథాస్థితిలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు అందజేతకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. మంగళవారం క్షేత్రస్థాయిలో పలు మండలాల్లోని రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నేలకొండపల్లి మండలం గువ్వలగూడెం గ్రామంలో 30, సింగిరెడ్డిపాలెం గ్రామంలో 48, శంకరగిరి తండా గ్రామంలో 30, కూసుమంచి మండలం మల్లెపల్లి గ్రామంలో 16, ఖమ్మం అర్బన్ మండలం దంసలాపురంలో 192 అసంపూర్తిగా ఉన్న రెండు పడక గదుల ఇళ్లను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇళ్ల నిర్మాణాలను ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయో అదే స్థాయి నుంచి పూర్తి చేసుకునేందుకు అంగీకారంతో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గుర్తించి వారికి కేటాయించవలసిందిగా అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, పూర్తిగా పారదర్శకమైన విధానాన్ని అవలంబించాలని తెలిపారు. ఇళ్ల సముదాయాల వద్ద విద్యుత్, శానిటరీ, త్రాగునీటి సరఫరా తదితర మౌళిక సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, తహశీల్దార్ లు రాంప్రసాద్, సైదులు, విజయేందర్ రెడ్డి, జయచంద్ర, హౌజింగ్ డీఈ కె. జగ్రామ్, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





మారుమూల గ్రామాలకే పెద్దపీట..

- డిసెంబర్ నెలాఖరులోగా రీసర్వే పూర్తి.. భూ సమస్యలకు చెక్..!
- రైతుల సమస్యలపై స్పందన..!
- అటవీ – రెవెన్యూ భూములకు స్పష్టత.. రైతులకు ఊరట..!
- రామ్ నగర్ నుంచి పాములపాడు వరకు రోడ్డు నిర్మాణం లేదు.. కలెక్టర్ దృష్టికి గ్రామస్తులు..!
- ప్రతి గ్రామానికి సంక్షేమ పథకాలు.. చివరి గ్రామం వరకు అభివృద్ధి..!
- భద్రాద్రి మణుగూరు చిన్నరాయిగూడెంలో జిల్లా కలెక్టర్ పర్యటన..



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రైమ్ ప్రతినిధి / మణుగూరు. నవంబర్ 10, (ప్రజాజ్యోతి)... మారుమూల గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాలు ప్రతి చివరి గ్రామానికి చేరాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులకు ఆదేశించారు. మంగళవారం మణుగూరు మండలం చిన్నరాయిగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న భూముల రీసర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామ సరిహద్దులు, అటవీ భూముల సరిహద్దులు, భూముల విస్తీర్ణం, సర్వే పురోగతిపై సర్వేయర్లను అడిగి వివరాలు తెలుసుకున్నారు.

1,395 ఎకరాల విస్తీర్ణంలో 554 ఎకరాలు అటవీ భూమి..

చిన్నరాయిగూడెం గ్రామానికి సంబంధించి మొత్తం 1,395 ఎకరాల విస్తీర్ణం ఉండగా, అటవీ శాఖ రికార్డుల ప్రకారం 554 ఎకరాలు అటవీ భూమిగా ఉన్నట్లు అధికారులు వివరించారు. ఈ సందర్భంగా రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకాలు, సర్వే నంబర్లు, రెవెన్యూ రికార్డులు, అటవీ శాఖ అభ్యంతరాల కారణంగా ఎదుర్కొంటున్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. సాగులో ఉన్న భూములకు సంబంధించి సర్వే నంబర్లలో తలెత్తిన సమస్యలను పరిష్కరించాలని కోరారు. రైతుల వినతులను సావధానంగా విన్న కలెక్టర్, రీసర్వే పూర్తయిన తర్వాత భూముల సరిహద్దులు, రెవెన్యూ, అటవీ భూములపై స్పష్టత వస్తుందని తెలిపారు. వినతులను రికార్డుల ఆధారంగా క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

గ్రామ సమస్యలు జిల్లా కలెక్టర్ దృష్టికి..

తమ గ్రామానికి సమస్యలు ఉన్నాయని గ్రామస్తులు కలెక్టర్ తెలియజేశారు. గ్రామస్తులతో మాట్లాడిన జిల్లా కలెక్టర్ తాగునీరు, విద్యుత్, వీధి దీపాలు, మొబైల్ నెట్ వర్క్, రహదారి సౌకర్యాలపై ఆరా తీశారు. తాగునీటి సరఫరాకు ఇబ్బంది లేకుండా చూడాలని, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. రాంనగర్ నుంచి పాములపాడు వరకు రహదారి లేకపోవడంతో అత్యవసర వైద్య సేవల కోసం వెళ్లే సమయంలో పడుతున్న ఇబ్బందులను గ్రామస్తులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ ఏమన్నారంటే..

ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో 70 కాదగ్రస్టల్ గ్రామాలతో పాటు మ్యాప్ లు లేని 7 నాన్ కాదగ్రస్టల్ గ్రామాల్లో రీసర్వే చేపట్టినట్లు తెలిపారు. రెండు నెలల క్రితం ప్రారంభమైన ఈ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేస్తామన్నారు. జిల్లాలోని 23 మండలాలకు ప్రత్యేక అధికారులను నియమించి, మండల కేంద్రానికి దగ్గరగా ఉన్న గ్రామాలతో పాటు మారుమూల చివరి గ్రామాలు, సరిహద్దు గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించినట్లు చెప్పారు. ప్రత్యేక అధికారులు తమకు కేటాయించిన మండలాల్లో ఇందిరమ్మ ఇళ్ల పథకం, తాగునీరు, చేయూత పింఛన్లు తదితర పథకాల అమలును నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా రీసర్వే నిర్వహించి డిసెంబర్ నెలాఖరులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. రీసర్వే ద్వారా భూ రికార్డుల్లో స్పష్టత వచ్చి రైతులకు ప్రయోజనం చేకూరుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలనలో మణుగూరు తహసీల్దార్ అద్దంకి నరేష్, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ , సర్వేయర్లు నరేష్, అటవీ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



గాయపడిన యువ నాయకుడికి రేగా పరామర్శ

- కార్యకర్త రాజు ఆరోగ్యంపై ఆరా
- బోయిల్ల రాజుకు బీఆర్ఎస్ పార్టీ భరోసా
- కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్
- కొండాయిగూడెంలో మాజీ ఎమ్మెల్యే రేగా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రైమ్ ప్రతినిధి / మణుగూరు. నవంబర్ 10, (ప్రతినిధి) : – రోడ్డు ప్రమాదంలో గాయపడిన బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడిని పినపాక మాజీ ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పరామర్శించారు. మణుగూరు మండలం కొండాయిగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు, రేగా కాంతారావు వీరాభిమాని బోయిల్ల రాజు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. విషయం తెలుసుకున్న జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు మంగళవారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా రాజు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం తీసుకుంటున్న చికిత్స వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయనకు మనోధైర్యం కల్పించారు. ఎలాంటి అవసరం వచ్చినా పార్టీ అండగా ఉంటుందని రాజుకి భరోసా కల్పించారు. కష్టకాలంలో కార్యకర్తలకు అండగా నిలవడమే పార్టీ లక్ష్యమని రేగా కాంతారావు తెలిపారు. ఈ పరామర్శలో మాజీ జెడ్పీటీసీ పోశం నరసింహారావు, పార్టీ నాయకులు కుర్రి నాగేశ్వరావు, యాదగిరి గౌడ్, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

సరూర్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎమ్ ఎస్ ఎఫ్ నూతన కమిటీ ఏర్పాటు

మాదిగ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఎమ్ ఎస్ ఎఫ్ వేదికగా నిలుస్తుంది : కొమ్ము రాజశేఖర్ మాదిగ

ఎల్బీనగర్ నవంబర్ 10 (ప్రజా జ్యోతి):
పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు చేపట్టిన ఎమ్ ఎస్ ఎఫ్ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా సరూర్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాదిగ విద్యార్థుల చైతన్య సమావేశం నిర్వహించి, నూతన ఎమ్ ఎస్ ఎఫ్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంఆర్పీఎస్ ఎల్‌బీ నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్ము రాజశేఖర్



మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొని, నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కొమ్ము రాజశేఖర్ మాదిగ మాట్లాడుతూ, మాదిగ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఎమ్ ఎస్ ఎఫ్ నిరంతరం కృషి చేస్తుందని, విద్యార్థుల హక్కులు, విద్యా అవకాశాలు, సామాజిక చైతన్యం కోసం ప్రతి ఒక్కరూ సంఘటితంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎమ్ ఎస్ ఎఫ్ ద్వారానే మాదిగ విద్యార్థుల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. నూతన ఎమ్ ఎస్ ఎఫ్ కమిటీ లో భాగంగా అధ్యక్షులుగా పి . చరణ్ మాదిగ, అధికార ప్రతినిధిగా జి . సాయి తేజ మాదిగ, ఉపాధ్యక్షులుగా డి . వరుణ్ సందేశ్, ప్రధాన కార్యదర్శిగా పి . శరత్ కుమార్, కోశాధికారి గా వి . శివ సాయి , ఉపాధ్యక్షులు 2 గా జి.దుర్గ ప్రసాద్, అధికార ప్రతినిధి 2 గా ఎం . అజయ్ కుమార్, కోశాధికారి 2 గా పి . సంతోష్, ప్రధాన కార్యదర్శి 2 గా ఎ . ప్రహర్ష , కార్యదర్శులుగా ఎ . నవీన్ , పి . లోకేష్ , గడ్డం అఖిల్ , సహాయ కార్యదర్శులుగా వి . రాజ్ కుమార్ , జి . ఆదిత్య, జి . కిరణ్ , కె . అఖిల్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ సీనియర్ నాయకులు అనంత నర్సింహా మాదిగతో పాటు కళాశాలకు చెందిన పలువురు మాదిగ విద్యార్థులు పాల్గొని నూతన కమిటీ సభ్యులకు నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

'డిజిటల్ అరెస్ట్'పై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం

మొదటిపేజీ తరువాయి..

తీసుకోబోయే ముందస్తు రక్షణ చర్యలపై సమగ్ర నివేదికను సమర్పించాలని స్పష్టం చేసింది. నకిలీ పత్రాలు, నకిలీ నోటీసుల ఆధారంగా జరుగుతున్న డిజిటల్ అరెస్టుల వ్యవహారాన్ని సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించి విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా జస్టిస్‌ల ధర్మాసనం స్పందిస్తూ.. వినియోగదారులను మోసాల బారిన పడకుండా కాపాడేందుకు రూపొందించే ప్రణాళికలను ఒకవైపు కోర్టుకు, మరోవైపు ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (×4జ)కు ఏకకాలంలో సమర్పించాలని టెక్ సంస్థలను ఆదేశించింది. ఈ విచారణ సందర్భంగా వాట్సాప్ తరఫు న్యాయవాది తమ వాదనలను వినిపించారు. మోసపూరిత వ్యవహారాలను అడ్డుకునేందుకు ఇప్పటికే వేలాది అనుమానాస్పద ఖాతాలపై వేటు వేశామని కోర్టుకు తెలిపారు. నేరగాళ్ల ఖాతాలను గుర్తించడంతో పాటు, వినియోగదారులను ముందస్తుగా హెచ్చరించేందుకు ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ఫీచర్లను అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. మరోవైపు, టెక్ సంస్థలతో పాటు ఆర్థిక లావాదేవీలు నిర్వహించే బ్యాంకుల జవాబుదారీతనంపైనా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. నిబంధనల ప్రకారం ఖాతాదారుల వివరాలు, లావాదేవీల విషయంలో తగిన ముందస్తు జాగ్రత్తలు (డ్యూ డిలిజెన్స్) పాటించడంలో బ్యాంకులు విఫలమైతే, వాటిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించింది. బ్యాంకుల నిర్లక్ష్యం కారణంగా ఖాతాదారులు డిజిటల్ మోసాల బారిన పడి సొమ్ము కోల్పోతే, ఆ మొత్తాన్ని బ్యాంకులే పరిహారంగా చెల్లించాల్సిన బాధ్యత ఉంటుందని ధర్మాసనం తేల్చిచెప్పింది. ఈ తరహా నేరాలను సమర్థవంతంగా అడ్డుకునేందుకు దేశవ్యాప్తంగా ఉన్న దర్యాప్తు సంస్థల సమన్వయం అవసరమని కోర్టు పేర్కొంది. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో డిజిటల్ అరెస్ట్ మోసాలపై నమోదైన ఎఫ్ఐఆర్‌లు, ఇప్పటివరకు జరిగిన దర్యాప్తు పురోగతి, భవిష్యత్ నివారణ వ్యూహాలతో కూడిన పూర్తి స్థాయి నివేదికలను సమర్పించాలని డీజీపీలను ఆదేశించింది. అనంతరం ఈ కేసు తదుపరి విచారణను ధర్మాసనం వాయిదా వేసింది.

శ్రీశైలం, సాగర్ ప్రాజెక్టుల

వివరాలివ్వండి

మొదటిపేజీ తరువాయి..

కాల్వల సామర్థ్యం, ఆయకట్టు వివరాలతో పాటు ఆ తర్వాత చేపట్టిన మార్పులు, అదనపు నీటి అవసరాల వివరాలను అందించాలని బోర్డు కోరింది. 2021 నాటి కేంద్ర నోటిఫికేషన్‌లో శ్రీశైలంలో 11, నాగార్జునసాగర్‌లో 2 అనుమతి లేని భాగాలు ఉన్నట్లు ప్రస్తావించిన విషయాన్ని కేఆర్ఎంబీ గుర్తుచేసింది. ఈ మార్పులకు సంబంధించిన సాంకేతిక అనుమతులు, కేంద్ర సంస్థల క్లియరెన్స్ పత్రాలను కూడా సమర్పించాలని నవంబర్ 6న జారీ చేసిన లేఖలో వెల్లడించింది. గతంలో సెప్టెంబర్ 21, అక్టోబర్ 1, అక్టోబర్ 16, అక్టోబర్ 30 తేదీల్లో రాసిన లేఖలకు సంబంధించి ఇంకా సమాచారం అందలేదని కూడా కేఆర్ఎంబీ తెలిపింది. 2016 కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్ కేటాయింపులు, మొదట ఆమోదించిన ప్రాజెక్టు రూపకల్పనలే ప్రాథమిక ప్రాతిపదికగా ఉంటాయని అక్టోబర్ 15న కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ స్పష్టం చేసినట్లు కేఆర్ఎంబీ తెలిపింది. రెండు ప్రాజెక్టుల పరిధిలో చేసిన కొత్త మార్పులు, అదనంగా చేర్చిన పథకాల పరిశీలనకే ఈ వివరాలు సేకరిస్తున్నామని, దీనివల్ల రాష్ట్రాల హక్కులు, వాదనలకు ఎలాంటి భంగం కలగదని కృష్ణా బోర్డు స్పష్టం చేసింది. మరోవైపు ఏపీ, తెలంగాణ మధ్య నీళ్ల పంచాయితీ కొనసాగుతోన్న విషయం తెలిసిందే. శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాలను తాగునీటి అవసరాల కోసం రెండు రాష్ట్రాలకు పంపిణీ చేసేందుకు ఇటీవల హైదరాబాద్‌లోని జలసౌధ కృష్ణా బోర్డు ఆఫీసులో త్రిసభ్య కమిటీ భేటీ అయింది. ఎల్‌నినో ప్రభావంతో.. శ్రీశైలం, నాగార్జునసాగర్‌లలోని నీటి నిల్వలను తాగునీటికే వినియోగించాలని మొదటిగా ఈ సమావేశంలో చర్చించారు. కృష్ణా బేసిన్‌లో ప్రజలకు ఎక్కువ భాగం తాగునీటిని సరఫరా చేయాలని, ప్రధానంగా హైదరాబాద్‌తోపాటు పరిసర ప్రాంతాలకు 50% వాటా కింద నీటిని విడుదల చేయాలని తెలంగాణ కోరింది. వచ్చే ఏడాది ఆగస్టు వరకు 200 టీఎంసీలు కేటాయించాలని కోరింది. తమ అవసరాలకు 104 టీఎంసీల కేటాయించాలని ఏపీ.. కృష్ణా బోర్డును కోరింది. ఏపీ, తెలంగాణలకు 66:34 నిష్పత్తిని అమలు చేస్తూ తక్షణమే తమకు 97 టీఎంసీల నీళ్లు విడుదల చేయాలని ఏపీ కోరింది. అయితే ఎల్‌నినో ప్రభావం ఎక్కువగా ఉండడంతో 50 శాతం చొప్పున జలాలు కేటాయించాలని తెలంగాణ కోరింది.
పోతిరెడ్డిపాడు, వెలిగొండ ప్రాజెక్టు నుంచి నిబంధనలకు విరుద్ధంగా నీటిని తరలిస్తున్నారని తెలంగాణ ఆరోపించింది. దీనిపై ఏపీ స్పందిస్తూ న్యాయబద్ధంగా వచ్చిన నీటి నుంచే పోతిరెడ్డిపాడు, వెలిగొండ ద్వారా తీసుకుంటున్నట్లు పేర్కొంది. అవసరం లేకున్నా.. తెలంగాణ శ్రీశైలం ప్రాజెక్టు నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసి నీటిని దిగువకు వదులుతోందని పేర్కొంది. దానిని వెంటనే అడ్డుకోవాలని కోరింది.



జాతర్లలో అంబరాన్నంటిన దండారి-గుస్సాడి ముగింపు వేడుకలు

ముఖ్య అతిథిగా హాజరైన ఐటీడీఏ పీఓ మకరంద్

సంప్రదాయ నృత్యాలతో అలరించిన ఎంపీ గోడంనగేష్, పీఓ మకరంద్

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 10, (ప్రజా జ్యోతి):
ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలోని



జాతర్ల గ్రామంలో దండారి గుస్సాడి ముగింపు వేడుక లు అంగరంగ వైభవంగా జ రిగాయి. ఆదిలాబాద్ పార్ల మెంట్ సభ్యులు గోడం నగే ష్ ఆధ్వర్యంలో ఆయన స్వ గ్రామమైన జాతర్లలో గత 11 సంవత్సరాలుగా ఈ ఉ త్సవాలను ఘనంగా నిర్వ హిస్తున్నారు. ఈ ఏడాది కూ డా సుమారు 35 నుంచి 40 గ్రామాలకు చెందిన దండా రి–గుస్సాడి బృందాలను ఆహ్వానించి, వారికి బహు మతులు అందజేసి ఘనం గా సత్కరించారు.

ప్రత్యేక పూజలతో ప్రారం భమైన వేడుకలు:

వేడుకల్లో భాగంగా ఎంపీ గోడం నగేష్ గ్రామ పటేళ్లు, దేవారీలతో కలిసి ఆదివా సీల ఆరాధ్య దైవాలైన ఎ త్మాసూర్, గుస్సాడి దేవత లకు ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం వివి ధ గ్రామాల నుంచి వచ్చిన గుస్సాడి బృందాల ఆటపా టలు, సంప్రదాయ నృత్యా లు వేడుకలకు ప్రత్యేక ఆక ర్షణగా నిలిచాయి. ప్రతి ఏ టా మాదిరిగానే ఈసారి కూడా భక్తులకు, కళాకారు లకు ఎంపీ ఆధ్వర్యంలో భో మమమమమమ్మమజనమ్మ వసతి కల్పించారు.ఈ సందర్భంగా ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ మన పూర్వీకులు అందించిన సం స్కృతి, సంప్రదాయాలే ఆది వాసీలకు ప్రత్యేక గుర్తింపు నిస్తున్నాయని అన్నారు. మన సంస్కృతిని, ఆచార వ్యవహారాలను కాపాడు కుంటూ భావితరా లకు అం దించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నా రు. ఎత్మాసూర్, గుస్సాడి దేవతల ఆశీస్సులు ప్రజలం దరిపై ఉండాలని, ప్రతి ఒక్క రి జీవితాల్లో సుఖసంతోషా లు, ఆయురారోగ్యాలు వెల్లి విరియాలని ఆకాంక్షించారు. వచ్చే ఏడాది మరింత ఉ త్సాహంతోదండారి–గుస్సాడి ఉత్సవాలను నిర్వహిం చుకుందామని పిలుపుని స్తూ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

ఆదివాసీ సంప్రదాయ వేష ధారణలో ఆకట్టుకున్న ఐటీ డీఏ పీఓ:

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉట్నూర్ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి (పీఓ) మంద మకరంద్ ఆదివాసీ సంప్రదాయ ధోతీ వేషధారణలో విచ్చేసి ప్రత్యే క ఆకర్షణగా నిలిచారు. అం





తేకాకుండా గోండి భాషలో ప్రసంగిస్తూ ఆదివాసీల గొ ప్ప సంస్కృతి, సంప్రదాయా లను కాపాడుకుంటూ భావి తరాలకు అందించాలని పి లుపునిచ్చారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావం కారణం గా రాష్ట్రంలో వర్షపాతం తక్కువగా నమోదైందని, వర్షాభావ పరిస్థితులతో రైతులు పంట నష్టాలను ఎదుర్కొంటున్నారని తెలి పారు. ఈ పరిస్థితుల్లో ప్రభు త్వం ఉపాధి హామీ పథకం ద్వారా 125 రోజుల పని క ల్పించి గ్రామీణ ప్రజలకు కొంతమేర ఉపశమనం కల్పి స్తోందని వివరించారు. పిల్ల లు తప్పనిసరిగా పాఠశాల లకు వెళ్లాలని, 18 సంవ త్సరాలు నిండిన యువత ఉపాధి అవకాశాల కోసం యూత్ ట్రైనింగ్ సెంటర్లలో (వైటిసి) ఏదో ఒక నైపుణ్య శిక్షణ పొందాలని సూచించా రు. నీటిని వృథా చేయకుం డా పొదుపుగా వినియోగిం చాలని, ప్రతి ఒక్కరూ ఇంకు డు గుంతలు ఏర్పాటు చేసు కొని వర్షపు నీటిని భూగ ర్భంలోకి ఇంకేలా చర్యలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు.అనంతరం ఎంపీ గోడం నగేష్ తో కలిసి ఐటీడీఏ పీఓ మంద మక రంద్ కూడా సంప్రదాయ గు స్సాడి నృత్యాల్లో పాల్గొని అందరినీ అలరించారు. అ ధికారులూ, ప్రజాప్రతిని ధు లూ ఆదివాసీ సంస్కృతిలో భాగస్వాములవడం వేడు కలకు మరింత ప్రత్యే కతను తీసుకొచ్చింది.

పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు:

ఈ ముగింపు వేడుకల్లో సుమారు 35 గ్రామాలకు చెందిన గుస్సాడి బృందా లు, పటేళ్లు, దేవారీలు పాల్గొన్నారు. వీరితో పాటు బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యు లు తాటిపల్లి రాజు, ఏపీఓ ఆత్రం భాస్కర్, గోడం చంద న్, ఉట్నూర్ టి డబ్లు డిటి డబ్లువొ, పాయల్ శరత్, వా గ్మారే శైలేందర్, బీజేపీ నా యకులు, కేస్లాపూర్ సర్పం చ్ మెస్రం తుకారాం, బీజేపీ రాష్ట్ర నాయకులు జి.వి. ర మణ, దిశా డైరెక్టర్ పెందూర్ తులసీరామ్, అడ్వకేట్ ఎ ట్టం రాములు యాదవ్, వివి ధ గ్రామాల సర్పంచులు, ప్ర జాప్రతినిధులు, నాయకు లు, అధికారులు, గ్రామ పెద్ద లు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఆదివాసీ సం స్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన జాతర్ల దండారి–గుస్సాడి ముగిం పు వేడుకలు ఆటపాటలు, నృత్యాలు, సంప్రదాయ ఆ చారాల నడుమ ఉత్సాహ భరితంగా ముగిశాయి.

మోడల్ కేంద్రాలుగా బస్ స్టేషన్లు

సరికొత్తగా తీర్చిదిద్దనున్న టీజీఎస్ఆర్టీసీ

మౌలిక వసతులను పెంచాలని నిర్ణయం

అన్ని బస్ స్టేషన్లలో సీసీటీవీ కెమెరాలు

హైదారాబాద్, నవంబర్ 10(ప్రజాజ్యోతి): తెలంగాణలో ప్రజా రవాణా వ్యవస్థను మరింత మెరుగుపరిచేందుకు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) ప్రత్యేక చర్యలకు సిద్ధమైంది. బస్సుల్లో ప్రయాణించే వారికి సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడంతో పాటు బస్ స్టేషన్లలో అవసరమైన వసతులను పెంచాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అధిక రద్దీ ఉండే 86 ప్రధాన బస్ స్టేషన్లను ఆధునిక సదుపాయాలతో మోడల్ బస్ స్టేషన్లుగా తీర్చిదిద్దేందుకు కార్యాచరణ ప్రారంభించింది. ప్రతిరోజూ 5,000 మందికి మించి ప్రయాణికులు రాకపోకలు సాగించే 86 బస్ స్టేషన్లను టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం ఇప్పటికే గుర్తించింది. ఈ కేంద్రాల్లో ప్రయాణికులకు అవసరమైన సమాచారం సులభంగా అందేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ప్రతి బస్ స్టేషన్‌లో ఒక కంట్రోలర్‌ను నియమించడంతో పాటు ప్రత్యేక విచారణ కేంద్రం, సంప్రదింపు నంబర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. దీంతో ఏ బస్సు ఎప్పుడు వస్తుంది? ఏ ప్రాంతానికి ఏ సర్వీసు అందుబాటులో ఉంది? వంటి వివరాలను ప్రయాణికులు సులభంగా తెలుసుకోవచ్చు. అంతేకాకుండా బస్సుల రాకపోకలకు సంబంధించిన తాజా వివరాలు స్పష్టంగా తెలిసేలా కొత్త సమయ పట్టిక బోర్డులను కూడా అన్ని గుర్తించిన బస్ స్టేషన్లలో త్వరలో ఏర్పాటు చేయనున్నారు. ముఖ్యంగా మొదటి, చివరి బస్సుల బయలుదేరే సమయాలను ప్రయాణికులకు తెలియజేసేందుకు పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ (ూూూ)లను ఏర్పాటు చేశారు. ప్రయాణికుల భద్రతతో పాటు బస్ స్టేషన్లలో రద్దీని నియంత్రించడం, అక్కడి కార్యకలాపాలను పర్యవేక్షించడంపై సంస్థ ప్రత్యేక దృష్టి పెట్టింది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని అన్ని బస్ స్టేషన్లలో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ వ్యవస్థలను సంబంధిత ప్రాంతీయ కార్యాలయాలతో పాటు టీజీఎస్ఆర్టీసీ ప్రధాన కార్యాలయానికి అనుసంధానం చేయనున్నారు. దీంతో ప్రయాణికుల రాకపోకలు, రద్దీ పరిస్థితులు, బస్ స్టేషన్లలో జరుగుతున్న కార్యకలాపాలను ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు కేంద్ర స్థాయి నుంచి పర్యవేక్షించే అవకాశం ఉంటుంది.బస్ స్టేషన్లలో సౌకర్యాలు పెంచడం, రద్దీని సమర్థంగా నిర్వహించడం, ప్రయాణికులకు అవసరమైన సమాచారాన్ని అందించడం ద్వారా ప్రజా రవాణాను మరింత వ్యవస్థీకృతం చేయాలని టీజీఎస్ఆర్టీసీ భావిస్తోంది. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు సంస్థ నిరంతరం కృషి చేస్తుందని టీజీఎస్ఆర్టీసీ ఎండీ వై. నాగిరెడ్డి వెల్లడించారు.

గ్లోబల్ సమ్మిట్‌పై మంత్రి ఉత్తమ్ సమీక్ష


హైదారాబాద్, నవంబర్ 10(ప్రజాజ్యోతి): హైదరాబాద్‌లో రానున్న డిసెంబరు 7 నుంచి నిర్వహించనున్న గ్లోబల్ సమిట్‌లో భాగంగా రెండు రోజులపాటు అంతర్జాతీయ వాతావరణ సదస్సును ఏర్పాటు చేయనున్నట్లు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటించారు. తాజాగా సచివాలయంలో ఈ సదస్సు ఏర్పాట్లపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనే సన్నద్ధత, వాతావరణ మార్పులను తట్టుకునే సామర్థ్యాన్ని పెంచడం, హరిత పెట్టుబడులను ప్రోత్సహించడం వంటి అంశాలు సదస్సులో ప్రధానంగా చర్చకు వస్తాయని మంత్రి స్పష్టం చేశారు. దేశ, విదేశాల నిపుణులతో పాటు పర్యావరణ పరిరక్షణలో చురుకుగా పాల్గొంటున్న హాలీవుడ్, బాలీవుడ్ సినీ ప్రముఖులను కూడా ఆహ్వానించాలని అధికారులకు సూచించారు.

తెలంగాణలో పెరిగిన చలి తీవ్రత..

29 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ

మరో మూడు రోజులు తీవ్ర చలిగాలులు

హైదారాబాద్, నవంబర్ 10(ప్రజాజ్యోతి): తెలంగాణ వ్యాప్తంగా చలి తీవ్రత ఒక్కసారిగా పెరిగింది. రాత్రి వేళల్లో ఉష్ణోగ్రతలు వేగంగా పడిపోతుండటంతో ప్రజలు చలికి వణికిపోతున్నారు. రానున్న మూడు రోజుల పాటు రాష్ట్రంలో చలిగాలుల తీవ్రత మరింత ఎక్కువగా ఉండే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని 29 జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. వాతావరణ శాఖ వివరాల ప్రకారం... జోగులాంబ గద్వాల, ఖమ్మం, సూర్యాపేట, జనగామ మినహా మిగిలిన అన్ని జిల్లాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 15 డిగ్రీల కంటే తక్కువకు పడిపోయే అవకాశం ఉంది. ముఖ్యంగా సంగారెడ్డి, మెదక్, కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, నిర్మల్, వనపర్తి జిల్లాల్లో చలి తీవ్రత మరింత అధికంగా ఉంటుందని, అక్కడ ఉష్ణోగ్రతలు దాదాపు 12 డిగ్రీల వరకు పడిపోవచ్చని అధికారులు పేర్కొన్నారు. ఇప్పటికే ఆదిలాబాద్ జిల్లాలోని నేరెడుగొండలో అత్యల్పంగా 14.7 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డైంది.



దేశంలోని ఈశాన్య ప్రాంతాల నుంచి తక్కువ ఎత్తులో వీస్తున్న చల్లని గాలుల ప్రభావం వల్లే రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. ఈ మూడు రోజుల పాటు తెల్లవారుజాము నుంచి ఉదయం వరకు పలు ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు కమ్ముకునే అవకాశముంది. దీనివల్ల దృశ్యమానత (విజిబిలిటీ) తగ్గి రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందని అధికారులు తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు, అటవీ మార్గాల్లో రాకపోకలు సాగించే వాహనదారులు ఉదయం వేళల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

నేడు ఆదిలాబాద్ ఐటి టవ ర్ కు ప్రారంభోత్సవం

రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దు ద్దిల్ల శ్రీదర్ బాబు ఉమ్మడి జిల్లా పర్యటన

బాసర సరస్వతీ దేవాల యం సందర్శనతో పాటు త్రి బుల్ ఐటీ కళాశాల సంద ర్శన

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 10,(ప్రజా జ్యోతి):
ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో దాదాపు 50 కోట్లతో నిర్మిం చిన ఐటి టవర్ కు నేడు ప్రా రంభోత్సవం చేయనున్నా రు. ఐటి టవర్ ను ప్రారం భించేందుకు తెలంగాణ రా ష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దీ ళ్ళ శ్రీధర్ బాబు ఆదిలాబా ద్ జిల్లా కేంద్రానికి రానున్న ట్లు అధికార వర్గాలు తెలి పాయి. హైదరాబాద్ బేగం పేట విమానాశ్రయం నుంచి 11:30 గంటలకు హెలిపాడ్ ద్వారా బయలు దేరి ఆది లాబాద్ కు 12:30 గంట ల కు చేరుకుంటారు. 12:30 గంటలకు ఐటి టవర్ ను ప్రా రంభించి దాదాపు అధికారు లతో రెండు గంటలసేపు స మావేశం అవుతారు. అనం తరం 2:30 గంటలకు అ యన అదిలాబాదు నుంచి ఎలిపాడ్ ద్వారా ఉమ్మడి ఆ దిలాబాద్ జిల్లాలోని బాసర కు చేరుకొని సరస్వతి దేవి ఆలయాన్ని సందర్శిస్తారు. సరస్వతి దేవి దర్శనం అనం తరం ఆయన అధికారులు అనధికారు లతో ప్రత్యేక స మావేశం అవుతారు. అనం తరం 3 గంటలకు అయన త్రిబుల్ ఐటీ బాసర కళాశా లను సందర్శిస్తారు. 3:30 గంటలకు కళాశాలలో అధి కారులతో ప్రత్యేక సమావేశ మై సమీక్షించి తిరిగి సా యంత్రం 5 గంటలకు హై దరాబాదుకు పయనం అవు తారు.



పివిటిజి అభ్యర్థులకు విధు ల్లో చేరేందుకు అనుమతి

ఇతర కేటగిరీల నియామక ప్రక్రియ రద్దు

త్వరలో కొత్త నోటిఫికేషన్

రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథో డ్

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 10,(ప్రజా జ్యోతి):
రిమ్స్ ఆదిలాబాద్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఖా ళీ పోస్టుల భర్తీకి సంబంధిం చి పివిటిజి (ప్రత్యేకంగా బ లహీన గిరిజన తెగలు) కేట గిరీ అభ్యర్థులకు విధుల్లో చే రేందుకు అనుమతి మంజూ రు చేసినట్లు ప్రభుత్వ వైద్య కళాశాల, రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్ తెలిపారు. జి ల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదే శాల మేరకు పివిటిజి అభ్య ర్థులను నియామకానికి పరి గణనలోకి తీసుకున్నట్లు పే ర్కొన్నారు. మిగిలిన ఇతర కేటగిరీల పోస్టుల భర్తీకి సం బంధించి ఇప్పటికే చేపట్టిన ఎంపిక, నియామక ప్రక్రియ ను రద్దు చేసినట్లు స్పష్టం చే శారు.ఇతర కేటగిరీల ఖాళీ ల భర్తీకి నిబంధనల ప్రకారం త్వరలో కొత్త నోటిఫికేషన్ జారీ చేసి, ఎంపిక ప్రక్రియను తిరిగి చేపట్టనున్నట్లు తెలి పారు. కొత్త నియామక ప్రక్రి య పూర్తయ్యే వరకు ఇతర కేటగిరీల అభ్యర్థులు విధు ల్లో చేరరాదని స్పష్టం చేశా రు.

భారత్ సమ్మిట్‌కు రండి..

మొదటిపేజీ తరువాయి..

మరింత ప్రాధాన్యం కల్పించడంపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీతో చర్చించినట్లు తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు. ఢిల్లీలోని 10 జన్ పత్ లో రాహుల్ గాంధీతో సమావేశమైన ఆయన అనంతరం మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్‌లో నిర్వహించనున్న భారత్ సమ్మిట్‌తో పాటు సర్ (ూ×=) వ్యతిరేక సభ, మెగా బీసీ ర్యాలీలో పాల్గొనాల్సిందిగా రాహుల్‌ను వ్యక్తిగతంగా ఆహ్వానించామని మహేష్ గౌడ్ తెలిపారు. ఇటీవల తెలంగాణ మంత్రులు, ఎంపీల మధ్య తలెత్తిన అంతర్గత విభేదాలు లేదా ఢిల్లీ వేదికగా జరిగిన పరిణామాలపై రాహుల్‌తో ఎలాంటి చర్చలు జరగలేదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ చేపడుతున్న సంస్థాగత నిర్మాణం, బూత్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ నిర్వహిస్తున్న విభిన్న కార్యక్రమాల పురోగతిపై కూడా రాహుల్ గాంధీతో సమగ్రంగా చర్చించినట్లు మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు. నవంబర్ 13, 14 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించనున్న 'భారత్ సమ్మిట్'కు రాహుల్ హాజరవుతున్నారని, ఈ సందర్భంగా గిగ్ వర్కర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాల్సిందిగా ఆయన సూచించారని టీపీసీసీ చీఫ్ తెలిపారు. తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియ నవంబర్ నెలాఖరు నాటికి పూర్తవుతుందని మహేష్ గౌడ్ క్లారిటీ ఇచ్చారు. సోనియా గాంధీ జీవిత విశేషాలతో వెలువడిన ఆత్మకథ పుస్తకం 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్'ను స్వాగతిస్తున్నామని, ఈ పుస్తకంపై తెలంగాణలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కొత్త వర్కింగ్ ప్రెసిడెంట్ల నియామకంపై ఈ భేటీలోనే చర్చించారని ప్రచారం జరుగుతోంది. దాంతో టీపీసీసీ చీఫ్ ఈ ఢిల్లీ పర్యటనతో కొందరు నేతలకు ప్రమోషన్లు దక్కడం, అసంతృప్తులను బుజ్జగించడం ఖాయమని వినిపిస్తోంది.

తాత ఆస్తిపై మనవడికి హక్కు లేదు!

మొదటిపేజీ తరువాయి..

స్వార్జితం కిందకే వస్తుందని, తండ్రి బ్రతికి ఉండగానే ఆ ఆస్తిలో సగం వాటా కావాలంటూ మనవడు కోరేందుకు చట్ట ప్రకారం అర్హత లేదని తేల్చిచెప్పింది. తమిళనాడుకు చెందిన ఒక కేసు విచారణ సందర్భంగా జస్టిస్ ఆగస్టిన్ జార్జ్ మసీహ్, జస్టిస్ సునీతా అగర్వాల్‌లతో కూడిన ధర్మాసనం ఈ సంచలన తీర్పు ఇచ్చింది. చెన్నైకి చెందిన ఒక వ్యక్తి తన తాతగారి ఆస్తి విభజన ద్వారా తన తండ్రికి వచ్చిన భూమిలో సగం వాటా కావాలని 1997లో కోర్టును ఆశ్రయించాడు. తండ్రి ఆ ఆస్తిని ఇతరులకు విక్రయించడాన్ని సవాలు చేస్తూ దాఖలైన ఈ పిటిషన్‌ను గతంలో మద్రాస్ హైకోర్టు కొట్టివేసింది. దీనిపై దాఖలైన అప్పీల్‌ను తీవ్రంగా పరిశీలించిన సుప్రీం కోర్టు, హైకోర్టు ఇచ్చిన తీర్పునే సమర్థిస్తూ పిటిషన్‌ను పూర్తిగా డిస్మిస్ చేసింది. కేసు వివరాలను పరిశీలిస్తే.. తాత మరణించిన అనంతరం 1956 హిందూ వారసత్వ చట్టంలోని సెక్షన్ 8 ప్రకారం ఆస్తి క్లాస్–1 చట్టబద్ధ వారసులకు సంక్రమిస్తుంది. అలా పంపకాలు జరిగి తండ్రికి వచ్చిన వాటాపై ఆయనకు మాత్రమే సర్వహక్కులూ ఉంటాయని ధర్మాసనం వ్యాఖ్యానించింది. క్లాస్–1 వారసుల జాబితాలో మనవడి పేరు నేరుగా ఉండదని, తాత ఆస్తి విభజన పూర్తయ్యాక అది ఉమ్మడి ఆస్తిగా పరిగణించబడదని కోర్టు వివరించింది. ఆ ఆస్తిని అమ్ముకోవడం లేదా మరెవరికైనా ఇవ్వడం అనేది తండ్రి వ్యక్తిగత నిర్ణయంపైనే ఆధారపడి ఉంటుందని పేర్కొంది. మనుషుల వ్యక్తిగత సంప్రదాయాల కంటే 1956 చట్టంలోని నిబంధనలే చెల్లుబాటు అవుతాయని న్యాయమూర్తులు స్పష్టం చేశారు. తండ్రి జీవించి ఉన్న సమయంలో, ఆయన తాత నుంచి పొందిన భాగంపై కొడుకు కానీ, మనవడు కానీ 'తనకు పుట్టుకతోనే హక్కు వచ్చింది' అని క్లెయిమ్ చేయడానికి వీలులేదని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. తండ్రి తీసుకునే ఆస్తి నిర్ణయాలను సవాలు చేసే అధికారం మనవడికి లేదని తేల్చిచెప్పడంతో, దేశవ్యాప్తంగా నడుస్తున్న అనేక ఆస్తి తగాదాలకు, కోర్టు కేసులకు ఈ తీర్పు ఒక మార్గదర్శకంగా నిలవనుంది.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967